# స్థానిక పాలన

మే 2009

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 1 సంచిక: 4 పేజీలు: 64 వెల: రూ. 20/-






## ఆదర్శ గ్రామం అంటే ఇదీ...

## ప్రగతి నగర్







# ప్రదేశం చెప్పండి !
# ప్రైజు గెలుచుకోండి !!

పోట చ శ రిగా ది మన ం షంల ఒ ఎముఖ ఎదేశ నరా ంబించిన పోట . ఎదేశం ఏమిట , ఎ డ, ఏ ల్లాల ందో, ద్త విశష లు ఏమిట ం న ంది అడను ఎంఎండ. నరిగా న నవ ద్త న ల్ల ఐదు ఎంటల్రను లాటక ఎద్ధ ద్తే ం ఎంఎ చేస, న ఎ లన' ఎ ను ఏడ ది ఎ టు చ్ని ంగా ఎంఎన ం.

వ అడను:

ఎడటర్,

న ఎ లన' వ న ఎ

ఎ.ఎం. ర్. అఎ ర్, ం జందనగర్, వాదం బాద-500 030.

స్థానిక పాలన
గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 1 సంచిక: 4

మే, 2009

ఎడిటర్

**ఫణి కుమార్**

ఎడిటోరియల్ బోర్డు

**డి. రామకృష్ణ,** ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)
**కె. అంబరీష్,** ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)
**సెబాస్టియన్ రాజు** ఎ.పి.ఏ.ఎస్. (రిటైర్డ్)
**బ్రిగేడియర్ డి.వి. రావు**
**మహమ్మద్ తకీయుద్దీన్**
**ఎమ్.ఎ. కుమార రాజా**
**హెచ్. కూర్మారావు**
**డాక్టర్ ఆర్. అరుణ జ్యోతి**
**ఎస్. విజయ కుమార్**
**బి. సరేంద్రనాథ్ రావు**
**ఆర్. సూర్యనారాయణ రెడ్డి**
**డాక్టర్ వి.ఎస్.ఎస్. ప్రసాద్**
**డాక్టర్ సి. కృష్ణ మోహనరావు**

*కాన్సెప్ట్, ప్లానింగ్,*
*ఎడిటింగ్, డిజైనింగ్*
మాస్టర్ మల్టీమీడియా, హైదరాబాద్

ప్రచురణ
**ఎ.ఎం.ఆర్. అపార్డ్**
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ & ఫ్యాక్స్ : 040-24080656
E-mail ID : peshicomamapard@ap.gov.in

# విషయ సూచిక

సంపాదకీయం ........ 2

ఆదర్శ గ్రామం అంటే ఇది ........ 3

ఉపాధి హామీ పథకంతో ఎన్నో జీవితాలకు హామీ ........ 7

అవినీతిని అరికడదాం! నైతిక విలువలు పాటిద్దాం!! ........ 9

71 కోట్లమంది ఓటర్లున్న అతిపెద్ద ప్రజాస్వామిక దేశం ........ 12

కావాలి మనకూ 'ఖరోది' స్ఫూర్తి ........ 18

అందరం చేతులు కలుపుదాం-
తల్లీ బిడ్డల మరణాలు అరికడదాం ........ 21

పరిపాలనలో పారదర్శకతకి ఐ.టి.ని మించిన ఆయుధం లేదు ........ 25

చిన్న కమతాలకు కాసుల వర్షం ........ 31

రండి! మన గ్రామాలను 'నిర్మల' గ్రామాలుగా మారుద్దాం!! ........ 34

'రైతు జనబంధు' సర్ థామస్ మన్రో ........ 40

హెచ్.ఐ.వి./ఎయిడ్స్ పై చర్చిద్దాం-విషయాలు తెలుసుకుందాం ........ 43

సామాజిక తనిఖీ ప్రక్రియతో నిశ్శబ్ద విప్లవం ........ 57

పంచాయితీరాజ్ సంస్థల్లో నూతన ఎకౌంటింగ్ విధానం ........ 61

ఊపందుకుంటున్న గ్రామీణ మార్కెట్లు ........ 63

## సంపాదకీయం..

# చెట్లను ప్రేమిద్దాం....

**వృ**క్షో రక్షతిః రక్షితః అని అంటారు. అంటే మనం మొక్కలు పెంచితే, వాటిని రక్షిస్తే, అవి మనను కాపాడతాయని అర్థం. వాతావరణ సమతుల్యతను కాపాడటంలో, పర్యావరణాన్ని పరిరక్షించడంలో చెట్లకున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. చెట్ల ప్రాధాన్యతను ప్రపంచంలోని ఇతర దేశాలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నాయి కాని, మన దేశానికి మటుకు అనాదిగా వృక్షాలతో విడదీయలేని బంధం ఉంది.

వృక్షాలను కొట్టివేయడం మంచిది కాదని మన పూర్వీకులు ఏనాడో గ్రహించారు. అందుకే ఒక్కొక్క చెట్టుని ఒక్కొక్క దేవుడికి ప్రతీకగా భావించారు. తులసి చెట్టు లక్ష్మీదేవికి చిహ్నం. జిల్లేడు, మారేడు (బిల్వ) చెట్లు శివుడికి, అశ్వత్థ (రావి) చెట్టు విష్ణువుకి ప్రతీకలు. శమీ వృక్షానికి (జమ్మి చెట్టు), దసరా పండగకి విడదీయరాని సంబంధం ఉంది. ఈ చెట్టు విజయానికి ప్రతీక. దసరా పండగ వస్తే, తెలంగాణా ప్రాంతంలో జమ్మి చెట్టు ఆకులు 'బంగారం' అని పంచుతూ, పెద్దల కాళ్ళు మొక్కడం సంప్రదాయం. అట్లాగే నవగ్రహాలకు కూడా తొమ్మిది వృక్షాలున్నాయి. సంక్రాంతి పండుగ వస్తే, గొబ్బి పూలు ఉండాల్సిందే మనకి. ఏ పండుగ వచ్చినా, పుణ్యకార్యం వచ్చినా, పెళ్లిళ్లు, పేరంటాలన్నింటికీ, గుమ్మానికి మామిడాకులు కట్టాల్సిందే మనం. చెట్లని కొట్టి వేయకుండా కాపాడుకుంటారనే ఉద్దేశంతోనే మన పూర్వీకులు ఇట్లా చెట్లని దేవుళ్లతోనూ, ఇతర సంప్రదాయాలతోనూ ముడిపెట్టారు.

చెట్లతో మనవాళ్లకి ఎంత విడదీయరాని సంబంధం ఉందో చెప్పలేం. ఒక వయస్సు వచ్చాక వనాలలోకి వెళ్లి, చెట్ల మధ్య కాలం గడుపుతూ తపస్సు, భగవత్ ధ్యానం చేసుకోవాలని చెప్పేవారు పెద్దలు. చాలామంది అట్లాగే ఆచరించేవారు. అంతెందుకు, ప్రతి వేదంలో 'అరణ్యకం' అనే భాగం తప్పనిసరిగా ఉంటుంది.

మంత్రానికి పనికిరాని అక్షరం లేదు...
ఔషధంగా పనికిరాని వృక్షం లేదు...
అయోగ్యుడైన మానవుడు లేడు...
అని చెప్పిందీ మనమే.

తరాల గురించి వర్ణిస్తున్నప్పుడు 'వంశవృక్షం' అని, సంసారం గురించి వర్ణిస్తున్నప్పుడు 'సంసార వృక్షం' అని అనటం మనకు అలవాటే. చెట్లు మాట్లాడుతున్నాయని, నిద్రిస్తున్నాయని సాహిత్యంలో వర్ణించటం, చెట్లతో మాట్లాడటం వంటి ప్రయోగాలు చేయడం మనకు పరిపాటే. ఈ విషయంలో జగదీష చంద్రబోస్ ఎంతో పరిశోధన చేశారు. ఇక మన ఆయుర్వేదమైతే, పూర్తిగా చెట్ల మూలికలపై ఆధారపడిన వైద్య శాస్త్రం.

ప్రముఖ కవి ఇస్మాయిల్ 'చెట్టు నా ఆదర్శం' అని ఒక కవితల సంపుటి వెలువరించారు. ఆయనే రాసిన మరొక పుస్తకం 'చిలకలు వాలిన చెట్టు'. అందుకే ఆయనను 'చెట్టు కవి' అంటారు. చెట్లంటే మన వాళ్ళకు ఇంత ప్రేముంది కాబట్టే, సుందర్‌లాల్ బహుగుణ అనే మహానుభావుడు 'చిప్‌కో' ఉద్యమాన్ని నడిపారు. 'చిప్‌కో' అంటే 'కౌగలించుకో' అని అర్థం. చెట్లను ఎడాపెడా కొట్టివేస్తున్నప్పుడు సుందర్‌లాల్ బహుగుణ, ఆయన అనుచరులు చెట్లను కాపాడుకోవడానికి చావడానికైనా సిద్ధమన్నట్లుగా వాటిని కౌగిలించుకునేవారు. దాంతో చెట్లను కొట్టడానికి వచ్చేవారు వెనుదిరిగి పోయేవారు.

చెట్లను కాపాడుకోవడం ఎంత అవసరమో మన పథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సున్నితంగా చెప్పారు. నాగరికతలకు ముందు అడవులు, నాగరికతల తరువాత ఎడారులు ఉంటాయని నెహ్రూ చెప్పారు. అందుకనే ఎంత శ్రమకయినా ఓర్చి చెట్లు పెంచుకోవాలి. ప్రాణాలకు తెగించి అయినా, వాటిని కాపాడుకోవాలి.

(ఫణి కుమార్)



# ఆదర్శ గ్రామం అంటే ఇది...

## ప్రగతి నగర్

ప్రజాస్వామ్యానికి పట్టు కొమ్మలు పల్లె సీమలు. పల్లె సీమల అభ్యున్నతికి పంచాయితీరాజ్ వ్యవస్థే పటిష్టం. ఆశయం ఎంత గొప్పదైనా దానికి ఆచరణాత్మకమైన కార్యాచరణ ఉండాలి. అదే కరువైతే ఎంతగొప్ప ఆశయమైనా శ్వాస కోల్పోయిన శరీరం వంటిదే. ప్రపంచీకరణ, విశృంఖలత్వంతో గ్రామాల మనుగడ ప్రశ్నార్ధకమైన నేటి పరిస్థితులలో ఒక నూతన ఆలోచనారీతితో గ్రామాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే 150 9001-2000 సర్టిఫికెట్ పొందిన గ్రామ పంచాయితీగా రికార్డు సాధించింది రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రగతినగర్ గ్రామం.

ఇళ్ళనిర్మాణానికి ముందే మొక్కలు నాటడం వల్ల అవి ఇప్పుడు పెద్ద వృక్షాలుగా ఎదిగి, పర్యావరణ పరిరక్షణా సైనికులుగా నిలిచి ఉన్నాయి. ఈ గ్రామం హుడా వారి మన్నలనూ, విదేశీ పర్యాటకుల ప్రశంసలను కూడా పొందింది.

రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆల్విన్ సంస్థ ప్రైవేటీకరణ బాటలో పట్టిన దశలో అందులో పని చేసే కార్మికులు కార్మిక వర్గశ్రేయస్సు కోసం స్వంత ఇళ్ళను నిర్మించాలనే ఆలోచనతో కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు లేకుండా స్వంతంగా నిర్మాణం చేపట్టి ముందుగా ప్రకటించిన ధరలకంటే తక్కువ ధరలకే ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి దాదాపు 50 లక్షల రూపాయలను సభ్యులకు తిరిగి ఇచ్చారు.

నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు సరఫరా చేసే కన్స్యూమర్ స్టోర్స్ ఏర్పాటు. మంజీరా నీటి సరఫరా, కార్పోరేట్ స్కూళ్ళకు పోటీగా







ఆర్. శ్రీరాములు
ప్రెసిడెంట్

## ప్రగతి నగర్ పంచాయితీ ప్రతినిధులు



బి. వెంకటరామయ్య
వైస్-ప్రెసిడెంట్



టి. రత్న రాజు
వార్డ్ మెంబర్



ఎ. లింగ మూర్తి
వార్డ్ మెంబర్



ఎ. లక్ష్మి
వార్డ్ మెంబర్



జి. కన్న ప్రసాద్
వార్డ్ మెంబర్



సిహెచ్.ఎమ్. చారి
వార్డ్ మెంబర్



జి. నిర్మల
వార్డ్ మెంబర్



జి. నిర్మల
వార్డ్ మెంబర్





**ఈ కాలనీలో మద్యం షాపులు లేవు. శీతల పానీయాలు, గుట్కాలు అమ్మడం నిషేధం. తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలను నిషేధించడం జరిగింది.**

నిలిచే ప్రగతి విద్యానికేతన్ ఏర్పాటు. ఇళ్ళనిర్మాణానికి ముందే మొక్కలు నాటడం వల్ల అవి ఇప్పుడు పెద్ద వృక్షాలుగా ఎదిగి, పర్యావరణ పరిరక్షణా సైనికులుగా నిలిచి ఉన్నాయి. ఈ గ్రామం హుడా వారి మన్ననలనూ, విదేశీ పర్యాటకుల ప్రశంసలను కూడా పొందింది.

### ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టుకుంటున్న ప్రగతినగర్

నగరంలో నిత్యం నీటికి కటకటలాడుతున్న పరిస్థితులు ఉత్పన్నం కావడానికి నీటి వాడుకలో పొదుపు పాటించకపోవడం కూడా ఓ కారణం. అయితే తాగునీటిని సద్వినియోగం చేయడంలో ప్రగతినగర్ నగరవాసులకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. మంజీరా నీటిని తీసుకురావడానికి 50 లక్షల నిధులతో వాటర్‌వర్క్స్ అధికారులను ఒప్పించి ప్రత్యేకంగా పైప్‌లైన్ వేయించింది. విడుదల చేసిన నీటిని నిల్వ చేసేందుకు లక్ష గ్యాలన్ల సామర్థ్యం గల రెండు సంపులను నిర్మించారు. కాలనీలో తాగునీరు చోరీ కాకుండా, నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయాలు ఏర్పడకుండా నీటి సరఫరాలో ఎవరికీ ఎక్కువ, తక్కువ నీరు వెళ్లకుండా ఉండేందుకు పైప్‌లైన్ల నిర్మాణాన్ని ప్రత్యేక తరహాలో చేపట్టారు.

తాగునీటిని అవసరమైనంత మేరకే వాడే విధంగా ప్రతి ఇంటికీ మీటర్లను ఏర్పాటు చేశారు. దీంతో నిర్వాహకులు విడుదల చేసే ప్రతి నీటి చుక్కను ఎంతో పొదుపుగా వాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తాగునీటిని రోజు విడిచి రోజు వదులుతుంటారు. కాలనీని రెండు జోన్లుగా విభజించారు. విభజించిన నీటిని ఒక్కో రోజు ఒక్కో వైపున వదులుతుంటారు. నీటి వినియోగం, నిర్వహణా విధుల్లో సంక్షేమ సంఘం సభ్యులే బాధ్యత వహిస్తున్నారు. ఇందుకు ఓ ప్లంబర్, ఎలక్ట్రీషియన్, బిల్ కలెక్టర్లు నీటి నిర్వహణపై పని చేస్తుంటారు. నీటి బిల్లులు వసూలు చేసే బాధ్యత సంక్షేమ సంఘమే చేస్తుంది. ప్రతినెలా 15వ తేదీలోపే బిల్లులు వసూలు అయిపోతాయి. ఆతర్వాత ఎవరైనా చెల్లిస్తే కనుక జరిమానా విధిస్తారు. ఇలా పగడ్బందీగా జరగడం మూలంగా సంక్షేమ సంఘం వాటర్ వర్క్స్ వారికి ప్రతీ నెలా ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించగలుగుతోంది.

చిన్నారులకు ఆటలు ఆడుకోవడానికి క్రికెట్, బాస్కెట్‌బాల్, షటిల్ కోర్టులు, స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేశారు. అనేక పార్కులను అభివృద్ధి పరచి గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచారు. ప్రజల ఆధ్యాత్మిక అవసరాల దృష్ట్యా దేవాలయ సముదాయం, చర్చి, మసీదుల ఏర్పాటుకై మౌలిక సదుపాయాలు కల్పించారు. కళల ద్వారా సామాజిక ప్రయోజనాన్ని సాధించడానికి కళా ప్రాంగణం ఏర్పాటు చేశారు. ఈ కాలనీలో మద్యం షాపులు లేవు. శీతల పానీయాలు, గుట్కాలు అమ్మడం నిషేధం. తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలను నిషేధించడం జరిగింది.

మహిళలకు సామాజిక చైతన్యం కలిగించే కార్యక్రమాలు, డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసుకోవడం, హుడా నర్సరీ సంఘాలు మొదలగునవి మహిళల్లో ఐక్యతను పెంచుతూ పరిసర ప్రాంతాల సోదరీమణులకు స్ఫూర్తినిచ్చేవిగా ఉన్నాయి. కాలనీ వాసులకు ఏ చిన్న సమస్య ఎదురైనా తమ సమస్యను పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బుక్‌లో రాస్తే చాలు. ఆ సమస్య క్షణాల్లో పరిష్కారమవుతుంది.

గ్రామానికి ప్రక్కనే ఉన్న చెరువునీరు కలుషితం కాకుండా సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.

"నేను భావిస్తున్న గ్రామ స్వరాజ్యం సంపూర్ణ ప్రజా సర్వసత్తాక రాజ్యం. దాని ముఖ్య అవసరాలకు అది ఇరుగుపొరుగు వారిపై ఆధారపడి ఉండదు. ప్రతీ గ్రామానికి ఆటపాటలకు తగిన స్థలం ఉండాలి. ప్రతి గ్రామంలో నాటకశాల, పాఠశాల, గ్రామ చావిడి స్థాపించుకోవాలి. పరిశుభ్రమైన నీటి సరఫరాకు తగిన జలాశయాన్ని నిర్మించుకోవాలి. ప్రాథమిక విద్యను నిర్బంధం

**కాలనీ వాసులకు ఏ చిన్న సమస్య ఎదురైనా తమ సమస్యను పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బుక్‌లో రాస్తే చాలు. ఆ సమస్య క్షణాల్లో పరిష్కారమవుతుంది.**

కాలనీలో తాగునీరు చోరీ కాకుండా, నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయాలు ఏర్పడకుండా నీటి సరఫరాలో ఎవరికీ ఎక్కువ, తక్కువ నీరు వెళ్లకుండా ఉండేందుకు పైప్‌లైన్ల నిర్మాణాన్ని ప్రత్యేక తరహాలో చేపట్టారు.



"నేను భావిస్తున్న గ్రామ స్వరాజ్యం సంపూర్ణ ప్రజా సర్వసత్తాక రాజ్యం. దాని ముఖ్య అవసరాలకు అది ఇరుగుపొరుగు వారిపై ఆధారపడి ఉండదు. ప్రతీ గ్రామానికి ఆటపాటలకు తగిన స్థలం ఉండాలి. ప్రతి గ్రామంలో నాటకశాల, పాఠశాల, గ్రామ చావిడి స్థాపించుకోవాలి. పరిశుభ్రమైన నీటి సరఫరాకు తగిన జలాశయాన్ని నిర్మించుకోవాలి. ప్రాథమిక విద్యను నిర్బంధం చేయాలి. వీలైనంత వరకు అన్ని పనులు సహకార పద్ధతిలో నడవాలి. వర్గాల వారీగా పాటిస్తున్న అస్పృస్యత, ఉపకులాలు ఉండకూడదు. గ్రామంలోని వారి పేర్ల పట్టి తయారు చేసి ఆ క్రమంలో వారు నిర్బంధంగా గ్రామ రక్షకులుగా పని చేయాలి. పంచాయితీయే శాసన సభగా, న్యాయస్థానంగా, కార్యనిర్వాహక వర్గంగా పనిచేయాలి. ఎప్పుడైతే అటువంటి గ్రామవ్యవస్థ ఏర్పడుతుందో ఆనాడే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లు'' అని గాంధీజీ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రగతినగర్ పంచాయితీ అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోంది.




చేయాలి. వీలైనంత వరకు అన్ని పనులు సహకార పద్ధతిలో నడవాలి. వర్గాల వారీగా పాటిస్తున్న అస్పృస్యత, ఉపకులాలు ఉండకూడదు. గ్రామంలోని వారి పేర్ల పట్టి తయారు చేసి ఆ క్రమంలో వారు నిర్బంధంగా గ్రామ రక్షకులుగా పని చేయాలి. పంచాయితీయే శాసన సభగా, న్యాయస్థానంగా, కార్యనిర్వాహక వర్గంగా పనిచేయాలి. ఎప్పుడైతే అటువంటి గ్రామవ్యవస్థ ఏర్పడుతుందో ఆనాడే మనకు స్వాతంత్ర్యం వచ్చినట్లు" అని గాంధీజీ అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రగతినగర్ పంచాయితీ అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోంది.



ఏడు వేల జనాభా గల ఈ గ్రామంలో సకల సేవలను అందించేందుకు పంచాయితీ పనులన్నీ కంప్యూటరీకరించారు.

సమిష్టి పనితత్వం, నిజాయితీలతో ముందుకు సాగడం వల్లే ఇంత అభివృద్ధిని సాధించగలిగారు. ప్రతి స్థానిక సంస్థ ప్రగతినగర్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో నడిస్తే బాపూజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించడం ఏమంత కష్టం కాదు.

*- జి. సురేఖ*







# ఉపాధి హామీ పథకంతో ఎన్నో జీవితాలకు హామీ

**రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లక్షల సంఖ్యలో విజయగాథలున్నాయి. ఓ మాణిక్యం, ఓ ముత్యం, ఓ హన్మంత నాయక్, ఓ విజయ, ఓ బాలగంగు, ఓ సరోజమ్మ .... ఇలా ఎందరో ఎందరెందరో 100 రోజులకు మించి పని పూర్తిచేసి మెరుగైన జీవనాన్ని గడుపుతున్నారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ద్వారా ఉన్న ఊరిలోనే కనీస వేతన గ్యారెంటీతో 100 రోజులు పని చేసుకునే అవకాశం కలిగింది వీరికి. దాదాపు కోటి 13 లక్షల 88 వేల జాబ్ కార్డులు జారీ కాగా, కోటి 30 లక్షల మంది పనిచేస్తున్నారు. వీరిలో 59.6 లక్షలు పురుషులు కాగా, 69.56 లక్షలు స్త్రీలున్నారు.**

ఖమ్మం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వడ్డి రంగాపురానికి చెందిన మాణిక్యం జీవనోపాధి కోసం ఊరూరు తిరిగేవాడు. వెనుకబడిన కులానికి చెందిన మాణిక్యానికి ఆస్తీ లేదు, సమాజంలో గుర్తింపూ లేదు. కేవలం అతను శ్రమను నమ్ముకున్న వ్యక్తి. కూలి పనుల కోసం భార్యా పిల్లలను వెంటపెట్టుకుని ఊరూరా తిరిగేవాడు. మొదటిరోజు సంపాదన ఆహారం కోసం ఖర్చుపెడితే రెండవ రోజు సంపాదన మందుల కోసం, వైద్యం కోసం ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి అతనిది. చుట్టు ముట్టే ఆర్థిక బాధలతో సతమతమయ్యే మాణిక్యానికి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. గురించి తెలిసి, ఎగిరి గంతేసి జాబ్‌కార్డు తీసుకున్నాడు. భార్యపేరు, తన పేరును నమోదు చేయించుకున్నాడు. అందరూ ఒకే చోట స్వంత ఊరిలోనే కాపురం చేసుకుంటూ ఇజిఎస్‌లో పనిచేసుకున్నారు. ఇప్పుడు ఆ కుటుంబానికి ఆరోగ్య సమస్యలు లేవు. మందుల ఖర్చులు అసలే లేవు. ఇదివరకు ఊరిలో ఎవరూ పలకరించేవారు కాదు. మరి ఇప్పుడు! సామాజిక గుర్తింపు, గౌరవం దక్కాయి. ఆడపిల్ల పెళ్లి చేశాడు. పిల్లవాణ్ణి చదివిస్తున్నాడు. ఇక భార్య అయితే పొదుపు సంఘంలో చేరి నెలకు రూ. 50/- చొప్పున పొదుపు చేస్తుంది. ఇప్పుడు మాణిక్యాన్ని పలకరిస్తే అర్థవంతమైన జీవితం గడుపుతున్నాను అంటాడు. నిరక్షరాస్యత, అమాయకత్వంతో బతుకులు వెళ్లదీస్తున్న ఇలాంటి పేద గ్రామీణుల జీవితాల్లో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. వెలుగులను నింపుతోంది.



ఖమ్మం జిల్లా విజయగాథ ఇలా ఉంటే, పక్కనేవున్న నల్గొండ జిల్లా మరిన్ని విజయగాథలకు నెలవుగా

ఉంది. జిల్లాలోని ఆలేరు మండలంలోని బహదూర్‌పేటలో నివసిస్తున్న విజయ ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో పనిచేసి, విజయం సాధించి మరెందరికో స్ఫూర్తిగా నిలిచింది. లాలయ్య, లక్ష్మిలకు ఇద్దరు ఆడపిల్లలు.పెద్ద కూతురు జ్యోతి 10వ తరగతి చదువును మధ్యలోనే ఆపేసింది. చిన్న కూతురు విజయ తెలివైంది, చురుకైంది. అన్ని సబ్జెక్టులలో ఫస్ట్. అంతేకాదు సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలలో ముందుండేది. అయితే తాగుడికి బానిసైన తండ్రి లాలయ్యకు రెండు మూత్ర పిండాలు పాడవటంతో పనిచేయలేని పరిస్థితి ఏర్పడింది. భారమంతా తల్లి లక్ష్మిపై పడింది. ఆమె చేసే కూలీ నాలితో వచ్చే ఆదాయం కుటుంబ జీవనానికి సరిపోయేది కాదు.పెద్ద కూతురు పెళ్లి, భర్తకు వైద్యం రెండూ లక్ష్మికి పెను సవాళ్లుగా మారాయి.

అలాంటి పరిస్థితుల్లో విజయ విధినే సవాలు చేసింది. తల్లికి సహకరించాలని నిర్ణయించుకుంది. చదువు మానేసింది. కూలీ నాలి చేసింది. ఐనా తల్లీ కూతురు సంపాదన చాలేది కాదు. అలాంటి సమయంలో తెలివైన విజయ ఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని అర్థం చేసుకుంది. జాబ్‌కార్డు తీసుకుంది. తండ్రికి వైద్యం, అక్కకు పెళ్లి చేయడమే లక్ష్యం. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లో 100 రోజులు పనిపూర్తిచేసింది. తండ్రికి మెరుగైన వైద్యం చేయించింది. ఇప్పుడు విజయ అక్క జ్యోతి పెళ్లి చేసుకుని సంతోషంగా ఉంది. తండ్రి ఆరోగ్యవంతుడై ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లోనే పనిచేస్తున్నాడు. అన్నింటికీ మించి విజయ తిరిగి చదువుకుంటోంది.

నల్గొండ జిల్లాకు ఆనుకునేవున్న మహబూబ్‌నగర్ కరువు కాటకాలకు ఆలవాలం. వలసలకు దేశవ్యాప్తంగా గుర్తింపువున్న జిల్లా. ఇలాంటి జిల్లాలో ఎన్ఆర్ఇజిఎస్ విజయగాథలు ఎన్నో ఉన్నాయి. మద్దూరు మండలంలోని సూపన్‌చెరువు తండాకు చెందివాడు చందూనాయక్. భార్య, ముగ్గురు కొడుకులు,ఒక కూతురు.రోజూ వారి కూలీనాలితోనే బతకాలి. ఉండడానికి మూడు ఎకరాల భూమి ఉంది. కానీ ఏం లాభం ? నీటి పారుదల సౌకర్యం లేదు. బండలు, ఎగుడుదిగుడు రాళ్లతో నిండి వుంది.అక్కడికీ ఒక ప్రయత్నం చేశాడు. బోరు వేయడానికి రూ. 15,000/- అప్పు చేశాడు. నీరు పడలేదు. పైగా అప్పు మాత్రం మిగిలింది. మరోవైపు వడ్డీ వ్యాపారి ఒత్తిడి. పోనీ, పనిచేసి అప్పు తీర్చుదామంటే గ్రామంలో పనిలేదు. జిల్లాలో ఎన్నో కుటుంబాలు ముంబాయికి వలస వెళ్లాయి.

అదే బాటలో చందూనాయక్ కూడా నడిచాడు. ముంబాయి వెళ్లాడు. నిరక్షరాస్యత, అమాయకత్వం. అతి తక్కువ జీతంతో బతకడమే కష్టమైంది. అలాంటప్పుడే ఇజిఎస్ గురించి విన్నాడు. వంద రోజుల పని ఉంటుందని తెలిసి గ్రామానికి తిరిగి వచ్చేశాడు. ఎన్ఆర్ఇజిఎస్‌లో 100 రోజులు పనిచేశాడు. సొంత భూమిని ఇజిఎస్ పథకం కింద బాగుచేసుకున్నాడు. సంవత్సరానికి రూ. 40,000/- అదాయం పొందాడు. కుటుంబమంతా రెండు పూటలా తినడమే కాదు, అప్పుకూడా తీర్చుకున్నారు. ఈసారి ఊరివారు, అధికారుల సహాయంతో సరైన చోట బోరు వేశాడు. నీరు పడింది. దిగుబడి పెరిగింది. ఇప్పుడు, ఎప్పటికీ ఈ స్కీం ఉండాలని చందూనాయక్ కోరుకుంటున్నాడు.

ఇదే మహబూబ్‌నగర్‌లో సరోజమ్మది మరో విజయగాథ. ఐజ మండలంలోని వేపదిన్నె గ్రామంలో సరోజమ్మ నివసిస్తుంది. వివాహ వ్యవస్థలో భర్తే దిక్కని, జీవితాంతం అతడు తోడూ నీడగా ఉంటాడని భావించి సామాజిక పరిస్థితుల మధ్య సరోజమ్మ బతుకు వెళ్లదీసేది.

పెద్ద కుటుంబం. నలుగురు కొడుకులు, ముగ్గురు కోడళ్ళు. అందరూ నిరక్షరాస్యులే. ఒకరోజు తింటే రెండవ రోజు పస్తులే. అలాంటి పరిస్థితుల్లో భర్తకు పక్షవాతం వచ్చింది. తిండేలేని వారికి మందులెక్కడినుంచి వస్తాయి. పనికి వెళ్తే రోజుకు 20 - 40 రూపాయలు కూలీ మాత్రమే వచ్చేది. సరైన మందులు లేని కారణంగా భర్త ఆరోగ్యం క్షీణదశకు చేరుకుంది. సహాయపడే వాళ్లు లేరు. అప్పిచ్చే వాళ్లు అంతకన్నా లేరు.

అలాంటి తరుణంలో స్థానిక అధికారులు గ్రామసభ పెట్టి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.గురించి చెప్పినప్పుడు సరోజమ్మ మనసులో ఆశాజ్యోతులు వెలిగాయి. లేటు వయసులో కూడా సరోజమ్మ వంద రోజులు పైగా పనిచేసింది. భర్తకు మంచి వైద్యం చేయించింది. వచ్చిన ఆదాయంతో ఒక ఎద్దును కూడా కొంది. భవిష్యత్తులో మరొక ఎద్దును కొని, భూమిని కొని తన కుటుంబ సభ్యులు వ్యవసాయం చేసుకోవాలన్నది ఆమె కోరిక. ఇజిఎస్ పథకం లేకపోతే భర్త చనిపోయేవాడు అని భావించే సరోజమ్మకు ఇప్పుడు కంటినిండా ఆనంద భాష్పాలు.




**పండలనేని గాయత్రి,**

ప్రోగ్రాం మేనేజర్ - కమ్యూనికేషన్స్,

ఎన్.ఆర్.ఇ.జి.ఎస్- ఎ.పి.

ప్రచార మాధ్యమాల్లో, సాంఘిక జీవితంలో నైతికత అనే అంశం ఎక్కడ చూసినా చర్చనీయాంశమైపోయింది. అవినీతి మన నిత్యజీవితంలో భాగమై అల్లుకుపోవటమే ఇందుకు కారణం. దీని మూలాన అభివృద్ధికి పగ్గాలు పడుతున్నాయి. అవినీతి జాతికి వ్యతిరేకం, ఆర్థికాభివృద్ధికి వ్యతిరేకం, పేదలకు వ్యతిరేకం. లంచగొండితనం ఆర్థికాభివృద్ధిని ఏ విధంగా దెబ్బతీస్తుందో వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రముఖంగా వెల్లడైంది.

అవినీతి సూచిక లేశమాత్రంగా ఒక్క పరిమాణం లేదా సుమారు 15 శాతం తగ్గినా స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పై పెట్టుబడులు 2–9 శాతం పెరుగుతాయనీ, స్థూలజాతీయోత్పత్తి 1.3 శాతం దాకా అధికమవుతుందనీ అధ్యయనంలో పేర్కొన్నారు. అంటే భారతదేశం ఏటా రూ. 63,800 కోట్ల మేర అదనపు పెట్టుబడులను కోల్పోతోంది. ఈ మొత్తం ప్రస్తుతం మన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో పొందుతున్న మొత్తానికి ఇంచుమించు మూడు రెట్లు ఎక్కువ. తద్వారా సాలీనా లభించే రూ. 28,600 కోట్లు మన జాతీయాదాయంతో సమానం.

భారతదేశంలో స్వాతంత్ర్యానంతర కాలంలో అవినీతి పెచ్చుమీరడానికి ఆర్థికపరమైన నిర్ణయాలు చెయ్యటంలో ప్రభుత్వానిది పైచెయ్యిగా, అతిగా క్రమబద్ధీకరించిన వాతావరణాన్ని కల్పించటమే కారణమని కూడా ఆ అధ్యయనంలో తెలిపారు. దీనివలన ప్రభుత్వ అధికారులకు అధికారికమైన ప్రోత్సాహకాలు లభించడంతో వారు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడేందుకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. సరళీకృత ఆర్థిక విధానాల కారణంగా

# అవినీతిని అరికడదాం !

# నైతిక విలువలు పాటిద్దాం !!



తెరుచుకున్న భారత ఆర్థిక వ్యవస్థవల్ల వ్యవస్థాపరమైన నిబంధనలకు సడలింపు లభించింది.

ఇక ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే ఆహారధాన్యాలు 36 శాతం, చక్కెర 31 శాతం నల్లబజారుకు తరలి అదృశ్యమవుతున్న తీరు అవినీతి వలన పేదలకు జరిగే నష్టాన్ని స్పష్టంగా చూపుతుంది. పేదలు, గిరిజనుల కోసం అమలుచేసే కార్యక్రమాలలో చోటుచేసుకున్న అవినీతిపై పత్రికల ద్వారా అనేక ఉదంతాలు వెలుగులోకి వచ్చాయి. దీన్నిబట్టి ఈ కార్యక్రమాలు ఉపయోగకరం కాకపోగా, అర్థరహితమైనవనే విషయం వెల్లడవుతుంది.

1993లో ముంబయిలో 300 అమాయక ప్రాణాలను బలిగొన్న పేలుళ్లకు వాడిన ఆర్‌డిఎక్స్ అవినీతి పరులైన కొందరు అధికారులకు రూ. 20 లక్షలు చెల్లించి అక్రమంగా సంపాదించినదని తెలిసి దిగ్భ్రాంతి కలుగుతుంది.

### అవినీతి ఎందుచేత?

మన నైతిక ప్రమాణాలు దిగజారిపోవటంచేత సమాజంలో అవినీతి ప్రబలిపోయింది. మరి ప్రజా జీవితంలో నైతికతను పరిరక్షించడం ఎలాగ అంటే, ముఖ్యంగా మూడు అంశాలను చెప్పాలి. అందులో మొదటిది వ్యక్తిగతంగా ప్రతిమనిషి కొన్ని విలువలను పాటించాలనే స్పృహకలిగి వుండాలి. ఈ జ్ఞానం మనకు మన తల్లిదండ్రులు, గురువులు, మతాల నుంచి సంక్రమిస్తుంది. అందువల్లనే అవినీతి పేరుకుపోయిన శాఖలలో సైతం నిజాయితీ పరులైన వ్యక్తులు చాలామంది కనిపిస్తారు. అధికారి లంచగొండి అయినా కింది ఉద్యోగి నీతిమంతుడుగా మెలగే సందర్భాలు అనేకం. ఆయా వ్యక్తుల నైతిక విలువల పాలన ఇందుకు కారణం.

***ఈనాడు జీవితంలో ప్రతిచోట అవినీతి వుండి తీరుతుందని భావించటంచేత దాన్ని భరించటం జరుగుతోంది. కానీ ప్రజాజీవితంలో మరింత నైతికతకు తావుంటుందనే వాస్తవాన్ని ప్రజలకు తెలియచెప్పి చైతన్యవంతులను చేసినట్లయితే వారు తాము ఇంతకాలంగా భరిస్తున్న అవినీతిని భరించే సహనాన్ని కోల్పోతారు. అదే నిజమైతే, దేశ భవిష్యత్తు ఉజ్జ్వలంగా మారుతుంది.***

ఇక రెండవ అంశం సమాజం పాటిస్తున్న విలువలు. అవినీతి దైనందిన జీవితంలో భాగమైపోయిందనే భావన దానిని సహించే శక్తిని ఇస్తోంది. తప్పదనుకున్నది తప్పనిసరి కాదని తెలుసుకుంటే దాన్ని భరించశక్యం కాదని 19వ శతాబ్దానికి చెందిన అలెక్స్‌డిటోక్విల్ అనే ఫ్రెంచి తత్వవేత్త చెప్పాడు.



ఈనాడు జీవితంలో ప్రతిచోట అవినీతి వుండి తీరుతుందని భావించటంచేత దాన్ని భరించటం జరుగుతోంది. కానీ ప్రజాజీవితంలో మరింత నైతికతకు తావుంటుందనే వాస్తవాన్ని ప్రజలకు తెలియచెప్పి చైతన్యవంతులను చేసినట్లయితే వారు తాము ఇంతకాలంగా భరిస్తున్న అవినీతిని భరించే సహనాన్ని కోల్పోతారు. అదే నిజమైతే, దేశ భవిష్యత్తు ఉజ్జ్వలంగా మారుతుంది.

కేంద్ర విజిలెన్స్ కమీషన్ (సివిసి) అవినీతిపై పోరాటానికి ఇటీవల పౌరులకోసం కొన్ని మార్గదర్శకాలతో కూడిన ఒక గైడును రూపొందించింది. పోరుకు సిద్ధమైన ప్రతి పౌరుడు ముందుగా తనకు తాను నీతిగా వుంటానని ప్రతిన తీసుకోవాలని అందులో సూచించారు. వారు స్త్రీలైనా, పురుషులైనా తాము నైతిక విలువలతో మెలగుతామని, లంచం ఇవ్వటం, తీసుకోవటం చెయ్యబోమని నిర్ణయించుకోవాలి.

దేశ ప్రజల సత్ప్రవర్తన ఆ దేశప్రగతికి మూలస్తంభమని భారతదేశ ప్రముఖ నేతలలో ఒకరైన రాజాజీ చెప్పారు.

జాతి రుజువర్తన దేశ వ్యవహారాలకు గీటురాయి వంటిది. కమానులోని ఇటుకలన్నింటిని దానిలోగల సున్నపుగార ఒకటిగా పట్టివుంచినట్టు, ఆ దేశాన్ని రుజువర్తన పటిష్టంగా నిలుపుతుంది. వ్యక్తి నడవడిక దేశ పరిస్థితిని చాటుతుందని, దేశాభ్యుదయంలో కీలక పాత్ర వహిస్తుందని ఆయన అన్నారు.

### అవినీతిపై పోరు

అవినీతిపై పౌరులు తాము స్వయంగా లేదా ఎన్.జి.ఒ. బృందాలుగా ఏర్పడి పోరుకు దిగవచ్చు. వ్యక్తులమాదిరిగానే ఈ బృందాలు తమకు తాము స్వచ్ఛంగా అవినీతికి దూరంగా వుంటామని నిశ్చయించుకోవాలి. కానీ ఎన్నో ఎన్.జి.ఒ. సంఘాలు అవినీతి చర్యలకు పాల్పడటం మనం చూస్తూనే వుంటాం. వాటిని చూసి ఇతరులపై కూడా అపనమ్మకం కలుగుతుంది. వారు జయం పొందటం కల్ల.


అవినీతి వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. మన వ్యవస్థ అవినీతి ఊబిలో కూరుకుపోయి వుంది. రాజకీయనాయకులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్థులు ఒకరేమిటి, అందరిలో ఇది విషవలయంలా వ్యాపించి చివరకు రాజకీయాలు నేరపూరితమవుతున్నాయి. ఈ అవినీతి కారణంగా పౌరులు ఎంత

బాధపడుతున్నా, ఎన్నికలలో అవినీతి పరులైన అభ్యర్థులే పదేపదే గెలుపొందటాన్ని బట్టి అసలు ప్రజలు అవినీతి నిర్మూలన జరగాలని లేదా ప్రజా జీవితంలో సత్ప్రవర్తన వుండాలని కోరుతున్నారా లేదా అనే సంశయం ఉత్పన్నం కాకమానదు.

లంచం అడగడం, పుచ్చుకోవడం రెండూ నేరమే. అయితే ఎవరైనా తమను లంచం అడిగితే ఏం చెయ్యాలని ప్రతివారికి సందేహం కలుగుతుంది. భారత ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు సంబంధించినంత వరకు ఈ విషయంలో కేంద్ర విజిలెన్స్ కమీషన్ (సివిసి) వుంది. ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోను లంచం ఇవ్వరాదని ప్రజలకు నిర్దేశిస్తూ, బోర్డులు ప్రదర్శించాలనీ, లంచం కోరిన వారిపై చీఫ్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చెయ్యాలని ఈ కమీషన్ ఆదేశాలు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు సంబంధించి అవినీతి నిరోధక కార్యాలయాలు, లోకాయుక్త, నిఘా కమీషనర్లను సంప్రదించాలి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన మరో సంస్థ కేంద్ర పరిశోధక కార్యాలయం (సిబిఐ).

లంచం ఏ రూపంలో అడిగినా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చెయ్యాలి. లంచం అడుగుతున్నప్పుడు లేదా తీసుకుంటున్నప్పుడు వల పన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వోద్యోగుల విషయంలో సిబిఐకి, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులైతే అవినీతి నిరోధక కార్యాలయానికి మౌఖికంగా లేదా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు ఇవ్వాలి. నిఘా అధికారులు లంచం ఇచ్చే మొత్తాన్ని ఏర్పాటు చేసిన సందర్భాలలో న్యాయస్థానాలు ప్రతికూల వ్యాఖ్యలు చేస్తాయి.

కనుక ఫిర్యాదు చేసేవారే ఆ మొత్తానికై ఏర్పాటు చెయ్యాలి. విచారణ ముగిసిన అనంతరం వారికి ఆ మొత్తం తిప్పి ఇచ్చి వేస్తారు. లంచగొండులను పట్టుకున్న తర్వాత కక్షిదారుడు న్యాయస్థానానికి వెళ్లి తాను చేసిన ఫిర్యాదు యథార్థమైనదేనని, అందులో తన పాత్రను గురించి సాక్ష్యం చెప్పవలసి వుంటుంది. ప్రజలు ఈ మాత్రపు ప్రయాస పడితే, చట్టవిరుద్ధంగా లంచాలు అడిగి పుచ్చుకునే ప్రభుత్వోద్యోగులను పట్టుకోవడంలో కేంద్ర రాష్ట్ర అవినీతి నిరోధక శాఖలకు తోడ్పడిన వారవుతారు.




ఆదాయానికి మించి ఆస్తులను కలిగి విలాస జీవితం గడుపుతున్న ప్రభుత్వోద్యోగులపై కూడా ప్రజలు ఫిర్యాదు చెయ్యవచ్చు. అయితే ఇందుకు సంబంధించి సమాచారం అందజేసేటప్పుడు ఆ ఉద్యోగుల సొంత పేరుతో లేదా వారిపై ఆధారపడిన కుటుంబసభ్యుల పేరు మీద వున్న ఆస్తుల వివరాలను సమకూర్చాలి. అంటే ఇళ్లు, ప్లాట్లు చిరునామాలు, వాహనాల నెంబర్లు, బ్యాంకు ఖాతాలు, షేర్లు, జీవిత బీమా పాలసీలు, జాతీయ పొదుపు సర్టిఫికెట్లు, ఫిక్సెడ్ డిపాజిట్లు, సెక్యూరిటీల వివరాలు, ఖరీదైన ఫర్నిచరు, టివీలు, కంప్యూటర్లు, ఫ్రిజ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వంటి గృహోపకరణ ఆస్తుల వివరాలను తెలుపవలసి వుంటుంది. దీనికితోడు వారికి ఎంతమంది పిల్లలు, వారు ఏ బడిలో చదువుతున్నారు. ఇంటి అద్దె, కుటుంబచరిత్ర, పూర్వీకుల ఆస్తుల వివరాలను సైతం సాధ్యమైనంతమేర అందజేయాలి. దీనివలన ఫిర్యాదులోని నిజానిజాలను త్వరగా నిర్ధారించేందుకు వీలు కలుగుతుంది. ఫిర్యాదు చేసేవారు కోరిన పక్షంలో సమాచార వనరుగా పరిగణించి వారి పేరును గోప్యంగా వుంచుతారు.

మనదేశ ప్రస్తుత వ్యవస్థ అధికారంలో వున్నవారికి అనువు కావడంచేత అవినీతి ప్రవర్ధమానవుతోంది. అధికార దుర్వినియోగంతో లబ్ధిపొందుతున్న వారే అవినీతి నిర్మూలనకై చర్యలు తీసుకోవలసిన వారు కూడా కావటం దురదృష్టకరం. ఈ పరిస్థితులలో పౌరులు, ప్రజాసంస్థలు (ఎన్‌జిఒ) పూనుకుని ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళ్ళి మార్పుకై ప్రయత్నాలు సాగించాలి.

## యాక్టివిజం

న్యాయవ్యవస్థ అవినీతిని అరికట్టడానికి కావలసిన మార్పులు చెయ్యటంలో కొంతమేర చురుగ్గా వ్యవహరిస్తోంది. ఢిల్లీలో పర్యావరణ కాలుష్య నియంత్రణకై వ్యవహరించిన తీరు అవినీతిపై పోరాటం జరిపేందుకు కేంద్ర నిఘా సంఘానికి మరిన్ని అధికారాలు, సిబిఐ-ఎన్‌ఫోర్సుమెంటు డైరెక్టరు కార్యాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించిన వైనం ఇందుకు నిదర్శనాలు. పాలనా యంత్రాంగం విధానాలలో మార్పులకు, అవినీతి అదుపుకై చర్యలకు ప్రజాప్రయోజనాల వ్యాజ్యం తద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించడం ఒక మార్గం. లేదా అవినీతి నిర్మూలనకై ప్రత్యేకంగా ఏర్పాటైన కేంద్ర విజిలెన్స్ కమీషన్, నిఘా కమీషన్లు, లోకాయుక్తల వంటి సంస్థలను ఆశ్రయించడం మరో మార్గం. ఈ సంస్థలు అవినీతి ప్రక్షాళనకై వ్యక్తుల స్థాయిలోనే గాక, తమ పరిధిలోని విధానాలలో తగు మార్పులు తెచ్చేందుకు అధికారాలు కలిగి వుంటాయి.

ప్రజాస్వామ్యంలో రాజకీయ నాయకులు ప్రజల అభిప్రాయాలను మన్నించాలి. అందుచేత ప్రజాభిప్రాయాన్ని మలచటం ఆవశ్యకం. ఈ దిశలో ప్రసార ప్రచార సాధనాలను బాగా ఉపయోగించుకోవచ్చు. మీడియాను వాడుకోవాలంటే సమాచారం అందుబాటులో వుండాలి. అప్పుడు సమాచార స్వేచ్ఛ లభించి అందించవలసిన సందేశాన్ని ఆకర్షణీయంగా, ఆసక్తికరంగా రూపొందిస్తే ఆశించిన ఫలితం లభిస్తుంది.

*- ఎన్. విఠల్, చీఫ్ విజిలెన్స్ కమీషనర్*

# 71 కోట్ల మంది ఓటర్లున్న అతిపెద్ద ప్రజాస్వామిక దేశం మనది



**ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం అని గర్వంగా చెప్పవచ్చును. 71 కోట్ల మంది ఓటర్లున్న ఈ దేశంలో 15వ లోక్‌సభ జూన్, 2009 నాటికి ఏర్పడబోతోంది.**

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 15వ పార్లమెంట్‌కు జరుగుతున్న ఈ ఎన్నికలు అయిదు దశల్లో జరుగుతున్నాయి. 16 ఏప్రిల్, 2009న 124 పార్లమెంట్ నియోజకవర్గాలకు, 23 ఏప్రిల్‌న 141, 30 ఏప్రిల్ న 107, 7 మే న 85, 13 మే 2009న 86 నియోజకవర్గాలకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో మొత్తం 8 లక్షల 29 వేల 504 (8,28,304) పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు.

దేశం మొత్తంలోని 543 నియోజకవర్గాల్లో 84 నియోజకవర్గాలు షెడ్యూల్డ్ కులాలకు, 47 నియోజకవర్గాలు షెడ్యూల్డ్ తెగలకు కేటాయించబడ్డాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, వరంగల్, అమలాపురం, బాపట్ల, తిరుపతి, చిత్తూరు నియోజకవర్గాలు షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించగా, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, అరకు షెడ్యూల్డ్ తెగల వారికి కేటాయించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నియోజకవర్గంతో 1వ నంబర్‌గా ప్రారంభమయ్యే పార్లమెంట్ నియోజకవర్గాలు 543 నియోజకవర్గంగా పాండిచ్చేరితో ముగుస్తుంది.

1952లో మొదటిసారిగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 489 స్థానాలకు 1,874 మంది పోటీ చేయగా 17 కోట్ల 32 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

2004లో జరిగిన 14వ లోక్‌సభ ఎన్నికల్లో 543 స్థానాలకు 5435 మంది పోటీ పడగా, 67 కోట్ల 14 లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.


2009లో జరుగుతున్న 15వ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలకు 543 స్థానాలకు గతంలో కన్నా ఎక్కువ మంది పోటీ పడుతుండగా, 71 కోట్ల 12 లక్షల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోబోతున్నారు.

అస్సాం, నాగాలాండ్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో మినహా, మిగతా అన్ని రాష్ట్రాల్లో ఫోటో ఎలక్టోరల్ కార్డులని ఓటర్లకు అందచేయడమైంది. వైశాల్యంలో అతిపెద్ద నియోజకవర్గం లడఖ్ కాగా, ఢిల్లీలోని చాందినీచౌక్ అతి చిన్నది.

ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలతో పాటుగా ఆంధ్రప్రదేశ్, సిక్కిం, ఒరిస్సా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న విషయం మనకు తెలుసు.

మన రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలను పరిశీలించినట్లయితే 294 నియోజకవర్గాలకు రెండు విడతలుగా 16 ఏప్రిల్, 23 ఏప్రిల్‌న ఎన్నికలు జరిగాయి. 5 కోట్ల 67 లక్షల మంది ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. వీరిలో 40 శాతం మంది 18 నుండి 25 సంవత్సరాల లోపు యువత ఉండటం విశేషం. మొత్తం ఓటర్లలో 2 కోట్ల 86 లక్షల 90 వేల మంది మహిళా ఓటర్లున్నారు. విశేషమేమంటే హైదరాబాద్, అనంతపురం, రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో మాత్రమే పురుష ఓటర్లు అధికంగా ఉంటే, మిగతా 18 జిల్లాలలో మహిళా ఓటర్లు అధికంగా వున్నారు.

1957 నాటి ఎన్నికల్లో లోక్‌సభలో 22 మంది మహిళలు మాత్రమే ప్రజాప్రతినిధులుగా, 2004 నాటి ఎన్నికల్లో 45 మంది ఎన్నికైనారు. 2009లో జరుగుతున్న ఎన్నికల్లో ఎక్కువ మంది మహిళలు పోటీలో వున్నారు.



## రాష్ట్రాల వారీగా పార్లమెంట్‌లో వున్న నియోజకవర్గాల సంఖ్య, రిజర్వేషన్ స్థానాలు

| క్ర.సం. | రాష్ట్రం / కేంద్రపాలిత ప్రాంతం పేరు సంఖ్య | మొత్తం నియోజకవర్గాల సంఖ్య | రిజర్వేషన్లు | |
|---|---|---|---|---|
| | | | షె.కు (S.C) | షె.తె (S.T) |
| 1. | ఆంధ్రప్రదేశ్ | 42 | 7 | 3 |
| 2. | అరుణాచల్‌ప్రదేశ్ | 2 | – | – |
| 3. | అస్సాం | 14 | 1 | 2 |
| 4. | బీహార్ | 40 | 6 | – |
| 5. | చత్తీస్‌గఢ్ | 11 | 1 | 4 |
| 6. | గోవా | 2 | – | – |
| 7. | హర్యానా | 10 | 2 | – |
| 8. | గుజరాత్ | 26 | 2 | 4 |
| 9. | హిమాచల్‌ప్రదేశ్ | 4 | 1 | – |
| 10. | జమ్ము కాశ్మీర్ | 6 | – | – |
| 11. | జార్ఖండ్ | 14 | 1 | 5 |
| 12. | కర్నాటక | 28 | 5 | 2 |
| 13. | కేరళ | 20 | 2 | – |
| 14. | మధ్యప్రదేశ్ | 29 | 4 | 6 |
| 15. | మహారాష్ట్ర | 48 | 5 | 4 |
| 16. | మణిపూర్ | 2 | – | 1 |
| 17. | మేఘాలయ | 2 | – | 2 |
| 18. | మిజోరాం | 1 | – | 1 |
| 19. | నాగాలాండ్ | 1 | – | – |
| 20. | ఒరిస్సా | 21 | 3 | 5 |
| 21. | పంజాబ్ | 13 | 4 | – |
| 22. | రాజస్థాన్ | 25 | 4 | 3 |
| 23. | సిక్కిం | 1 | – | – |
| 24. | తమిళనాడు | 39 | 7 | – |
| 25. | త్రిపుర | 2 | – | 1 |
| 26. | ఉత్తరఖండ్ | 5 | 1 | – |
| 27. | ఉత్తరప్రదేశ్ | 80 | 17 | – |
| 28. | పశ్చిమ బెంగాల్ | 42 | 10 | 2 |
| | | **కేంద్రపాలిత ప్రాంతాలు** | | |
| 1. | అండమాన్ నికోబార్ దీవులు | 1 | – | – |
| 2. | చండీఘఢ్ | 1 | – | – |
| 3. | దాదానగర్ హవేలీ | 1 | – | 1 |
| 4. | ఢిల్లీ | 7 | 1 | – |
| 5. | డామన్ డయ్యూ | 1 | – | – |
| 6. | లక్షద్వీప్ | 1 | – | 1 |
| 7. | పాండిచ్చేరి | 1 | – | – |
| | మొత్తం నియోజకవర్గాల సంఖ్య | **543** | **84** | **47** |

# రాష్ట్రంలోని మొత్తం లోక్‌సభ నియోజకవర్గాలు

**క్రసం.** **16, ఏప్రిల్, 2009న జరిగిన ఎన్నికలు**


**(మొదటి దఫా)**

1. ఆదిలాబాద్ (ఎస్.టి)
2. పెద్దపల్లి (ఎస్.సి)
3. కరీంనగర్
4. నిజామాబాద్
5. జహీరాబాద్
6. మెదక్
7. మల్కాజిగిరి
8. సికింద్రాబాద్
9. హైదరాబాద్
10. చేవెళ్ల
11. మహబూబ్‌నగర్
12. నాగర్ కర్నూల్ (ఎస్.సి)
13. నల్గొండ
14. భువనగిరి
15. వరంగల్ (ఎస్.సి)
16. మహబూబ్‌నగర్ (ఎస్.టి)
17. ఖమ్మం
18. అరకు (ఎస్.టి)
19. శ్రీకాకుళం
20. విజయనగరం
21. విశాఖపట్నం
22. అనకాపల్లి

**23, ఏప్రిల్, 2009న జరిగిన ఎన్నికలు**

**(రెండవ దఫా)**

23. కాకినాడ
24. అమలాపురం
25. రాజమండ్రి
26. నర్సాపురం
27. ఏలూరు
28. మచిలీపట్నం
29. విజయవాడ
30. గుంటూరు
31. నర్సారావుపేట
32. బాపట్ల (ఎస్.సి)
33. ఒంగోలు
34. నంద్యాల
35. కర్నూలు
36. అనంతపూర్
37. హిందూపూర్
38. కడప
39. నెల్లూరు
40. తిరుపతి (ఎస్.సి)
41. రాజంపేట
42. చిత్తూరు (ఎస్.సి)



## కొన్ని గుర్తుంచుకోవాల్సిన విశేషాలు

- 15వ సారిగా పార్లమెంట్‌కు జరుగుతున్న ఎన్నికలలో ఇప్పటికి 11 సార్లు ప్రజాప్రతినిధిగా ఎన్నికైన ఒకే ఒక వ్యక్తి ఇంద్రజిత్ గుప్తా. అలాగే పదిసార్లు ఎన్నికైన వారిలో సోమనాథ్ చటర్జీ. అటల్ బీహారీ వాజ్‌పాయ్, పి.ఎం. సయాద్‌లు వున్నారు.
- మన రాష్ట్రానిక సంబంధించి ఎం.పి. కు అత్యధిక సార్లు ఎన్నికైన వ్యక్తి శ్రీ జి. వెంకటస్వామి కరీంనగర్ జిల్లా పెద్దపల్లి నియోజకవర్గం నుండి 7 సార్లు వీరు గెలుపొందారు. ఆరు సార్లు ఎన్నికైన మజ్లిస్ పార్టీ హైదరాబాద్ అభ్యర్థి సలాంవుద్దీన్ ఒవైసీ తన కుమారుడు అసదుద్దీన్ ఒవైసీని 2004 నాటి ఎన్నికల్లో గెలిపించారు. ఆ తరువాత, తండ్రి సలావుద్దీన్ మరణించారు. శాసనసభా నియోజకవర్గానికి సంబంధించి వరంగల్ జిల్లా చెన్నూరు నియోజకవర్గం నుండి ఎస్. మతి రాజారావు 7 సార్లు గెలుపొందగా, కొద్దిపాటి తక్కువ మెజారిటీతో మెదక్ జిల్లా జహీరాబాద్ నుండి ఎం. బాగారెడ్డి కూడా 7 సార్లు ఎం.ఎల్.ఎ. గా గెలుపొందారు. విజయనగరం జిల్లా గణపతినగరం నుండి పెనుమత్స సాంబాశివరాజు 8 సార్లు అసెంబ్లీకి ఎన్నికైనారు.
- దేశం మొత్తంలో 34 కోట్ల 6 లక్షల 48 వేల మంది మహిళా ఓటర్లుండగా, వీరి సంఖ్య ఆంధ్రప్రదేశ్, కేరళ, మణిపూర్, మేఘాలయా, మిజోరాం రాష్ట్రాల్లో ఎక్కువగా వుంది.
- దేశంలోని 71 కోట్ల 40 లక్షల మంది ఓటర్లకు గాను, 8 లక్షల 28 వేల 800 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 13 లక్షల 68 వేల 430 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఇ.వి.ఎం) వాడటం వలన 10 వేల టన్నుల పేపర్ ఆదా చేసేందుకు వీలుపడింది. తద్వారా వేల ఎకరాల అటవీ సంపదను కాపాడుకోగలిగాం.
- దేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైన మొదటి మహిళా ఎం.పి. సంగెం లక్ష్మీబాయి. వీరు 1957లో మన రాష్ట్రంలోని వికారాబాద్ నియోజకవర్గం నుండి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.
- తమిళనాడుకు చెందిన డి.ఎం.కె., ఎ.ఐ.డి.ఎం.కె. పార్టీలు ఆంధ్రప్రదేశ్‌లో 1972లో చెరో మూడు స్థానాలకు పోటీ చేసి ఓడిపోయాయి.
- దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తండ్రి కొడుకులైన ముఖ్యమంత్రులు దేవ్‌గౌడ-కుమారస్వామి (కర్నాటక), బిజూ పట్నాయక్-నవీన్ పట్నాయక్ (ఒరిస్సా), ఫరూక్ అబ్దుల్లా-ఒమర్ అబ్దుల్లా (జమ్ముకాశ్మీర్).
- ముఖ్యమంత్రులైన భార్యభర్తలు లల్లూప్రసాద్ - రబ్రీదేవి (బీహర్)
- మన రాష్ట్ర మొదటి శాసనసభ ఎన్నికలు రెండు వేరువేరు సంవత్సరాల్లో జరిగాయి. 1955లో ఆంధ్ర, రాయలసీమ, ప్రాంతాలకు, 1957లో తెలంగాణాకు ఎన్నికలు నిర్వహించారు. మొదటి శాసనసభలో స్థానాలు 301 కాగా, 1962లో వీటి సంఖ్య 300 వుంది. 1967, 1972 ఎన్నికల్లో వీటి సంఖ్య 287 కాగా, 1978 నుండి మాత్రమే మన శాసనసభ స్థానాలు 294గా వున్నాయి.
- మన రాష్ట్రంలోనే అరకు లోక్‌సభ నియోజకవర్గం నాలుగు జిల్లాలకు విస్తరించి వుంది. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాలు అరకు నియోజకవర్గంలోకి వస్తాయి.



# రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల సంఖ్య-రిజర్వేషన్ల వివరాలు మరియుస్త్రీ, పురుష ఓటర్ల సంఖ్య

| క్ర.సం. | జిల్లా పేరు | మొత్తం నియోజకవర్గాలు | రిజర్వేషన్లు | | మొత్తం ఓటర్ల సంఖ్య | |
|---|---|---|---|---|---|---|
| | | | షె.కు. | షె.తె | పురుషులు | మహిళలు |
| 1. | ఆదిలాబాద్ | 10 | 2 | 3 | 7,86,726 | 8,08.241 |
| 2. | నిజామాబాద్ | 9 | 1 | - | 7,54,745 | 8,71,054 |
| 3. | కరీంనగర్ | 13 | 2 | - | 13,26,939 | 13,23,020 |
| 4. | మెదక్ | 10 | 2 | - | 9,64,056 | 9,85,008 |
| 5. | రంగారెడ్డి | 14 | 2 | - | 19,84,313 | 18,45,698 |
| 6. | హైదరాబాద్ | 15 | 1 | - | 15,39,005 | 14,65,993 |
| 7. | మహబూబ్‌నగర్ | 14 | 2 | - | 13,98,011 | 14,40,888 |
| 8. | నల్గొండ | 12 | 3 | - | 12,59,678 | 12,70,988 |
| 9. | వరంగల్ | 12 | 2 | 2 | 11,52,531 | 11,89,553 |
| 10. | ఖమ్మం | 10 | 2 | 5 | 8,60,504 | 8,82,394 |
| 11. | శ్రీకాకుళం | 10 | 1 | 1 | 8,26,508 | 8,83,064 |
| 12. | విజయనగరం | 9 | 1 | 2 | 7,85,808 | 8,33,557 |
| 13. | విశాఖపట్నం | 15 | 1 | 2 | 14,13,897 | 14,68,018 |
| 14. | తూర్పుగోదావరి | 19 | 3 | 1 | 16,77,091 | 17,23,346 |
| 15. | పశ్చిమగోదావరి | 15 | 3 | 1 | 12,36,461 | 13,07,010 |
| 16. | కృష్ణా | 16 | 3 | - | 14,66,083 | 15,18,585 |
| 17. | గుంటూరు | 17 | 3 | - | 15,88,982 | 16,53,473 |
| 18. | ప్రకాశం | 12 | 3 | - | 11,34,633 | 11,77,955 |
| 19. | నెల్లూరు | 10 | 2 | - | 10,08,655 | 10,49,768 |
| 20. | కడప | 10 | 2 | - | 8,85,599 | 9,51,876 |
| 21. | కర్నూలు | 14 | 2 | - | 12,78,483 | 13,23,243 |
| 22. | అనంతపురం | 14 | 2 | - | 13,53,978 | 13,41,698 |
| 23. | చిత్తూరు | 14 | 3 | - | 13,38,954 | 13,75,029 |
| | **మొత్తం** | **294** | **48** | **17** | **2,80,52,459** | **2,86,90,068** |

*- కె. మనోహరాచారి*



# కావాలి మనకూ 'ఖరోది' స్ఫూర్తి

**పంజాబ్‌లోని హొషియార్ పూర్ జిల్లాలో ఓ గ్రామం ఖరౌది. దేశంలోని వేలాది గ్రామాల లాగానే మట్టి రోడ్లు, దారంతా పశువుల పేడ, వీధులకు ఇరువైపులా మెండిగోడలు, పెంట దిబ్బలు, ఇళ్లలో వాడిన నీరు వీధులను వైతరణిగా మార్చివేశాయి. రాత్రి అయితే, విద్యుత్ దీపాలు లేక చిమ్మచీకట్లు ఆవరించిన ఊరు అది.**

◆ ◆ ◆

పెద్ద పెద్ద బంగళాలు, ప్రగతిని సూచికలా ప్రతి ఇంటి మీదా ఓ డిష్ యాంటెన్నా, విశాలమైన సిమెంట్‌రోడ్లు, రోడ్ల కిరువైపులా డ్రైనేజ్ పైపులైన్లు, మంచినీటి గొట్టాలు, ఊరు మధ్యలో మూడు విశాలమైన పార్కులు. చీకటిపడితే చాలు సోడియం ల్యాంపుల వెలుగులతో దేదీప్యమానంగా వెలిగిపోతుంది ఆ ఊరు. అది కూడా ఖరౌది గ్రామమే. కాకపోతే, పైన పేర్కొన్న ఖరౌది 10, 15 ఏళ్ల కిందటి రూపురేఖలు అవి. పాతవాసనలు ఏమీ కన్పించని కొత్త ఖరౌది నేటి ముఖచిత్రం ఇది.

ఇంత గొప్ప మార్పు 10, 15 ఏళ్లలో ఎలా సాధ్యమైందనే కదూ! మీ అనుమానం. అయితే, ఆ వూరిలో పుట్టిన ఇద్దరు సర్దార్జీల గురించి తెలుసుకోవాల్సిందే మరి.

◆ ◆ ◆

గురుదేవ్ సింగ్ గిల్, రఘుబీర్ సింగ్ బసి – ఈ ఇద్దరూ ఖరౌదిలో పుట్టి పెరిగిన వారే. 3, 4 దశాబ్దాల కిందట పొట్ట చేతబట్టుకొని విదేశాలకు వెళ్లిన మొట్టమొదటి ఖరౌది వాసులు వాళ్లిద్దరు. 71 ఏళ్ల గిల్ కెనడాలోని వాంకోవర్ నగరంలో పేరు ప్రఖ్యాతులున్న డాక్టర్. 74 ఏళ్ల బసి అమెరికాలోని అలస్కా యూనివర్సిటీలో పనిచేసి రిటైరైన ప్రొఫెసర్. విదేశాలలో ఉన్నత స్థానంలో స్థిరపడినా, పుట్టిన ఊరు మరిచిపోలేక పోయారు. సెలవుల్లో స్వస్థలానికి వచ్చినప్పుడల్లా ఊరు పరిస్థితి చూసి విచారపడుతుంటే వారు. గ్రామస్తుల నిర్లిప్తత, అధికారుల అలసత్వం వారిని, తామే తమ ఊరికి ఏదో ఒకటి చేయాలనే భావనను కలిగించింది.

◆ ◆ ◆

సెలవులయ్యాక తిరిగివెళ్లిన గిల్, బసి తమ 'విలేజ్ లైఫ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు' గురించి మిత్రులతో చర్చించి ఉదారంగా విరాళాలు ఇవ్వాల్సింది విజ్ఞప్తి చేశారు. తమ వంతు విరాళంగా ఇద్దరూ పదేసి లక్షల రూపాయలను మొట్టమొదట ప్రకటించారు. అనూహ్యంగా అతి తక్కువ కాలంలో 50 లక్షల రూపాయలు పోగయ్యాయి. అంతే మొత్తం డబ్బును పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం మాచింగ్ గ్రాంట్ రూపంలో మంజూరు చేసింది. ఆరు నెలల వ్యవధిలో, కోటి రూపాయల ఖర్చుతో ఖరౌది రూపురేఖలే మారిపోయాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సాంకేతిక ప్రమాణాలతో వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, కాంక్రీట్ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు పైపులు, సోలార్ విద్యుద్దీపాలు, ఊరు ముఖ్య కూడళ్లలో క్లాక్‌టవర్లు, పార్కులతో న్యూ–ఇంగ్లాండ్ టౌన్ మాదిరిగా ఖరౌదీ మారిపోయింది. దానికి గ్రామస్తులంతా స్వచ్ఛంద శ్రమదానం చేయడానికి చాలా ఉత్సాహంగా ముందుకొచ్చారు. లక్ష రూపాయల కంటే ఎక్కువ విరాళం ఇచ్చిన దాతల పేర్లను క్లాక్‌టవర్లకు అమర్చిన శిలాఫలకాలపై చెక్కించారు.



తనకు అమెరికా, కెనడా, బ్రిటన్‌లలో ఉన్న మిత్రులను సంప్రదించి తన స్వగ్రామం జియన్‌కు సమీపంలో ఆరు కోట్ల రూపాయల ఖర్చుతో మహిళా కళాశాల నిర్మాణానికి నడుంకట్టారు. అది కాకుండా, తన పూర్వీకుల గ్రామంలో 50 ఇళ్ల కోసం 50 లక్షల రూపాయల ఖర్చుతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైపులు, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను నిర్మించారు. "మా దీర్ఘకాలిక కోర్కె ఎట్టకేలకు నెరవేరింది. పైసా నిధి కూడా లేని తమ పంచాయతీకి ఇన్ని సౌకర్యాలు కలుగజేయడం అనూహ్యం, అసాధ్యం" అని సర్పంచ్ హరిసింగ్ అంటాడు.


పరిశుభ్రమైన పరిసరాలు, రక్షిత త్రాగునీరు వల్ల అంటు వ్యాధులు రావు. తద్వారా మానవ వనరులను అధిక ఉత్పాదకతకు వినియోగించడమే 'విలేజ్ లైఫ్ ఇంప్రూవ్‌మెంట్' పథక లక్ష్యమని ఝూటీ అంటారు. తన ఖరౌదిని అంత ఆధునాతనంగా తీర్చిదిద్దటానికి గల కారణాలను గిల్ వివరిస్తూ, "మా ఊరు దేశమంతటికీ చక్కని ఆదర్శం కావాలన్నదే మా ఆకాంక్ష" అని అన్నారు. విదేశాల్లో ఎందరో ధనవంతులైన భారతీయులున్నారు. వారికి ఖరౌది మార్గదర్శకం అవుతుందని గిల్ భావిస్తున్నారు.

అనుకున్నట్టు గానే, గిల్ ఉండే వాంకోవర్‌లో ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న అనంత్ పాల్‌సింగ్ 2004లో చేపట్టిన కోటి రూపాయల ప్రాజెక్టుకు 60 వేల కెనడా డాలర్లను విరాళంగా ప్రకటించారు. ఇటువంటి ప్రాజెక్టులను అమలు చేసిన చిలీలో ఊర్లోని గోడలన్నిటినీ బ్రైట్ కలర్స్‌లో పెయింట్ చేయించినట్లు తన ఊర్లో కూడా అనంత్‌పాల్ గోడలన్నింటికీ బ్రైట్ కలర్స్‌తో పెయింట్ చేయించాడు.

ఈ రెండు గ్రామాల స్ఫూర్తితో మరికొందరు ప్రవాస భారతీయులు జియాన్, లంగేరి, జండియాలా, చాహేరు గ్రామాలలో కూడా విలేజ్‌లైఫ్ ఇంప్రూవ్‌మెంట్ పథకాలను అమలుచేశారు. గిల్ సారథ్యంలోని 'విలేజ్ లైఫ్ ఇంప్రూవ్‌మెంట్ పౌండేషన్' చొరవతో చేపట్టిన విరాళాల సేకరణ ఉద్యమానికి కెనడా దాత ఒకరు 1,50,000 కెనెడియన్ డాలర్లను విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం వల్ల ఎన్నో గ్రామాలు అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా, ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్‌ను పెంచాలని గిల్ కోరుతున్నారు.

గిల్, బసిల అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తేజితుడైన న్యూయార్క్ స్టేట్ యూనివర్సిటీ బయాలజీ ప్రొఫెసర్ జగ్‌మోహన్ సింగ్ ఝూటీ






స్వగ్రామం బెహరామ్‌పూర్, గిల్-బసిల ఊరు ఖరౌదిల చుట్టూ గ్రీన్‌బెల్ట్‌ను ఏర్పాటు చేయాలని ఝూటీ కొత్త ప్రతిపాదన చేస్తున్నారు.

ప్రవాస భారతీయుల ఉత్సాహాన్ని దృష్టిలో ఉంచుకొని, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సత్వర చర్యలు తీసుకొంది. మ్యాచింగ్ గ్రాంట్ మంజూరు విధానాన్ని సరళతరం చేసింది. రెడ్ టేప్ నివారణకు చర్యలు చేపట్టింది.

ఖరౌది ఆదర్శాన్ని మరో 20 గ్రామాలకు విస్తరించాలని పంజాబ్ ప్రభుత్వం తలపోస్తున్నది.





* * *

హెర్బ్ ధలీవాల్ ది మరో కథ. ఆరేళ్ల వయస్సున్నప్పుడు (1958)లో హెర్బ్ కుటుంబం కెనడాకు వలసపోయింది. నవన్‌షహర్ జిల్లాలోని తన స్వగ్రామం ధింగ్రియన్‌ను చూడటానికి 1973లో హెర్బ్ వచ్చాడు. ఆ గ్రామం చేరుకొన్న మర్నాటి ఉదయం కాలకృత్యాలు తీర్చుకోటానికి 'టాయ్‌లెట్' కోసం వెతకసాగాడు. పంజాబ్ తరహాలో ఫకాలున నవ్విన తన బంధువు, ఇంటికి కాస్త దూరంలో ఉన్న చెరకుతోటను చూపించి, అదే మా టాయ్‌లెట్ అన్నాడు. అంతే ఒక్కసారే అవాక్కయిన హెర్బ్, ఆ వూరు మొత్తం మీద ఏ ఇంటికీ టాయ్‌లెట్ లేదని తెలుసుకొని నోటి మాట రాలేదు.



* * *

చాలా కాలం తరువాత, హెర్బ్ కెనడా కేంద్రమంత్రిగా ఎన్నికయ్యాడు. తన స్వగ్రామంలో ఒకటి రెండు ఇళ్లు ఎన్.ఆర్.ఐల డబ్బు పుణ్యమాని పెద్ద బంగళాలుగా మారాయి తప్ప మిగతా ఊరంతా 1973లో లాగానే ఉండటం హెర్బ్‌ను కదిలించి వేసింది. గిల్-బసిల ఉద్యమం గురించి తెలుసుకొని, తన గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు 30 వేల కెనెడియన్ డాలర్లను విరాళంగా ఇచ్చాడు. దాంతో నాలుగు నెలల్లో ప్రజలు, ప్రభుత్వ సహకారంతో ఖరౌది మాదిరిగా ధింగ్రియాన్ మారిపోయింది.

* * *

స్వచ్ఛమైన తాగునీరు, వ్యర్థనీరు శుద్ధి, కంప్యూటర్లు, విశాలమైన తరగతి గదులు, పార్కులు, లైబ్రరీలతో ఖరౌదీ 2005లో నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా మొట్టమొదటి 'నిర్మల్ గ్రామ్ పురస్కార్'ను అందుకొంది. రాష్ట్రపతి కోరిక మేరకు కేంద్ర ప్రభుత్వం ఏక సభ్య సంఘాన్ని ఖరౌదికి పంపి, నివేదికను తయారు చేయించింది కూడా.

* * *

ఆదర్శగ్రామం ఖరౌది నుంచి అనేక పాఠాలు నేర్చుకోవచ్చు. గ్రామీణాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, అది ప్రజలందరి బాధ్యత. గిల్-బసిల లాంటి స్ఫూర్తిదాయక దాతలు కూడా ఎంతో అవసమవుతారు. ఖరౌది మోడల్‌లో స్వదేశీ, విదేశీ పరిజ్ఞానాన్ని మేళవించడం సత్వర విజయానికి కారణమైంది. ఓ కుగ్రామంలో ప్రారంభమైన ఉద్యమం అనేక గ్రామాలకు పాకడం విశేషం.

మన రాష్ట్రంలో కూడా కొంతమంది ప్రవాసాంధ్రుల ఆర్థిక సహాయంతో అటువంటి కార్యకలాపాలు చేపట్టినా, అదో స్ఫూర్తిలా, ఉద్యమంలా ఇతర ప్రాంతాలకు పాకక పోవడం విచారకరం.

**- కె.ఎస్.ఆర్.**



# అందరం చేతులు కలుపుదాం తల్లీబిడ్డల మరణాలు అరికడదాం



## పోషణ, ఆరోగ్య విషయాల్లో పంచాయితీరాజ్ సభ్యుల పాత్ర

*మీకు తెలుసా..........!*

**శిశు మరణాలు**

- ✭ రాష్ట్రంలో శిశు మరణాల సంఖ్య ప్రతి వెయ్యిమందికి – 57 ఉన్నాయి.
- ✭ ఖమ్మం జిల్లాలో శిశు మరణాల సంఖ్య వెయ్యిమందికి – 58.9 ఉన్నాయి.
- ✭ శిశు మరణాలలో 2/3 వంతు పిల్లలు 1 నెలలోపు చనిపోతున్నారు.

## మాతృ మరణాలు

★ రాష్ట్రంలో మాతృ మరణాల సంఖ్య ప్రతి ల క్షకు – 154 ఉన్నాయి.

## పిల్లలకు పోషణ

★ మన గ్రామాల్లో సగానికి పైగా పోషకాహార లోపానికి గురైన పిల్లలు ఉన్నారు.

★ మన గ్రామాల్లో పుట్టిన 6 మాసాల వరకు ఆరోగ్యంగా ఉంటున్నారు. అయితే 7వ నెల నుండి పిల్లలు చాలీచాలని పోషణకు గురౌతున్నారు.

★ జరుగుతున్న శిశు మరణాల్లో (0–5సం॥) 2/3 వంతు పిల్లలకు పోషకాహారం చాలక చనిపోతున్నారు.

★ మన గ్రామాల్లో ప్రతి 100 మంది గర్భిణీల్లో 80 మంది రక్తహీనతతో బాధపడుతున్నారు.



## ఈ పరిస్థితికి కారణం ఏమిటి?

★ మన గ్రామంలో గర్భిణీలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోకపోవటం, సరైన ఆరోగ్య సూత్రాలు పాటించకపోవడం.

★ పూర్తి స్థాయి వ్యాధి నిరోధక టీకాలను తల్లి–బిడ్డలు తీసుకోకపోవడం.

★ గ్రామంలో సరైన సమయంలో ఆరోగ్య తనిఖీలు ఐ.ఎఫ్.ఎ, రెండు టి.టి.లు కౌన్సిలింగ్, రిఫరల్స్ తదితర ఆరోగ్య పరమైన సేవలు పొందకపోవడం.



★ ఆచార, సాంప్రదాయ వ్యవహారాలు, మూఢనమ్మకాలు, అపోహలుండడం,

## నివారించడం ఎలా?

*గర్భిణి*

★ సకాలంలో అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు

★ కనీసం మూడు ఆరోగ్య తనిఖీలు

★ 2 టి.టి. ఇంజక్షన్లు

★ కనీసం 100 ఎర్రమాత్రలు వేసుకోవడం

★ అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే టి.హెచ్.ఆర్. వినియోగించడం

★ పగటి పూట 2 గంటలు విశ్రాంతి

★ సమతుల ఆహారం తీసుకోవడం

*ప్రసవ సమయం*

★ ప్రసవం ఆసుపత్రిలో చేయడం / శిక్షణ పొందిన వ్యక్తితో ప్రసవం చేయించడం

★ అయిదు శుభ్రతలు పాటించడం (శుభ్రమైన గది, కొత్త బ్లేడ్లు, కొత్త దారం, ఉతికిన బట్టలు, శుభ్రమైన చేతులు)

★ బొడ్డు శుభ్రత – బొడ్డుపై ఏమీ పూయకూడదు

***నవజాత శిశు సంరక్షణ (0–28) రోజులు***

★ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు బిడ్డకు తాంచాలి.

★ 7 రోజుల వరకు స్నానం చేయించకూడదు. బిడ్డకు వెచ్చదనం కల్గించాలి.

★ కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. ఏ ఇతర పదార్థాలు (తేనె, ఆముదం, పట్టిక నీరు) ఇవ్వరాదు.

★ వీలైనంత తక్కువ సార్లు బిడ్డని ఎత్తుకోవాలి.

***2 సం॥లోపు పిల్లలు తీసుకోవల్సిన జాగ్రత్తలు***

★ బిడ్డకు 0–6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే (ఇతర ద్రవ పదార్థాలు ఇవ్వరాదు)

★ 6 నెలలు నిండిన తర్వాత 7వ నెల రాగానే తల్లిపాలుతో పాటుగా బిడ్డకు అదనపు ఆహారం మొదలుపెట్టాలి. (అన్నప్రాసన)

★ బిడ్డకు ఇచ్చే ఆహారం గుజ్జుగా (మెత్తగా), ఎంతెంత మోతాదులో ఇవ్వాలో (బిడ్డ వయస్సు పెరిగే కొలదీ ఆహారం పెంచడం), రోజుకి ఎన్నిసార్లు ఇవ్వాలో తెలుసుకోవాలి. పరిశుభ్రత పాటించాలి. బాధ్యతాయుతంగా బిడ్డకి ఆహారం తినిపించాలి.

★ బిడ్డ అనారోగ్యంగా ఉన్నప్పటికి తల్లిపాలు, అదనపు ఆహారం కొనసాగించాలి.

★ నెలకొకసారి బిడ్డకు అంగన్‌వాడీ కేంద్రంలో బరువు తూయించి, బరువు, గ్రేడు తెలుసుకోవాలి.

★ బిడ్డకి తినిపించే ఆహారంలో తప్పనిసరిగా ఒక చెంచా నెయ్యి లేదా నూనె వేసి కలిపి తినిపించాలి.

★ 2 సం॥ వరకు బిడ్డకు తల్లిపాలివ్వడం కొనసాగించాలి.

★ 1 సం॥ దాటిన పిల్లలకు 100 చిన్న పిల్లల ఐరన్ మాత్రలు ఇవ్వాలి.

***వ్యాధి నిరోధక టీకాలు***

★ బిడ్డకు 1 సం॥ లో పూర్తి వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే, ప్రాణాంతక వ్యాధులు నుండి రక్షణ లభిస్తుంది.

బి.సి.జి / OPV క్షయ వ్యాధి నుండి రక్షణ

డి.పి.టి / H.B. కోరింతదగ్గు, కంఠిసర్పి, ధనుర్వాతం నుండి రక్షణ, పచ్చకామెర్లు రాకుండా.

ఒ.పి.వి – పోలియో (శిశు పక్షవాతం) నుండి రక్షణ

మీజిల్స్ – తట్టు / పొంగు / అమ్మవారు నుండి రక్షణ

విటమిన్ – ఎ – రేచీకటి నుండి, చర్మవ్యాధుల నుండి రక్షణ

## పోషణ, ఆరోగ్య దినం

*ఎ. పోషణ – ఆరోగ్య దినం అంటే ఏమిటి?*



***ఆరోజు ఏమి జరుగుతుంది?***

మీ గ్రామంలో అంగన్‌వాడి కార్యకర్త, ఆరోగ్య కార్యకర్తలు కలిసి ప్రతినెలా ఒక నిర్ధిష్టమైన రోజును నిర్ణయించుకొని ప్రతి నెల అదే రోజున సేవలు అందిస్తారు.

లబ్ధిదారులందరికి (గర్భిణీలు, బాలింతలు, 5 సం॥ లోపు పిల్లలు) ఆరోగ్య తనిలు, వ్యాధి నిరోధక టీకాలు, పోషకాహారం, పోషణ – ఆరోగ్య, విద్య, బరువు పర్యవేక్షణ జరుగుతుంది.

***అంగన్ వాడీ కార్యకర్త అందించే సేవలు***

★ నమోదు చేయడం / పోషణ – ఆరోగ్య విద్య అందించడం

★ బరువును తూచి గ్రేడ్లు వేయడం

★ ఇంటికి రేషను (టి.హెచ్.ఆర్) ఇవ్వడం

***ఆరోగ్య కార్యకర్తలు అందించే సేవలు***

★ నమోదు చేయడం / పోషణ – ఆరోగ్య విద్య అందించడం

★ ఆరోగ్య తనిఖీలు చేయడం

★మందుల పంపిణీ చేయడం



## పోషణ – ఆరోగ్య దినం యొక్క ఉపయోగం

★ లబ్ధిదారులందరికి (గర్భిణీలు, బాలింతలు, 5 సం॥ లోపు పిల్లలు) ఆరోగ్య తనిలు, వ్యాధినిరోధక

★ టీకాలు, పోషకాహారం, పోషణ – ఆరోగ్య, విద్య, బరువు పర్యవేక్షణ జరుగుతుంది.

★ ఐ.సి.డి.యస్. సేవలు – హెల్త్ సేవలు ఒకేచోట జరుగుతాయి.

★ ప్రజలకు, సేవలు అందించేవారికి మధ్య (ఎ.ఎన్.ఎమ్ / ఎ.డబ్ల్యు.డబ్ల్యు) సత్సంబంధాలు ఏర్పడతాయి.



## అయితే మనమేమి చేద్దాం. . . .!

★ పోషణ – ఆరోగ్య దినం రోజున అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి వివిధ పోషణ–ఆరోగ్య సేవల స్థితిని గమనించి అవసరమైన సలహాలు, సహకారం అందించాలి. గ్రామస్థాయి సమస్యలను జనరల్ బాడీ సమావేశంలో చర్చించాలి.

★ పోషణ – ఆరోగ్య విషయాలపైన కనీసం సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేయాలి.

★అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు పరీక్షలు చేయటానికి వీలుగా బల్లలు, బరువులు తూచే మిషన్, బి.పి. ఆపరేటర్ అనుకూలంగా లేవు. అవి ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం అవకాశం లేదు. మీరు ఏమైనా సహకారం చేయగలరా?

★ అర్హులు అయిన లబ్ధిదారులు ఒక్కరు కూడా సేవలకు వదిలివేయబడటం గాని, సేవలకు మిగిలిపోవడం గాని లేకుండా ఉండేలా సర్పంచ్ చూడాలి.

★ ప్రత్యేక జాతీయ దినాలలో పోషణ–ఆరోగ్యపరమైన లబ్ధిదారులకు, అంగన్‌వాడీ కార్యకర్తకు, ఆయాకు, ఎ.ఎన్.ఎమ్‌కు ప్రోత్సాహకాలు అందించడం.

☆



# ఐ.టిని మించిన ఆయుధం లేదు

## సమాచారమంటే, అది అందరికీ తెలియాలి

ఆదిమ కాలం నుండి నేటి ఆధునిక కాలం వరకు సమాచారం అందడం అనేది ఏదో ఒక రూపంలో ఉంటూ వస్తోంది. ఏ విషయంలోనైనా విషయాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి కావలసింది సమాచారం. ఆదిమ సమాజాల్లో సమాచారాన్ని మౌఖిక పద్ధతుల ద్వారా చేసుకునేవారు. రానురాను సామాజిక, సాంకేతిక అభివృద్ధి క్రమంలో లిపి రూపంలో కాగితంపై రాయడం జరిగింది.

ప్రస్తుతం సమాచార రంగంలో సాంకేతికపరమైన అభివృద్ధి ఎంతగానో వృద్ధి చెందింది. కంప్యూటరు విధానం జీవిత రంగంలో ప్రవేశించి సాంకేతికపరమైన పరిజ్ఞానానికి దోహదమైంది. మానవుడు ఏ రంగంలో పురోభివృద్ధి చెందదలచినా, ఆ రంగానికి సంబంధించిన పూర్తి సమాచారం అతనికి లభించిన నాడే అతని ప్రగతికి తోడ్పడుతుంది. జీవశాస్త్రపరమైన సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి ఫలితంగా పశుపోషణ, కోళ్ళ పెంపకం, పంటల అభివృద్ధి, రకరకాల కూరగాయలు, పండ్లు, ధాన్యాలు పండించడానికి వీలైంది. వీటికి సంబంధించిన పూర్తి సమాచారం గ్రామీణాభివృద్ధికి అవసరం.

గ్రామంలోని వ్యక్తుల పేర్లు, వయస్సు, చిరునామా, వృత్తి, ఆదాయం, ఆస్తులు, అతనిపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల వివరాలు, మొదలైన సమాచారం తెలిసుంటే గ్రామస్థాయిలో అమలుపరిచే అభివృద్ధి కార్యక్రమాలు సమగ్రతను కలిగిఉంటాయి. సాధారణ ప్రజానీకానికి కమ్యూనికేషన్ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే వారు కూడా తమ వనరులని సక్రమంగా, సమర్థంగా వినియోగించుకోగలుగుతారు. కమ్యూనికేషన్ టెక్నాలజీ ఏరకమైనదైనా అందరినీ చేరుకోవడమే దాని లక్ష్యం. అందరినీ చేరడమనే దాని లక్ష్యంలో ఒక ప్రజాస్వామిక భావన ఉంది. ఇలాంటి టెక్నాలజీని ప్రజల పరం కాకుండా కొన్ని వర్గాలే దాన్ని వినియోగించుకోవడం వల్ల అభివృద్ధి

## పరిపాలనలో పారదర్శకత

అసౌష్టవంగా తయారౌతుంది. ప్రైవేటు రంగం ఐ.టి.ని ఉపయోగించుకోవడం మూలాన వ్యాపారం మారుమూలలకు చేరుతుంది. అదే ప్రభుత్వం వినియోగిస్తే పరిపాలన ప్రజలను చేరుతుంది. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. పరిపాలన ప్రజాపరమౌతుంది. ఐ.టి. వినియోగం వలన పరిపాలన ప్రజాపరం కావడం మాత్రమే కాకుండా రాజకీయ జోక్యం లేకుండా సక్రమమైన వ్యవస్థ నిర్మితమవుతుంది. చట్టాలలోని నిబంధనలు కూడా సక్రమంగా అమలు జరుగుతాయి. కమ్యూనికేషన్స్ పెరిగేకొద్దీ సంస్థలు, వ్యవస్థలు బలపడతాయనేది సాధారణమైన విషయం. అదే విధంగా రాకపోకల విషయంలో వచ్చిన మార్పులు మన ప్రగతికి దోహదం కల్గిస్తున్నాయి. దేశదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు పెరిగినందున మనం ఉత్పత్తులను అతి వేగంగా ఇతర ప్రాంతాలకు తరలించగల్గుతాం. ఆరోగ్య, వైద్య రక్షణల విషయంలో సాంకేతికాభివృద్ధి ఇతోధికంగా జరిగింది. వాటికి సంబంధించిన సమాచారాన్ని విరివిగా వినియోగించుకొని ప్రజల ఆరోగ్య, పారిశుద్ధ్యాలను పెంపొందించుకోవచ్చు. వివిధ విషయాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించుకొని దానిని అధ్యయనం చేసి అధికార వర్గం ప్రజాశ్రేయస్సుకు ఆ సమాచారాన్ని వినియోగించుకోవాలి.

సమాచార పారదర్శకత వలన పరిపాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. పారదర్శకత వలన మోసం, ఇబ్బందులు తప్పుతాయి. ప్రజాస్వామికత స్థాపించబడుతుంది. పరిపాలనలో పారదర్శకతని సాధించడానికి ఐ.టి.కి మించిన ఆయుధం లేదు. అడిగేవారు డిమాండు చేయనవసరం లేకుండా, ఇచ్చేవారు కష్టపడనవసరం లేకుండా అందరికీ అన్ని విషయాలు తెలిసే అవకాశం ఉండాలి. అప్పుడు అందరూ ఒళ్ళు దగ్గర పెట్టుకొని బుద్ధిగా ప్రవర్తిస్తారు.



ఊరి జనాభా వివరాలను జనన, మరణ వివరాలను సమగ్రంగా కంప్యూటర్‌లో ఎక్కిస్తున్నామనుకోండి, దాంతో ఆ ఊళ్ళో ఎంతమంది ఉన్నారో వెంటనే తెలిసిపోతుంది. అంటే జన గణన ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. ఒక వ్యక్తికి 18 సంవత్సరాల కాలం కాగానే అతడి పేరు ఓటరు లిస్టులోకి చేరిపోతుంది. ఒకవేళ మరణిస్తే, మరణం నమోదు చేస్తే ఆటోమేటిక్‌గా జనాభా లిస్టునుండి, ఓటరు లిస్టునుండి ఆ పేరు తొలగిపోతుంది. ఇవన్నీ ప్రోగ్రామింగ్ ద్వారా ఏకకాలంలో జరిగిపోతాయి. ఈ విధంగా డేటాలో కచ్చితత్వం, సమగ్రత ఉంటుంది.

రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయాలపై పలు రంగాలలో అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాల నుండి వాటికి సంబంధించిన సమాచారాన్ని రాజకీయంగాను, సామాజికంగాను ప్రజాస్వామ్య రీతుల్లో వినియోగించుకోవాలి. ప్రభుత్వం ఆర్థిక విధానాలను రూపొందించుకునే సందర్భంలో సాంకేతికపరమైన సమాచారాన్ని పలు ప్రాంతాల నుండి సేకరించి ప్రజాభివృద్ధికి దోహదకరమయ్యేటట్లు వినియోగించుకోవాలి. నేడు అంతర్జాతీయంగా పలు సంస్థలు వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అవసరమైన వారికి అందించడం జరుగుతోంది. ప్రజలలో చైతన్యాన్ని, కార్యశీలతను పెంపొందించడానికి వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం తోడ్పడుతుంది.

గతంలో మనదేశంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండేది. విద్యాసంస్థలు కూడా తక్కువగా ఉండేవి. స్త్రీలు మొత్తంమీద నిరక్షరాస్యులుగా ఉండేవారు. అయితే సమాచార ప్రభావం సమాజంపై పడి దేశంలోని అనేక రంగాల్లో, ప్రధానంగా విద్యారంగంలో ఎంతో మార్పు వచ్చింది. పురుషులతో పాటు, స్త్రీలు కూడా విద్యావంతులై పలు రంగాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. ఈ విధంగా ప్రజల మానసికతత్వంలో మార్పు తీసుకురావడానికి తోడ్పడింది సమాచార ప్రభావమనే చెప్పాలి.


ఇలాంటి టెక్నాలజీని ప్రజల పరం కాకుండా కొన్ని వర్గాలే దాన్ని వినియోగించుకోవడం వల్ల అభివృద్ధి అసాధ్యంగా తయారౌతుంది. ప్రైవేటు రంగం ఐ.టి.ని ఉపయోగించుకోవడం మూలాన వ్యాపారం మారుమూలలకు చేరుతుంది. అదే ప్రభుత్వం వినియోగిస్తే పరిపాలన ప్రజలను చేరుతుంది. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. పరిపాలన ప్రజాపరమౌతుంది. ఐ.టి. వినియోగం వలన పరిపాలన ప్రజాపరం కావడం మాత్రమే కాకుండా రాజకీయ జోక్యం లేకుండా సక్రమమైన వ్యవస్థ నిర్మితమవుతుంది. చట్టాలలోని నిబంధనలు కూడా సక్రమంగా అమలు జరుగుతాయి.

మానవ వనరులను అభివృద్ధి చేయడానికి ఆయా రంగాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి ప్రజలకందుబాటులో ఉంచాలి. తద్వారా మానవ వనరులను పెంపొందించడానికి ఆయా విషయాలకు సంబంధించిన సమాచారం ఉపయోగపడుతుంది.

## పంచాయతీరాజ్య సంస్థల బాధ్యతలు

పంచాయతీరాజ్య సంస్థలు పటిష్టమైన స్థానిక పాలనా సంస్థలుగా రూపొందడం గ్రామీణ ప్రజలకు ఆశాజనకం. జీవనరంగానికి అవసరమైన వివిధ అంశాలలో ఆయా విషయాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి దానిని ఉపయోగపరచడానికి గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు అందుబాటులో ఉండాలి.

వివిధ సంక్షేమ పథకాల అమలుకు అనేక సర్వేలు చేస్తుంటారు. దానికి చాలా డబ్బుని, శక్తిని వెచ్చిస్తున్నారు. జనాభా లెక్కలు, ఓటర్ల నమోదు-సవరణ, కుటుంబ ఆర్థిక పరిస్థితుల సర్వే, విద్యా విషయక సర్వే ఆరోగ్యానికి సంబంధించిన సర్వే, వ్యవసాయోత్పత్తుల సర్వే మొదలైన సర్వేలను వివిధ శాఖలు తమకు అవసరమైన సందర్భంలో చేస్తూ ఉంటాయి. దాంతో ఒక సమాచారానికి ఇంకొక సమాచారానికి పొంతన లేకుండా పోయింది. ఒకదానితో ఇంకొక దాన్ని లింకు చేయడం అసాధ్యమయిపోయింది. ఉదాహరణకు బలహీనవర్గాలకు అందించే రేషన్‌కార్డులు, గృహాలు వంటివాటిలో లబ్ధిదారులైన గృహ యజమానుల పేర్లతో ఇస్తుంటారు. ఇంకొకసారి ఇచ్చేటపుడు ఆ కుటుంబంలోని భార్య, పిల్లల పేర్ల మీద దరఖాస్తు చేసుకున్నారంటే వారి పేరు మీద గతంలో ఇవ్వలేదనే సమాచారం మీద మళ్ళీ అదే కుటుంబం వారు లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ప్రభుత్వ సబ్సిడీపై మరుగుదొడ్డి మంజూరి చేయించుకొని మరుగుదొడ్డిని నిర్మించలేదనుకొందాం. మళ్ళీ కొన్ని రోజులయిన తరువాత అదే కుటుంబం నుండి కొత్త కోడలి పేరు మీద మరుగుదొడ్డి కావాలని దరఖాస్తు వచ్చిందనుకుందాం. ఈ పేరుమీద గతంలో మంజూరు చేయలేదు కాబట్టి మరలా మంజూరు చేసే అవకాశం



ఉంది. వీటిని తప్పించడానికి మార్గం ఉందా?


ప్రభుత్వ చౌకధరల దుకాణంలో ఎప్పుడు చూసినా 'నోస్టాకు' బోర్డే ఉంటుంది. సరుకులు ఎవరికి ఇచ్చారో లెక్కలు దొరకవు. ప్రైవేటు దుకాణాలలో ఒక చిన్న వస్తువు పోకుండా నిరోధించగలుగుతాయి. లేదా పోయిన వస్తువుని గుర్తించగలుగుతాయి. సమాచార వ్యవస్థని బాగా ఉపయోగించుకొని ప్రైవేటు యాజమాన్యం తన పనితనాన్ని బాగా అభివృద్ధి చేసుకుంటుంది. సమాచారం మీద పట్టు సాధించింది. అపారమైన కంప్యూటర్ గణన శక్తితో అంకెలు, సంఖ్యల గణన లిప్త మాత్రంలో జరిగిపోతుంది. కంప్యూటర్ ద్వారా సంఖ్యల గణన మాత్రమే కాకుండా వివిధ ఇతర అస్థిత్వాల గుర్తింపు, వాటి మధ్య గల సంబంధాల నిర్ధారణ, మదింపు కూడా సాధ్యమవుతుంది. ఉదాహరణకు ఊరి జనాభా వివరాలను జనన, మరణ వివరాలను సమగ్రంగా కంప్యూటర్‌లో ఎక్కిస్తున్నామనుకోండి, దాంతో ఆ ఊళ్ళో ఎంతమంది ఉన్నారో వెంటనే తెలిసిపోతుంది. అంటే జన గణన ఆటోమేటిక్‌గా జరిగిపోతుంది. ఒక వ్యక్తికి 18 సంవత్సరాల కాలం కాగానే అతడి పేరు ఓటరు లిస్టులోకి చేరిపోతుంది. ఒకవేళ మరణిస్తే, మరణం నమోదు చేస్తే ఆటోమేటిక్‌గా జనాభా లిస్టునుండి, ఓటరు లిస్టునుండి ఆ పేరు తొలగిపోతుంది. ఇవన్నీ ప్రోగ్రామింగ్ ద్వారా ఏకకాలంలో జరిగిపోతాయి. ఈ విధంగా డేటాలో కచ్చితత్వం, సమగ్రత ఉంటుంది.

**వివిధ సంక్షేమ పథకాల అమలుకు అనేక సర్వేలు చేస్తుంటారు. దానికి చాలా డబ్బుని, శక్తిని వెచ్చిస్తున్నారు. జనాభా లెక్కలు, ఓటర్ల నమోదు-సవరణ, కుటుంబ ఆర్థిక పరిస్థితుల సర్వే, విద్యా విషయక సర్వే ఆరోగ్యానికి సంబంధించిన సర్వే, వ్యవసాయోత్పత్తుల సర్వే మొదలైన సర్వేలను వివిధ శాఖలు తమకు అవసరమైన సందర్భంలో చేస్తూ ఉంటాయి. దాంతో ఒక సమాచారానికి ఇంకొక సమాచారానికి పొంతన లేకుండా పోయింది. ఒకదానితో ఇంకొక దాన్ని లింకు చేయడం అసాధ్యమయిపోయింది.**

ప్రజా పరిపాలనా వ్యవస్థలలో నిర్ణయాలు తీసుకొనడంలో, కార్యక్రమాల నిర్వహణలో సమాచారం కీలక పాత్రపోషిస్తుంది. కొన్ని శాఖల కార్యక్రమాల్లో సమాచార వినియోగానికి ప్రాముఖ్యం ఎక్కువగా ఉటుంది. ఉదాహరణకు సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల గుర్తింపు వంటివి, వాళ్ళకుండే భూమి, ఆస్తుల వివరాలు, కుటుంబ సభ్యులు వంటివి నిర్వహించాలంటే బోలెడు రిజిష్టర్లు నిర్వహించాలి. దీనికి ఎక్కువ సమయం పడుతుంది. పొరపాట్లు జరగడానికి అవకాశం ఎక్కువ. అదే పరిపాలనలో కమ్యూనికేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ వాడటం వలన కింది లాభాలు ఉన్నాయి.

- కంప్యూటర్లని ఉపయోగించడం వలన సమాచారాన్ని, సంఖ్యలని, వేగంగా, ఖచ్చితంగా

మన ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో స్మార్ట్ కార్డులని, బయోమెట్రిక్స్ (వేలిముద్రల)ని ఉపయోగించడం ద్వారా వృద్ధాప్య పెన్షన్ల, వితంతు పెన్షన్ల పంపిణీని క్రమబద్ధం చేయాలని సంకల్పిస్తున్నాయి. ఇది శుభ పరిణామం. అర్హులయిన వారికి మాత్రమే అవి అందడానికి అవకాశం ఏర్పడుతుంది.



లెక్కించడం, ప్రాసెస్ చేయడం వీలవుతుంది. కంప్యూటర్ సహాయంతో వివిధ అస్థిత్వాల మధ్య సంబంధాల గణనం, వాటి మధ్య తార్కిక వ్యవహార ప్రక్రియలు కూడా సాధ్యమవుతాయి.

- కంప్యూటర్ల నెట్‌వర్క్‌ల ద్వారా ఒకేసారి అనేక చోట్లనుండి సమాచారాన్ని సంగ్రహించడం, నిల్వచేయడం, అలా నిల్వ చేయబడిన సమాచారాన్ని ఒకేసారి తక్షణం అన్ని చోట్లలో ప్రత్యక్షమయ్యేటట్లు ప్రసారం చేయడం వీలవుతుంది.
- బయటివారికి సమాచారాన్ని చూడగల అవకాశాన్ని మాత్రమే ఇచ్చి దాన్ని మార్చగలిగే అవకాశం లేకుండా ఉంచడం
- సమాచార సమగ్రత, ఖచ్చితత్వం, నిబంధనల సక్రమ అమలు
- పరిపాలనలో పారదర్శకత, ప్రజాస్వామికీకరణ, సమాచారం అందరికీ అందుబాటులో ఉంచడం
- వ్యవస్థల పనితనం, సామర్థ్యం, పనిచేసే వేగం పెరుగుదల తద్వారా మెరుగైన సేవలు అందించడం
- అధికార యంత్రాంగం చేతిలో ఉన్న నిర్ణయ విచక్షణ కుదింపు, తద్వారా అవినీతిని తగ్గించడం
- వివిధ ప్రభుత్వ శాఖల మధ్య శాఖాంతర సంయుక్త – సమన్వయ, ఏకాత్మక కార్యనిర్వహణ సాధ్యపడటం
- నిరంతర, సంపూర్ణ ఆడిట్ తప్పులని తేలికగా గుర్తించే అవకాశం

పైన తెలిపిన లాభాలను ఒక గ్రామ పంచాయతీలో ఏ విధంగా పొందవచ్చో ఉదాహరణలతో చూద్దాం. ఒక వ్యక్తికి ఆ ఊరి బ్యాంకులో ఖాతా తెరవాలంటే ఆ ఊరిలో తప్పనిసరిగా పౌరుడై ఉండాలని ఉంది అనుకుందాం. గ్రామపంచాయతీలో అందరి పౌర సమాచారంతో కూడిన ఒక డేటాబేస్ ఉందనుకుందాం. పంచాయతీలోని పౌరుల సమాచారాన్ని బ్యాంకువారు నెట్‌వర్క్ మీద యాక్సెస్ చేసి ఆ పేర్లలోంచి తప్ప వేరే వ్యక్తిని ఖాతాదారునిగా అంగీకరించని విధంగా కంప్యూటర్‌ని ప్రోగ్రాం చేయవచ్చు. మన ప్రభుత్వాలు ఇటీవలి కాలంలో స్మార్ట్ కార్డులని, బయోమెట్రిక్స్ (వేలిముద్రల)ని ఉపయోగించడం ద్వారా వృద్ధాప్య పెన్షన్ల, వితంతు పెన్షన్ల పంపిణీని క్రమబద్ధం చేయాలని సంకల్పిస్తున్నాయి. ఇది శుభ పరిణామం. అర్హులయిన వారికి మాత్రమే అవి అందడానికి అవకాశం ఏర్పడుతుంది.

గ్రామ పంచాయతీకి వచ్చే ఆదాయం, నిధులు, వనరులు, గ్రామాభివృద్ధి కొరకు అవి చేసే ఖర్చుల వివరాలను రిజిష్టర్లలో నమోదు చేస్తున్నారు. సంవత్సరాంతంలో ఆడిట్ వారు ఆ రికార్డులను తనిఖీ చేసి వెళుతుంటారు. ఆ ఆడిటర్ రిజిష్టర్లలోని సంఖ్యల్ని మాత్రమే సరిచూడగలడు. అంతవరకే అతని విధి, పరిమితి. ఆడిటర్ గ్రామం మొత్తం తిరిగి గ్రామపంచాయతీలో ఎన్ని దీపాలని పెట్టించింది, ఎన్ని మురికి కాలువల్ని శుభ్రం చేయించింది, నిర్మించింది మొదలైన పనులని తనిఖీ చేయడు. ఆ విషయం ఊళ్ళో వారికి మాత్రమే తెలుస్తుంది. గ్రామపంచాయతీ వసూలు చేసిన పన్నులని, ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులని, వివిధ విషయాలకి గ్రామపంచాయతీ వారు చేసిన ఖర్చుని రోజువారీగా నోటీస్ బోర్డుమీద కనబడేట్లు చేశామే అనుకోండి. అప్పుడు పరిపాలన ఎంతో చక్కగా ఉంటుంది. సంవత్సరాంతంలో ఒకసారి జరిగే ఆడిట్ కంటే రోజువారీగా ప్రజలకు కనబడే సమాచారం వలన బోగస్ ఖర్చులు, బిల్లులు పెట్టే అవకాశం తగ్గిపోతుంది. ప్రజలు గమనిస్తుంటారు. ఆ ఖర్చులు దేనికొరకు చేస్తున్నారో వెంటవెంటనే తెలుస్తుంది.



**మనకు ఈ సందర్భంలో ఒక అనుమానం వస్తుంది. ఇప్పుడు కూడా పంచాయతీవారు పౌరులు అడిగితే రికార్డులని చూపించాలనే సమాచార హక్కుచట్టం ఉంది కదా అని. సంవత్సరానికి రెండు సార్లు గ్రామసభ నిర్వహించాలనే రూల్ కూడా ఉంది కదా అని. కానీ గ్రామాల్లోని పౌరుల మధ్యనుండే సంబంధాల వలన అధికారంలో ఉన్న వ్యక్తిని ఖర్చుల వివరాలు అడగటమంటే అతని సమగ్రతని శంకించడమే. అధికారంలో ఉన్న వ్యక్తి వ్యతిరేకపు వర్గపువారు మాత్రమే సాధారణంగా ప్రజాధనం లెక్కలు అడుగుతుంటారు. మామూలు ఉదాసీనంగా ఉండే పౌరుడు వాటి జోలికెళ్ళడు. మనకెందుకొచ్చిన గొడవలే అనుకుంటాడు. అవసరమైతే ఐదేళ్ళ తర్వాత వీళ్ళను కాకుండా మంచివాళ్ళను ఎన్నుకుందాం అనుకుంటాడు. అధికారంలో ఉన్న వారిని లెక్కలడగడమంటే వారితో చిక్కులు, గొడవలు కొనితెచ్చుకోవడమే అవుతుంది. వారికి కంటకింపు కావడమే అది. కాబట్టి ఏదో ప్రత్యేక ప్రయోజనం, విరుద్ధ భావం, వ్యతిరేకత ఉన్న సందర్భాల్లో మాత్రమే సమాచారం గురించి ఆరా తీయడం జరుగుతుంది.**

ఇలా కాకుండా ఎవ్వరూ అడగకున్నా లెక్కలు బయటకు తెలిసే అవకాశం ఉందనుకోండి. అప్పుడు మామూలుగా, ఉదాసీనంగా ఉండే వ్యక్తి కూడా దాని పట్ల ఆసక్తి చూపిస్తాడు. ఉదాహరణకు గ్రామ పంచాయతీ కార్యదర్శి పొరపాటున గ్రామాభివృద్ధికి సంబంధించిన బడ్జెట్, ఎకౌంట్స్, బుక్స్, క్యాష్‌బుక్‌లను కార్యాలయం బయట మరిచిపోయి ఇంటికి వెళ్ళాడనుకోండి. అప్పుడు దానిని అందరూ చూడడానికి, లెక్కలు వేయడానికి సిద్ధమౌతారు. ఈ స్థాయి ఆసక్తి ఉన్న వారిలో ఎంతమంది ఆ రిజిష్టరును చూడటం చట్ట ప్రకారం తమ హక్కుగా డిమాండు చేస్తారో ఆలోచించండి. అంత క్రియాశీలత ఎంతమందికి ఉంటుందో ఆలోచించండి.

ఒక పరిపాలనా సమాచారాన్ని ఒకరు డిమాండు చేసి పొందడానికి, అది స్వచ్ఛందంగా నిర్నిమిత్తంగా, అందరికీ అన్ని వేళల్లో అందుబాటులో తెరచి ఉంచడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. డిమాండు చేసి అడిగే వారు సమాజంలో 1 శాతం ఉంటే అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆసక్తితో పరిశీలించేవారు 30 శాతమైనా ఉంటారు. ఎవరో ఒక్కరిద్దరే డిమాండు చేసి అడిగితే కక్ష గట్టి అడుగుతున్నారని ప్రత్యారోపణ చేసి తప్పించుకోవచ్చు కూడా.

డిమాండ్ చేయనవసరం లేకుండా నిత్యం సమాచారం, లెక్కలు బహిరంగంగా ఉండే పరిస్థితులు ఉన్నప్పుడు ప్రజలు చూస్తున్నారన్న స్పృహతో జాగ్రత్తగా మెదులుతారు. అలా కాకుండా సంవత్సరానికి ఒక్కసారో రెండు సార్లో ఎవరో బయటివారు లెక్కలు మాత్రమే చూసి వెళితే ప్రయోజనం ఉండదు. ఆ సమయానికి ఏదో ఒక లెక్కరాసి చూపించవచ్చు. పెట్టిన ఖర్చుకి అన్ని రోజుల తర్వాత సాక్ష్యం మాత్రం నిర్దిష్టంగా ఏముంటుంది. ఫలానా నెలలో 100 పని దినాలతో కూలీలతో మురికి కాలువలు శుభ్రం చేయించాను, ఓ 200 కరెంటు బల్బులు

**సమాచార పారదర్శకత వలన పరిపాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. పారదర్శకత వలన మోసం, ఇబ్బందులు తప్పుతాయి. ప్రజాస్వామికత స్థాపించబడుతుంది. పరిపాలనలో పారదర్శకతని సాధించడానికి ఐ.టి.కి మించిన ఆయుధం లేదు. అడిగేవారు డిమాండు చేయనవసరం లేకుండా, ఇచ్చేవారు కష్టపడనవసరం లేకుండా అందరికీ అన్ని విషయాలు తెలిసే అవకాశం ఉండాలి.**

**వ్యవహారం అది జరుగుతున్నపుడే కంప్యూటర్లలో నమోదు కావాలి. అపుడే ఆ సమాచారం తాజాగా ఉంటుంది. దీనినే కంప్యూటర్ ద్వారా ఒక వ్యవహారాన్ని ఆన్‌లైన్ చేయడం అంటాం. అలా కాకుండా సమాచారాన్ని, వ్యవహారాల్ని కాగితాలపై, రిజిష్టర్లలో రాసి, తర్వాత తీరికగా ఉన్నప్పుడు ఎంతో కొంత సమాచారాన్ని వెబ్‌సైట్‌లో ఉంచితే ప్రయోజనం ఉండదు. పదిరోజులకొకసారో, నెలరోజులకొకసారో వెబ్‌సైట్లలోని సమాచారాన్ని అప్పుడప్పుడు అప్‌డేట్ చేయడం వలన కూడా ప్రయోజనం ఉండదు. పైగా ఒకే పనిని రెండు సార్లు చేయడమవుతుంది. శ్రమ వృథా అవుతుంది.**

కొన్నాను, ఓ ఐదు బ్లీచింగ్ పౌడర్ కొన్నానని చూపిస్తే ఎవరికి లెక్క తెలుస్తుంది. లెక్కల్లో చూపించినంత కాకున్నా ఎంతో కొంత ఎలాగూ చేసి ఉంటారు కాబట్టి ఎవరైనా అడిగినా తేలికగా వాదించి నోరు మూయించవచ్చు.

అలా కాకుండా ఈ రోజు 20 మంది కూలీలని పనికి తీసుకున్నాం, వారికి ఇంత చెల్లించామని ఆ రోజు సాయంత్రమే బహిరంగపరచినట్లయితే ఎవరైనా వెంటనే విషయ నిర్ధారణ చేసుకోవచ్చు. ఈ విషయాన్ని సంవత్సరం తర్వాత గణించడం సాధ్యమౌతుందా?

సమాచార హక్కు చట్టం వచ్చింది. దాని ద్వారా సమాచారాన్ని డిమాండు చేసే అధికారం ప్రజలకు వచ్చింది. ఇదివరకటి కన్నా ఇది చాలా మెరుగైన విషయం, కానీ, ఆ డిమాండు మాత్రం ఎందుకు చేయాలి. స్వచ్ఛందంగా ఓపెన్‌గా పెట్టవచ్చు కదా! రిజిష్టర్లని, కాగితాలనైతే అలా తెరచి ఎలాగూ పెట్టలేం. వాటిని తెరిచిపెడితే చింపేస్తారు, పాడైపోతాయి. డిజిటల్ రూపంలో ఉన్న సమాచారాన్ని భద్రంగా ఉంచుతూనే అలా ఓపెన్‌గా పెట్టవచ్చు.

మామూలు పౌరుడు ఆఫీసుకెళ్ళి సమాచారాన్ని డిమాండు చేయడమంటే అక్కడి అధికారుల కన్నెర్రకు గురికావడమే. అలా కాకుండా ఓపెన్‌గా ఉన్న వెబ్‌సైట్ ద్వారా సమాచారాన్ని చూడగలిగే అవకాశం ఉంటే బాగుంటుంది. అలా ఏరకమైన సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పెట్టారు, ఆ వెబ్‌సైట్ అడ్రస్ ఏమిటనే సమాచారాన్ని నోటీస్‌బోర్డుపై ఉంచాలని సమాచార హక్కుచట్టంలో ఆదేశించి ఉంది. కానీ అది జరగదు. ఆ కార్యాలయపు ఆ వ్యవహార నమోదుకు ప్రాథమికంగా నెట్‌వర్క్‌డ్ కంప్యూటర్లని ఉపయోగించినపుడు మాత్రమే అలా ఓపెన్‌గా ఉంచడానికి అవకాశం ఉంది. పూర్తి పారదర్శకత సాధ్యమవుతుంది. అంటే వ్యవహారం అది జరుగుతున్నపుడే కంప్యూటర్లలో నమోదు కావాలి. అపుడే ఆ సమాచారం తాజాగా ఉంటుంది. దీనినే కంప్యూటర్ ద్వారా ఒక వ్యవహారాన్ని ఆన్‌లైన్ చేయడం అంటాం. అలా కాకుండా సమాచారాన్ని, వ్యవహారాల్ని కాగితాలపై, రిజిష్టర్లలో రాసి, తర్వాత తీరికగా ఉన్నప్పుడు ఎంతో కొంత సమాచారాన్ని వెబ్‌సైట్‌లో ఉంచితే ప్రయోజనం ఉండదు. పదిరోజులకొకసారో, నెలరోజులకొకసారో వెబ్‌సైట్లలోని సమాచారాన్ని అప్పుడప్పుడు అప్‌డేట్ చేయడం వలన కూడా ప్రయోజనం ఉండదు. పైగా ఒకే పనిని రెండు సార్లు చేయడమవుతుంది. శ్రమ వృథా అవుతుంది.

సమాచార పారదర్శకత వలన పరిపాలనలో జవాబుదారీతనం పెరుగుతుంది. పారదర్శకత వలన మోసం, ఇబ్బందులు తప్పుతాయి. ప్రజాస్వామికత స్థాపించబడుతుంది. పరిపాలనలో పారదర్శకతని సాధించడానికి ఐ.టి.కి మించిన ఆయుధం లేదు. అడిగేవారు డిమాండు చేయనవసరం లేకుండా, ఇచ్చేవారు కష్టపడనవసరం లేకుండా అందరికీ అన్ని విషయాలు తెలిసే అవకాశం ఉండాలి. అప్పుడు అందరూ ఒళ్ళు దగ్గర పెట్టుకొని బుద్ధిగా ప్రవర్తిస్తారు.

పంచాయతీరాజ్య సంస్థలు పటిష్టమైన స్థానిక పాలనా సంస్థలుగా రూపొందడం గ్రామీణ ప్రజలకు ఆశాజనకం. జీవనరంగానికి అవసరమైన వివిధ అంశాలలో ఆయా విషయాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి దానిని ఉపయోగపరచడానికి గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు అందుబాటులో ఉంచాలి. పంచాయతీరాజ్య చట్టంలోని అనుసూచికలలో వివిధ అంచెలకు అప్పగించిన అధికారాలు, వారు నిర్వహించాల్సిన స్థాయి విషయాలతో అనేకింటికి పూర్తిస్థాయి సమాచారం నేడు జిల్లా స్థాయిలో లభించడం లేదు. కనుక ప్రధానంగా జిల్లా స్థాయిలో ఇందుకు సంబంధించిన సంస్థను నెలకొల్పి సమాచారాన్ని సేకరించి భద్రపరచాల్సిన అవసరం ఉంది. పంచాయతీరాజ్య సంస్థలు స్వశక్తితో సంపూర్ణాభివృద్ధి చెందడానికి ఈ ప్రక్రియ తోడ్పడుతుంది. గ్రామాలలో అక్కడ ఉన్న భూ స్వభావానికి, లభించే నీటి వనరులను బట్టి ఏయే పంటలు ఆ వాతావరణంలో పెరుగుతాయనేటటువంటి సమాచారం గ్రామ వాసులకు అందుబాటులో ఉంచిన నాడే వారి శ్రమకు ఫలితం దక్కుతుంది. దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం గ్రామ జీవితాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి పంచాయతీరాజ్య సంస్థలు కృషి చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులకు వ్యవసాయదారులు సరసమైన ధరలు పొందడానికి వీలుగా వివిధ మార్కెట్లలో ఉన్న ధరలను సేకరించి వారికి అందించాలి. మార్కెట్టులో ఏయే ఎరువులు, విత్తనాలు లభ్యమవుతున్నాయో వాటిని గురించి సమాచారం రైతులకు అందుబాటులో ఉంచితే వారు వ్యర్థంగా ప్రతి మార్కెట్టుకు పోనవసరం లేదు.

కనుక పంచాయతీరాజ్య సంస్థలు గ్రామ ప్రజలకు వివిదాంశాలపై సమాచారాన్ని అందజేసినట్లయితే, వారు వ్యవసాయ ఉత్పత్తులను పెంచగలుగుతారు. గ్రామీణ పరిశ్రమలను ప్రయోజనకరంగా ఉండేటట్లు చూస్తారు. ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలో పడతారు. జనాభా పెరుగుదలను అరికట్టడానికి చిన్న కుటుంబాలను అనుసరిస్తారు. సమాచారం ప్రజల ఆలోచనా రీతుల్లో తీవ్ర పరిణామాన్ని తీసుకువచ్చి వారిని అభివృద్ధి పథంలో నడపడానికి తోడ్పడుతుందని చెప్పడం అతిశయోక్తికాదు.

**– జి. సురేఖ**



# చిన్న క్షేత్రాలకు కాసుల వర్షం

## బయో ఇంటెన్సివ్ గార్డెనింగ్

**ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలకు సవాలక్ష కారణాలు కనిపిస్తుంటాయి మనకి. నిత్యమూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న ఇంధన ధరలు, తగ్గిపోతున్న దిగుబడులు ఇలా ఎన్నో...**

**కొన్ని ప్రాంతాల్లో రైతులు తినుబండారాలను పండించడం మానివేసి, సామాజిక అడవులను, జీవ ఇంధనాన్నిచ్చే చెట్ల పెంపకానికి అలవాటు పడిపోవడంతో కూరగాయల కొరత ముందు ముందు మరింత జటిలంగా మారే ప్రమాదం కూడా లేకపోలేదు.**

వానకు గాలి తోడైనట్లు ఈ సంక్షోభానికి ఇటీవలి పరిణామం మరొకటి తోడైంది. అదే దిగువ, మధ్య తరగతి ఆదాయ వర్గాలలో చైతన్యం పెరిగి కూరగాయల వినియోగం మరింత పెరిగింది. కానీ అదే నిష్పత్తిలో ఉత్పత్తి పెరగకపోవడం ఆర్థిక నిపుణులను కలవరపరుస్తోంది.







2015 నాటికి బియ్యం ధరలు 75 శాతం, గోధుమ ధర 120 శాతం పెరిగే ప్రమాదమున్నందున పేదవారి ఆదాయంలో 80 శాతం తిండికే ఖర్చు చేయాల్సిన అవసరం రావచ్చని ప్రపంచ ఆహార సంస్థ హెచ్చరిస్తోంది. ఈ మహాముప్పును ఎదుర్కోటానికి తక్కువ ఖర్చుతో 7, 8 రెట్ల అధిక దిగుబడినిచ్చే కూరగాయల పెంపకమొక్కటే మార్గమని 'బయో -ఇంటెన్సివ్ గార్డెనింగ్' గురు జాన్ జీవన్స్ అంటున్నారు. ఈ శాస్త్రీయ విధానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఒక ఉద్యమంగా చేపట్టినప్పుడే ఆహార కొరతను కొంతవరకు ఎదుర్కొనడం సాధ్యమని ఆయన అంటున్నారు.

## శాస్త్రీయ ఆధారాలపై రూపొందిన గణాంకాలు

జీవన్స్ కనుగొన్న గార్డెనింగ్ విధానం ఎన్నో ఏళ్ళ శాస్త్రీయ పరిశోధనల ఆధారంగా రూపొందించబడినది. సాంప్రదాయక పద్ధతిలో చేసే వ్యవసాయం లేదా కూరగాయల పెంపకం వల్ల 7 నుంచి 80 రెట్ల వేగంగా భూసారం నష్టపోతూ ఉంటాం. కానీ బయో ఇంటెన్సివ్ పద్ధతిలో కూరగాయల పెంపకాన్ని చేపడితే 60 రెట్ల వేగంగా భూసారం పెరగడమే కాకుండా ప్రకృతి వనరులను రక్షించడంతో పాటు అధిక దిగుబడులను సాధించవచ్చని జీవన్స్ శాస్త్రీయంగా నిరూపించి చూపారు.

జీవన్స్ అనుసరించేది ప్రాథమికంగా 'మినీ ఫార్మింగ్' విధానం. అంటే కొద్ది విస్తీర్ణం నేలలో మేలురకమైన భూసార పద్ధతులను అనుసరించి అధిక దిగుబడి సాధించడం అన్నమాట. ఈ విధానం చైనా, లాటిన్, అమెరికా వంటి దేశాలకు కొత్తేమీ కాదు. దాదాపు 4000 సంవత్సరాల కిందటే ఈ విధానాన్ని అనుసరించేవారట. ఒక మనిషికి ఏడాదికి సరిపోను తినుబండారాలను పండించాలంటే, సాంప్రదాయక పద్ధతిలో పండిస్తే 22 వేల నుంచి 42 వేల చదరపు అడుగుల విస్తీర్ణం నేల కావాల్సి ఉంటుంది. అదే చైనీస్ పద్ధతిలోనైతే 5 వేల నుంచి 7,200 చదరపు అడుగుల విస్తీర్ణం కావాల్సి ఉంటుంది. జీవన్స్ బయో ఇంటెన్సివ్ పద్ధతిలో కేవలం 3,403 చదరపు అడుగుల నేల సరి పోతుంది. ఈ పద్ధతి ద్వారా సాగుచేస్తే, 99 శాతం తక్కువ శారీరక, యాంత్రిక (ట్రాక్టర్లు/మోటార్లు మొదలైవి) శక్తి వినియోగమవుతుంది. అలాగే 66 నుంచి



88 శాతం తక్కువ నీరు, 50 నుంచి 100 శాతం తక్కువ కృత్రిమ ఎరువుల వినియోగంతో 2 నుంచి 6 రెట్ల అధిక దిగుబడిని పొందవచ్చని శాస్త్రీయంగా రుజువైంది.

భూమి మీద మనుషులు 80 శాతం నీటిని వ్యవసాయానికి వినియోగిస్తారు. సాంప్రదాయక వ్యవసాయదారులు ఈ నీటిని పొదుపు చేయటానికి ఏ మాత్రం ప్రయత్నించరు. కాబట్టి ఎన్నో దేశాల్లో వ్యవసాయానికి చుక్కనీరు దొరకటమే గగనమైపోయి, వ్యవసాయం మానుకొన్న సందర్భాలు ఎన్నో. బయో ఇంటెన్సివ్ పద్ధతిలో పంటలు పండిస్తే 3-8 వ వంతు నీరే వినియోగమవుతుంది కాబట్టి నీటి వనరులను మరిన్ని ఏళ్లు కాపాడుకోవచ్చు కూడా.

## ఎనిమిది సూత్రాలు

జీవన్స్ అమలు చేసే పద్ధతిలో 8 సూత్రాలను ఖచ్చితంగా అమలు చేస్తే, తాను పేర్కొన్న ఫలితాలను సాధించడం ఏ మాత్రం కష్టం కాదని ఆయన భరోసా ఇస్తున్నారు. ఆ సూత్రాలేమిటో ఇప్పుడు పరిశీలిద్దాం.

### *1. నేలను సిద్ధం చేయడం*

కూరగాయలను పండించేందుకు ముందుగా నేలను రెండు అడుగుల లోతు



తవ్వాలి. మొదట ఒక అడుగు తవ్వి మట్టిని ఒకవైపు పోయాలి. ఎందుకంటే, భూమి పై పొరలో ఉన్న మట్టి చాలా సారవంతమైంది, మొక్కలకు కావలసిన పోషక విలువలు ఎన్నో అందులో ఉంటాయి. ఆ తరువాత మరో అడుగు లోతు తవ్వి మరో వైపు పోయాలి. ఈ విధంగా రెండు అడుగుల లోతు తవ్వడం తప్పనిసరి. దీనివల్ల నేల గుల్లబారి నేలలోకి గాలి ప్రవేశిస్తుంది. వేళ్లు లోతుగా దిగుతాయి. సాంప్రదాయక పద్ధతిలో ఈ తొలిదశ మనకు కన్పించదు. కష్టమైనా, ఒక్కసారే కాబట్టి విధిగా నేలను రెండు అడుగులు తవ్వాల్సిందేనంటారు జీవన్స్



### *2. సేంద్రియ ఎరువు (కంపోస్ట్)*

మన పేడ దిబ్బల్లో మురిగిన ఎరువు (కంపోస్ట్) ఒక చెంచాడు తీసుకొని శాస్త్రీయ పద్ధతుల్లో విశ్లేషిస్తే కొన్ని వందల కోట్ల జీవాణువులు (మైక్రోబ్స్) ఉంటాయట. అవే మన మొక్కలకు ప్రాణాధారం. ఈ జీవాణువులే నేలను సారవంతం చేస్తాయి. రసాయనిక ఎరువుల కన్నా ఎన్నో రెట్ల మేలును ఇవి కల ుగజేస్తాయి. ఎండుటాకుల వంటి వృక్షజాతి సంబంధ ఎరువులు నేలను త్వరగా సారవంతం చేస్తాయి.

### *3. ఎడం అనవసరం*

మొక్కలకు బాగా గాలి, ఎండ తగలాలని మన రైతులు చాలామంది అనుకొంటుంటారు. కానీ ఇది చాలా తప్పు పద్ధతని జీవన్స్ తన పరిశోధనలో కనుగొన్నాడు. మొక్కల మధ్య ఏ మాత్రం ఎడం లేకుండా దగ్గరదగ్గరగా నాటితే, అవి పెరిగాక, ఆకుల నీడలో నేల ఎపుడూ తేమగా ఉంచడమే కాకుండా, కలుపు మొక్కలు మొలవకుండా దోహదం చేస్తుంది. నేల తేమగా ఉంటే సూక్ష్మ జీవాణువులు పెరిగి నేల సారాన్ని కాపాడతాయి. మొక్కల దిగువన తేమగా ఉంటే కార్బన్ డై ఆక్సైడ్ చేరి కిరణజన్య సంయోగ క్రియకు సహాయ పడుతుంది.



## *4. అంతర జాతుల ఎంపిక*

కొన్ని మొక్కలు కొన్ని జాతుల సరసన చాలా హాయిగా పెరుగుతాయి. ఉదాహరణకు బిబ్ లెట్యూస్ అనే ఆకుకూర మన పాలకూరతో కలిపి నాటితే వాటి పెరుగుదల అద్వితీయంగా ఉంటుంది. నాలుగు లెట్యూస్ మొక్కల తరువాత ఒక పాలకూర మొక్క ఉంటే, వాటి సహజీవనం చాలా ఆరోగ్యవంతంగా ఉంటుంది. అలాగే బఠాణీ మొక్కలను ఉల్లిమొక్కల మధ్య పెంచకూడదట. మొక్కలను ప్రతిసారీ మార్చి, పరిశీలన ద్వారా ఏ రెండు జాతులు అంతర మొక్కలుగా ఆరోగ్యవంతమైన సహజీవనం చేస్తాయో రైతులే తమ అనుభవం ద్వారా గ్రహించి, పెంచితే సత్ఫలితాలు తప్పక వస్తాయని జీవన్స్ భరోసా ఇస్తున్నారు.

వివిధ దేశాల రైతుల అనుభవాలనుంచి తెలిసిన కొన్ని విషయాలు ఏమిటంటే - మొక్కజొన్న తోటలో క్యుకంబర్ (పొడుగుదోస) పాదులు బాగా పెరుగుతాయట. వేగంగా పెరిగే ముల్లంగికి నెమ్మదిగా పెరిగే క్యారట్స్‌తో సహజీవనాన్ని ఇష్టపడుతుందట. గ్రీన్‌బీన్స్ స్ట్రాబెర్రీలను ప్రేమిస్తాయట.

## *5. కార్బన్ ఫార్మింగ్*

మొక్కలకు కావాల్సిన సేంద్రియ ఎరువును తయారు చేసే పద్ధతినే జీవన్



కార్బన్ ఫార్మింగ్ అని అంటారు. సేంద్రియ ఎరువులు తయారు చేయడానికి మొదట ఓ గజం వెడల్పు, ఓ గజం పొడవు, మరో గజం లోతు ఉన్న గోతిని తీసి అందులో కాపు పూర్తయ్యాక పీకిన మొక్కలను చెట్ల కొమ్మలను ఒక వరస వేయాలి. దానిపై ఎండుగడ్డి, ఎండు ఆకులు, కిచెన్‌వేస్ట్ వంటి వాటిని మరో వరస వేయాలి. ఈ రెండు వరుసలను నీటితో తడుపుతూ రెండు రోజులయ్యాక ఆపై మట్టి వరసను వేయాలి. క్రమం తప్పకుండా నీరు పెడుతూ ఉంటే, నెల రోజుల్లో సేంద్రియ ఎరువు రెడీ. ఇది రెండు నుంచి ఆరు నెలల పాటు నిలువ ఉంటుంది. మొక్కజొన్న, చిరుధాన్యాలు, ఓట్స్ వంటి పంటలు వేస్తే, తిండికి సరిపోను ధాన్యమే కాకుండా, సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు కావల్సిన ఎండుగడ్డి లభ్యమవుతుంది.

## *6. కెలోరీ ఫార్మింగ్*

మొదట గార్డెనింగ్‌ను ప్లాన్ చేసేటప్పుడు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ కెలోరీల శక్తినిచ్చే పంటలు పండించాలి. దానికోసం, జీవన్స్ ఒక ఫార్ములాను తయారుచేశాడు. ఒక నిర్ణీత విస్తీర్ణంలో 60 శాతం చిరుధాన్యాలు, 30 శాతం దుంపలు, 10 శాతం ఇతర కూరగాయలు (నేలకు, మనుషులకు బలవర్ధక ఆహారాన్నిస్తాయి) వేయవచ్చు.



ఒక్కో మనిషికి 4000 చ॥అ॥ విస్తీర్ణం నేల (ఎకరంలో పదో వంతుకు సమానం)లో పైన పేర్కొన్న విధంగా పండిస్తే, అతనికి కావలసిన శక్తిని (కెలోరీలలో కొలుస్తారు) అందించ వీలవుతుంది.

## *7. బాహ్య ఫలదీకరణ విత్తనాలు*

బయో-ఇంటెన్సివ్ గార్డెనింగ్‌లో ప్రత్యేకమైన విత్తనాలు అవసరం లేదంటాడు జీవన్స్. ఆరుబయలు నేలలపై పండిన ఏ పంట విత్తనాలనైనా వాడుకోవచ్చని ఆయన అంటాడు. దీనివల్ల జీవావరణానికి హాని ఏమీ జరగదు కూడా.

## *8. సంఘటిత పద్ధతి*

బయో-ఇంటెన్సివ్ గార్డెనింగ్‌లో ప్రధాన సూత్రం ఇది. పైన పేర్కొన్న 8 సూత్రాలను తూ.చ. తప్పక అనుసరిస్తేనే ఆశించిన ఫలితాలు వస్తాయి. మొక్కలు పెంచే బెడ్స్ పూర్తిగా సేంద్రియ ఎరువును పునరుత్పత్తి చేసుకోగలిగిన నాటి నుంచి వాటి ఫలాలు అందుతాయి మనకు.

జాన్ జీవన్స్ సూచించిన ఈ పద్ధతిని ప్రపంచంలోని అనేక దేశాలలో అమలు చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నకమతాలు అధిక శాతం ఉన్న మనదేశంలో జీవన్స్ విధానం వల్ల లక్షలాది మంది చిన్న రైతులు తప్పక లాభపడతారు.

పట్టణాలకు, నగరాలకు దగ్గరగా ఉన్న గ్రామీణ రైతాంగానికి నిత్యమూ ఈ విధానం కాసుల పంటను పండిస్తుంది. గొట్టపుబావులు, ఊటబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు కరంట్ కోత అనో, పాతాళానికి చేరుతున్న వాటర్ టేబుల్ వల్ల ఆరుగాలం నాటికి పంటలు చేతికి రాక ఈసురోమంటున్న వారికి జీవన్స్ పద్ధతి కామధేనువు లాంటిదనడంలో సందేహం లేదు.

*- కె.యస్. రెడ్డి*



# రండి! మన గ్రామాలను 'నిర్మల' గ్రామాలుగా మారుద్దాం!!

## సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం - ఆంధ్రప్రదేశ్‌లో అమలు తీరుతెన్నులు

సంపూర్ణ పారిశుద్ధ్యం మంచి నాగరికతకు సూచన. ఏ రోజైతే భారతదేశంలోని ప్రజలంతా వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగించు కొనగల్గుతారో ఆ రోజే దేశం సమున్నతమైన ప్రగతిని సాధించినట్లు అవుతుందని స్వతంత్ర్య భారత తొలి ప్రధాని పండిత జవహర్‌లాల్ అభిప్రాయం. కానీ స్వాతంత్ర్యం సిద్ధించి ఆరు దశాబ్దాలు గడిచినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పరిస్థితులు ఆశించిన రీతిలో మెరుగుపడలేదు. ఆరోగ్యానికి, పారిశుద్ధ్యానికి విడదీయరాని సంబంధం ఉంటుంది. ఏదేని దేశం ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలంటే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించాలి. సురక్షితమైన తాగునీరు అందరికీ అందుబాటులో ఉండాలి. తరచుగా అనారోగ్యంతో బాధపడే ప్రజలు తమ దైనందిన జీవనోపాధిని కోల్పోవటమే కాక ఆసుపత్రుల పాలయ్యి, రుణగ్రస్తులుగా మారి పేదరిక విషవలయంలో చిక్కుకుంటున్నారన్న విషయం పలు పరిశోధనల వల్ల మనకు తెలుస్తోంది. దేశంలో మానవ అభివృద్ధి ప్రగతిని, జీవన ప్రమాణాల స్థాయిని నిర్ధారించటానికి పారిశుద్ధ్యాన్ని ఒక ముఖ్య సూచికగా నేడు పరిగణిస్తున్నారు.



### పారిశుద్ధ్య సాధనలో ప్రస్తుతం మనం ఎక్కడ

పారిశుద్ధ్యమంటే కేవలం వ్యక్తిగత పారిశుద్ధ్యమే కాక, పరిసరాల



పారిశుద్ధ్యాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలి అన్న భావనను ప్రాచుర్యంలోనికి తీసుకొనిరావటానికి విశేషమైన కృషిని ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ప్రపంచ వ్యాప్తంగా చేపట్టాయి. ఈ కృషి ఫలితంగా 1981లో దేశవ్యాప్తంగా కేవలం 1 శాతం కుటుంబాలకు మాత్రమే పరిమితమయిన మరుగుదొడ్డి సదుపాయం 2007 నాటికి 45 శాతానికి చేరుకుంది. అంతేగాక 2008 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ పారిశద్ధ్య సంవత్సరంగా కూడా ప్రకటించడం జరిగింది. 2007లో వెలువడిన జాతీయ కుటుంబ సర్వేక్షణ 3 ప్రకారం దేశవ్యాప్తంగా కేవలం 44.5 శాతం కుటుంబాలకు మాత్రమే మరుగుదొడ్డి సదుపాయం ఉన్నది. అదే మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో కేవకలం 26.9 శాతం కుటుంబాలకు, పట్టణ ప్రాంతాలలో 75.5 శాతం కుటుంబాలకు మాత్రమే మరుగుదొడ్డి సౌకర్యం ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండు కలిపినా రాష్ట్రంలో మరుగుదొడ్లు కల్గిన కుటుంబాలు నూటికి 42 మాత్రమే. ఎక్కువగా గ్రామీణులు, మురికివాడలలో నివసించే పట్టణవాసులు పారిశుద్ధ్యం పట్ల అవగాహనా లేమితో ప్రవర్తించటం వల్ల అంటే బహిరంగ మలవిసర్జన వల్ల, కలుషిత నీరు సేవించటం తదితర కారణాల వల్ల తరచుగా అనారోగ్యాల పాలయ్యి ఆర్థికంగా చితికిపోతున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక (2004) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 1.8 మిలియన్ మంది డయేరియాతో మరణిస్తున్నారు. వీరిలో 90 శాతం మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలే ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విధమైన డయేరియా మరణాలలో 32 శాతం మరణాలను పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపర్చటం ద్వారాను, 45 శాతం మరణాలను పారిశుద్ధ్య విద్య ద్వారా అంటే చేతులు శుభ్రంగా ఉంచుకోవటం వంటి తదితర అలవాట్ల ద్వారా నివారించవచ్చు అన్న సంగతి ఈ పరిశోధనాత్మక నివేదిక ద్వారా తెలుస్తోంది. 2008లో యునైటెడ్ నేషన్స్ వాటర్ సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల మరణాలకు కారణమైన వ్యాధులలో డయేరియానే రెండవ అత్యంత ప్రమాదకరమైన వ్యాధిగా పేర్కొనటం జరిగింది. అంతేకాక ఈ మరణాలలో 88 శాతం మరణాలు అపారిశుద్ధ్య పరిస్థితుల వల్ల, ప్రజల వ్యక్తిగత పారిశుద్ధ్య అలవాట్ల వల్ల, కలుషితమైన త్రాగునీరు వినియోగం వల్ల సంభవిస్తున్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

## సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారం ఎందుకు?

మెరుగైన పారిశుద్ధ్య వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలలో నాణ్యతను పెంపొందించడానికి 1986లో కేంద్రీయ గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని (సి.ఆర్.ఎస్.పి.), ప్రవేశపెట్టిన కేంద్రప్రభుత్వం 13 సం.ల పాటు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకోవటానికి సబ్సిడీలను అందజేసింది. ఐతే ఈ కార్యక్రమం కేవలం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికే పెద్దపీట వేసి పరిసరాల పారిశుద్ధ్యంపై



కేంద్రాలకు మరుగుదొడ్డి సౌకర్యం కలుగజేయటమే గాక వీటికి త్రాగునీటి సౌకర్యం కలుగచేయవచ్చు. ప్రస్తుతం ఈ కార్యక్రమం 578 గ్రామీణ జిల్లాలలో అమలౌతోంది. ఈ ఉద్యమం ద్వారా 2012 సం. నాటికి దేశవ్యాప్తంగా సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించాలనేది ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం. సి.ఆర్.ఎస్.పి. వలె కాక సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమం క్రింద నిధులను అవసరాల ప్రాతిపదికన కేటాయించటం, సమాచార ప్రచార విద్య కొరకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం అందచేసే సబ్సిడీకి తోడు, రాష్ట్ర ప్రభుత్వ వాటా, లబ్దిదారుని వాటాలు కూడా జతచేయటం వల్ల పూర్తి స్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి అనుకూలత ఏర్పడి సంపూర్ణ పారిశుద్ధ్య లక్ష్యసాధన సులువుగా వీలవుతుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ రూ. 2750/- లు లభిస్తుండగా, లబ్దిదారుని వాటాగా రూ. 300/- జత చేసుకొని మొత్తం రూ. 3050/-లతో మరుగుదొడ్డి నిర్మించుకోవటానికి ఈ పథకం క్రింద అవకాశం ఉన్నది. ఈ యూనిట్ ధర దేశంలోని ఇతర రాష్ట్రాలలో కన్నా మన రాష్ట్రంలో అధికంగా ఉన్నది. సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమాన్ని రాష్ట్రంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ పర్యవేక్షణలో రాష్ట్ర నీరు-పారిశుద్ధ్య మిషను నిర్వహిస్తుంది. ఈ మిషను లక్ష్యాలను గ్రామస్థాయి వరకు అమలుపరచటానికి జిల్లా స్థాయిలో జిల్లా పారిశుద్ధ్య మిషను, మండల స్థాయిలో మండల పారిశుద్ధ్య మిషను, గ్రామ స్థాయిలో గ్రామ పారిశుద్ధ్య కమిటీలను ఏర్పరచటం జరిగింది.

దృష్టిసారించక పోవటం వల్ల, అవసరాల ప్రాతిపదికగా కాక నిర్దేశిత లక్ష్యాలకు మాత్రమే పరిమితమైపోవటం వల్ల, మరుగుదొడ్డి యూనిట్ నిర్మాణపు వెలలో తక్కువ మొత్తంలో సబ్సిడీ అందచేయటం, ప్రజలను చైతన్య పరచటం తదితర కారణాల వలన, క్షేత్ర స్థాయిలోని డిమాండుకు అనుగుణంగా నిధులను సమకూర్చ లేకపోవటం వల్ల అనుకున్న రీతిలో ఫలితాలను సాధించలేకపోయింది.

ఈ లోటును పూరిస్తూ సంపూర్ణ పారిశుద్ధ్య సాధన దిశగా సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమాన్ని 1999 సం. నుండి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని మాత్రమే ప్రోత్సహించటం కాక పంచాయతీరాజ్ సంస్థల ప్రమేయంతో ప్రజాభాగస్వామ్యం, ప్రజలకు సమాచార ప్రచార విద్యా, మానవ వనరుల అభివృద్ధి, సామర్థ్యాల పెంపుదల వంటి అంశాలపై అవగాహన కల్గించటం వంటి అంశాలను కూడా కలిగి ఉంది. టి.ఎస్.సి, పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలకు, అంగనువాడీ

## సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమం ముఖ్య ఉద్దేశ్యాలు

1. గ్రామాల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించి నిర్మల గ్రామాలుగా తీర్చిదిద్దటం

2. సురక్షితమైన త్రాగునీరు అందరికీ అందుబాటులో ఉండేట్లు చేయటం

3. పాఠశాలలో పారిశుద్ధ్యం, త్రాగునీరు, ఆరోగ్య, విద్యపై, విద్యార్థులకు బోధించటం.

## నిర్మల గ్రామం అంటే ఏమిటి? దానిని సాధించటం ఎలా?

సంపూర్ణ పారిశుద్ధ్య ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకొని

## పట్టిక 1: నిర్మల గ్రామ పురస్కారం క్రింద అందచేయబడే బహుమతుల వివరం

| వివరము | గ్రామపంచాయతీ | | | | | మండలపరిషత్తు | | జిల్లాపరిషత్తు | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| జనాభా ప్రాతిపదిక | <1000 | 1000-2000 | 2000-5000 | 5000-10000 | 10001 ఆపైన | 50000 వరకూ | 50001 ఆపైన | 1 మిలియన్ పైన | 1 మిలియన్ |
| పంచాయతీ రాజ్ సంస్థ లకు రూ. లక్షలలో | 0.50 | 1.00 | 2.00 | 4.00 | 5.00 | 10.00 | 20.00 | 30.00 | 50.00 |
| వ్యక్తులకు రూ.లక్షలలో | 0.10 | | | | | 0.20 | | 0.30 | |
| సంస్థలకు రూ.లక్షలలో | 0.20 | | | | | 0.35 | | 0.50 | |

వెళ్ళటానికి అక్టోబరు 2003లో కేంద్ర ప్రభుత్వం బహిరంగ మల విసర్జన రహిత, సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామం అనే భావనను తీసుకొని వస్తూ, పారిశుద్ధ్య నిర్వహణలో గ్రామ పంచాయతీలను, స్వచ్ఛంద సంస్థలను, పౌర సమాజాన్ని, వ్యక్తులను భాగస్వాములుగా చేస్తూ విశేష కృషి చేసిన పంచాయతీరాజ్ సంస్థలకు, వ్యక్తులకు నిర్మల గ్రామ పురస్కారాలను అందజేసేందుకు ఒక ప్రత్యేక పథకాన్ని రూపొందించింది. 2005 సం.లో దేశ వ్యాప్తంగా కేవలం 40 గ్రామ పంచాయతీలే నిర్మల గ్రామ పురస్కారాన్ని పొందగా, 2006లో 770 గ్రామపంచాయతీలు, 2007లో 4959 గ్రామపంచాయతీలు విశేషంగా నిర్మల గ్రామ పురస్కారాన్ని పొందాయి. 2008 సంవత్సరానికి దేశవ్యాప్తంగా విస్తరించిన అవగాహన వల్ల, దాదాపు 12,180 గ్రామపంచాయతీలు, 116 పంచాయతీ సమితిలు, 8 జిల్లాలు, సిక్కిం రాష్ట్రం నిర్మల గ్రామ పురస్కారాన్ని పొందాయి. నిర్మల గ్రామం అంటే బహిరంగ మలవిసర్జన లేకుండా, గ్రామంలోని ప్రజలంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన గ్రామం. ఏదేని గ్రామం నిర్మల గ్రామంగా ప్రకటించబడాలంటే. . .

1. గ్రామంలోని 100 శాతం కుటుంబాలు అంటే దారిద్ర్య రేఖకు ఎగువన మరియు దిగువన నివసించే కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించటం.

2. గ్రామంలోని 100 శాతం పాఠశాలలు / ప్రభుత్వ కార్యాలయాలు మరుగుదొడ్లు నిర్మించుకొని వినియోగించటం.

3. గ్రామంలో బహిరంగ మలవిసర్జన లేకుండా ఉండటం.

4. గ్రామంలో ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ సక్రమంగా ఉండటం.

5. ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ సక్రమంగా ఉండి మురుగు నీరు గ్రామంలో నిల్వలేకుండా ఉండటం.

ఈ స్థాయికి చేరుకున్న గ్రామాలకు నిర్మల గ్రామ పురస్కారం క్రింద పంచాయతీరాజ్ సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకు, వ్యక్తులకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేయటం జరుగుతుంది. ఈ అవార్డులను, నగదు బహుమతులను గ్రామపంచాయతీ, మండల, జిల్లాల జనాభా ఆధారంగా పట్టిక 1లో చూపిన విధంగా వ్యక్తులకు, సంస్థలకు అందచేయటం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం కూడా శుభ్రం అవార్డు పేరిట సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామాలకు రాష్ట్ర / జిల్లా స్థాయిలో నగదు బహుమతులను ఇస్తూ నిర్మల గ్రామ స్థాయిని చేరుకోవటానికి గ్రామపంచాయతీలను ప్రోత్సహిస్తుంది.

### పారిశుద్ధ్యం - పంచాయతీరాజ్ సంస్థల పాత్ర

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం సెక్షను 45 ననుసరించి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ గ్రామపంచాయతీ తప్పనిసరి బాధ్యత. సెక్షను 161 ను అనుసరించి ప్రజల జీవన ప్రమాణాలలో మెరుగుదలకు కృషి చేయవలసిన బాధ్యత మండల పరిషత్తుపై ఉన్నది. సెక్షను 192 ననుసరించి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో సమగ్ర అభివృద్ధి సాధించటానికిఅవసరమైన ప్రణాళికలు రూపొందించవలసిన బాధ్యత జిల్లా పరిషత్తుపై ఉన్నది. మూడంచల పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజలకు నేరుగా సేవలను అందించే స్థానంలో ఉన్నది గ్రామ పంచాయతీలు మాత్రమే. మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులు గ్రామ పంచాయతీలకు అవసరమయిన సాంకేతిక మద్దతు ఇవ్వటం, పథకాల సక్రమ అమలుకు సలహాలు సూచనలు ఇవ్వటం వంటివి మాత్రమే చేయగలవు. అందుకే పారిశుద్ధ్య నిర్వహణలో గ్రామపంచాయతీ పాత్ర కీలకమైనది. సంపూర్ణ పారిశుద్ధ్య ప్రచారంలో గ్రామపంచాయతీలు ఈ క్రింది కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాలి.

### గ్రామపంచాయతీ బాధ్యతలు

- వ్యక్తిగత పారిశుద్ధ్యం, గృహపారిశుద్ధ్యం గురించి గ్రామస్థులకు అవగాహన కల్గించటం

## పట్టిక 2: రాష్ట్రంలో నిర్మల గ్రామ పురస్కారాలు పొందిన గ్రామ పంచాయతీల వివరాలు

| వ. సం | జిల్లా | 2005 | 2006 -06 | 2007 -08 | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | పశ్చిమగోదావరి | 1 | 28 | 195 | 224 |
| 2. | ఖమ్మం | 0 | 16 | 92 | 108 |
| 3. | కృష్ణా | 0 | 11 | 85 | 96 |
| 4. | మెదక్ | 3 | 26 | 43 | 72 |
| 5. | కరీంనగర్ | 3 | 8 | 42 | 53 |
| 6. | నల్గొండ | 1 | 8 | 40 | 49 |
| 7. | మహబూబ్‌నగర్ | 0 | 1 | 37 | 38 |
| 8. | గుంటూరు | 0 | 6 | 25 | 31 |
| 9. | రంగారెడ్డి | 0 | 8 | 19 | 27 |
| 10. | అనంతపూర్ | 0 | 17 | 18 | 35 |
| 11. | తూర్పుగోదావరి | 2 | 7 | 15 | 24 |
| 12. | కడప | 0 | 0 | 15 | 15 |
| 13. | కర్నూలు | 0 | 1 | 12 | 13 |
| 14. | నెల్లూరు | 0 | 1 | 7 | 8 |
| 15. | వరంగల్ | 0 | 1 | 4 | 5 |
| 16. | ప్రకాశం | 0 | 0 | 4 | 4 |
| 17. | విజయనగరం | 0 | 0 | 4 | 4 |
| 18. | శ్రీకాకుళం | 0 | 1 | 3 | 4 |
| 19. | ఆదిలాబాదు | 0 | 1 | 2 | 3 |
| 20. | నిజామాబాద్ | 0 | 1 | 1 | 2 |
| 21. | చిత్తూరు | 0 | 1 | 0 | 1 |
| 22. | విశాఖపట్నం | 0 | 0 | 0 | 0 |
| | | **10** | **143** | **663** | **816** |

- గ్రామస్థులందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనేలా ప్రోత్సహించి, వాటిని తప్పనిసరిగా వినియోగించుకొనేలా చేయటం.
- బహిరంగ మల విసర్జన సాంఘిక దురాచారంగా ప్రజలందరూ గుర్తించేలా చేయటం.
- గ్రామంలో డ్రై లెట్రిన్‌లను నిర్మూలించటం.
- అన్ని పాఠశాలలకు మరుగుదొడ్లు నిర్మించి వాటిని విద్యార్థులు ఉపయోగించుకొనేటట్లు నిర్వాహణ చేయటం.
- గ్రామంలో చక్కటి డ్రైనేజి సిస్టమ్ ఏర్పాటు చేయటం.
- గ్రామంలో మురికి నీటి గుంటలు లేకుండా చూడటం
- చేతిపంపుల చుట్టూ ప్లాట్‌ఫారం నిర్మించటం, సోక్ పిట్లు నిర్మించటం.
- గ్రామంలో మురుగుకాల్వలు లేకపోతే ఇంటిలో వాడిన నీరు



రహదారులపైకి విడిచి పెట్టకుండా చూడాలి. పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహించటం.

- ఇళ్ళలోని లేక గ్రామంలోని చెత్తను వేయటకు కుండీలు ఏర్పాటు చేయటం. పోగుపడిన చెత్తను ఊరికి దూరంగా తీసుకొనివెళ్ళి ఏదైనా పెద్దగుంటలో వేసి అది నిండిన తరువాత దానిని ఎరువుగా మార్చటం. లేదంటే చేత్తను ఉపయోగించి వర్మి కంపోస్టు తయారుచేయటం.

## రాష్ట్రంలో సంపూర్ణ పారిశుద్ధ్య సాధన సాధ్యమా?

జాతీయ కుటుంబ సర్వేక్షణ 3 ప్రకారం రాష్ట్రంలో సంభవించే శిశు మరణాలరేటు 53 గా నమోదు అయ్యింది. శిశు మరణాలరేటు తగ్గించి మానవ అభివృద్ధి సూచికలను మెరుగుపరుచుకోవాలన్నా, వైద్య ఆరోగ్య రంగంలో ప్రభుత్వ /ప్రజల వ్యయాన్ని తగ్గించాలన్నా పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల నమోదులో లింగవివక్షతను తగ్గించి, బాలికలను పాఠశాలలకు ఆకర్షించటానికి కూడా అన్ని పాఠశాలలో బాల బాలికలకు ప్రత్యేకంగా మరుగుదొడ్డి, త్రాగునీటి, సౌకర్యాలను కల్పించాలి. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్రంలో గణనీయమైన పురోగతి సాధించటం జరిగింది.


ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత పాటించే పద్ధతులపై ఎంత కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించటం, పరిశుభ్రత పాటించటం విషయంలో మాత్రం మనరాష్ట్రం నేటికి ఇంకా ఎంతో పురోగతి సాధించాల్సి ఉన్నది. సంపూర్ణ పారిశుద్ధ ఉద్యమం ద్వారా విద్యా, వైద్యం, ఆరోగ్య, మహిళ శిశుసంక్షేమ శాఖలు పంచాయతీ రాజ్ సంస్థలతో కల్సి సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తున్నప్పటకీ ఇంకా 58 శాతం గ్రామీణ కుటుంబాలకు పారిశుద్ధ్య వసతి కల్పించటం అన్నది అంత తేలికైన లక్ష్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇటీవల రాష్ట్ర స్థాయిలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యానికి ఒక ప్రత్యేక మంత్రివర్యులను, ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారిని శాఖాధిపతిగాను నియామకం చేసి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తోంది. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ పారిశుద్ధ్య కమిటీలను ఏర్పరచి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను, సమాచార ప్రసార సాధనాలను, వాల్ పోస్టర్ల ద్వారా, సాంస్కృతిక బృందాల ద్వారాను, సామాజిక స్వచ్ఛంద సంస్థలకు, ఇందిరాక్రాంతి పథం ద్వారా మహిళా సంఘాలకు ఈ ప్రక్రియలో అన్ని స్థాయిలలో విశేషమయిన ప్రాధాన్యం కల్పిస్తూ సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు కృషి చేస్తోంది.

వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్గచేయటం అసాధ్యం కాకపోయినప్పటికీ మరుగుదొడ్ల వినియోగం గిరిజన, గ్రామీణ ప్రజల సంస్కృతికి సంబంధించిన దైనందున సానుకూలత సాధించటానికి కొంత ఎక్కువ సమయం పట్టవచ్చు. వివిధ భౌగోళిక పరిస్థితులకనుగణంగా, తక్కువ ఖరీదులో స్థానికంగా అందుబాటులో ఉండే ఇంజనీరింగు పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నిర్మించుకోదగిన వివిధ మరుగుదొడ్ల నమూనాలను కూడా ప్రాచుర్యంలోకి తీసుకొని రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజాప్రతినిధులకు, ఎన్.జి.ఓలకు అవగాహన కలుగ చేయుటకు ఇటువంటి నమూనాలను ఇప్పటికే హైదరాబాదు లోని జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థలో ప్రత్యేకంగా ఏర్పరచిన సానిటరీ పార్కు నందు ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి పార్కులు కనీసం జిల్లాకు ఒకటైనా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలు నేరుగా సందర్శించటానికి వీలు కల్గుతుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిర్మల గ్రామ పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వం 2007లో ప్రకటించిన శుభ్రం అవార్డులు వివిధ గ్రామపంచాయతీల మధ్య సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని సాధించే అంశంలో పోటీతత్వాన్ని పెంపొందించి గ్రామీణ ప్రాంతాలు బహిరంగ మలవిసర్జన రహిత ప్రదేశాలుగా రూపాంతరం చెందే దిశలో పయనింపచేసాయనటంలో ఏమాత్రం సందేహం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 2005-06 సంవత్సరంలో కేవలం 10 గ్రామ పంచాయతీలు నిర్మల గ్రామ పురస్కార్‌ను పొందగా, 2006-07లో 143 గ్రామ పంచాయతీలు అవార్డును పొందగా, 2007-08లో 663 గ్రామ పంచాయతీలు నిర్మల గ్రామ పురస్కారాన్ని పొందాయి. రాష్ట్ర వ్యాప్తంగా 21807 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 816 గ్రామ పంచాయతీలు మాత్రమే నిర్మల గ్రామ పురస్కారాన్ని పొందాయి. మొత్తం 22 జిల్లాలలో 9 జిల్లాలలో ఈ పురస్కారాన్ని పొందిన గ్రామ పంచాయతీల సంఖ్య కనీసం రెండు అంకెలు కూడా దాటలేదు.

2008-09 సం.లో ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలో 195 గ్రామపంచాయతీలు నిర్మల గ్రామ పురస్కారాలను పొంది రాష్ట్రంలోనే అత్యధిక నిర్మల గ్రామపంచాయతీలుగా ప్రకటించబడిన జిల్లాగా ఘనత సాధించింది. ఈ జిల్లాలో విశేషమయిన ప్రగతిని సాధించటానికి జిల్లా పరిషత్తు, అధికార యంత్రాంగం తీసుకొన్న పలు చర్యలు ముదావహం. ఇదే స్ఫూర్తిని మిగిలిన జిల్లాలు కూడా కనపర్చితే సమీప భవిష్యత్తులో రాష్ట్రం పారిశుద్ధ్య రంగంలో మెరుగైన స్థాయిని సంతరించుకొంటుం దనటంలో ఏ మాత్రం సందేహించనవసరం లేదు. అయితే పారిశుద్ధ్య నిర్వహణపై గ్రామ పంచాయతీలు, పౌరసంఘాలు, ప్రజలు నిరంతరం శ్రద్ధ కనపరిచి ఎవరి స్థాయిలో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనక పోయినట్లయితే నిర్మల గ్రామ పురస్కారం పొందిన పంచాయతీలలో సైతం పరిస్థితి తారుమారు అవుతుందనటంలో ఏ మాత్రం సంశయించనవసరంలేదు.

**- డా. వి. శివశంకర ప్రసాద్,** జూనియర్ ఫాకల్టి,
ఆపార్డ్, రాజేంద్రనగర్



## ‘రైతు జనబంధు’

# సర్ థామస్ మన్రో

**(1761-1827)**

‘ప్రజల పట్ల నిజాయితీలో కూడిన సానుభూతిగల సునిశిత మేధావి’ అని కార్ల్ మార్క్స్‌చే ప్రశంసలందుకొన్న పరిపాలకుడు సర్‌థామస్ మన్రో.

వ్యాపారులుగా వచ్చి మన దేశంలో స్థిరపడి దేశాన్ని దోచుకున్నారు ఆంగ్లేయులు. వారిలో అధిక సంఖ్యాకులు అవినీతిపరులు. అక్రమార్జనాపరులు, అహంకారులు. ప్రజల పట్ల ఏ మాత్రం అభిమానం లేనివారు.

కారు చీకట్లో వెలుగు రేఖవలె కొందరు నిజంగా మన దేశాన్ని, ప్రజలను ప్రేమించారు. మన సంస్కృతి పట్ల గౌరవంతో వ్యవహరించారు.

ప్రధానంగా తెలుగు ప్రజలు మరువరాని తెల్ల దొరలలో అగ్రగణ్యుడు సర్ థామస్ మన్రో. రాయలసీమ వాసులకు ఆపద్బాంధవుడు మన్రో.

రాయలసీమ తరతరాలుగా అనావృష్టికి గురియైన ప్రాంతం. ప్రకృతి వైపరీత్యానికి తోడుగా, పిండారీల దోపిడులు, పాళెగాండ్ర దురాగతాలు సీమ ప్రజలను నానా యాతనలకు గుర్తుచేసేవి. అశాంతితో పరితపిస్తున్న ప్రజానీకాన్ని ఆదుకొని, సీమలో శాంతిభద్రతలను నెలకొల్పిన మహనీయుడు మన్రో.

1722లో జరిగిన శ్రీరంగపట్నం సంధి ప్రకారం కడప, అనంతపురం, కర్నూలు, బళ్ళారి నిజాం పాలనలోనికి వచ్చాయి. నిజాం పాలనలో ఆరాచకం మరింత పెరిగింది. పాలెగాళ్ళ అక్రమాలకు అంతులేకపోయింది. కడప జిల్లాలోని వేముల పాళెగాడు తనను తాను

రాజుగా ప్రకటించుకొన్నాడు. కొరవలు, యానాదులు, బేడర్లు, ఎరుకలు గ్రామాలపై బడి దోచుకోసాగారు. అట్టి పరిస్థితులలో 12-10-1800న దత్త మండలాల ప్రధాన కలెక్టరుగా మన్రో నియమింపబడినాడు. అతని క్రింద నలుగురు సబ్ కలెక్టర్లు వుండేవారు. ఆదవాని, హర్పనహళ్ళి, కడప, కంబంలలో వీరి కార్యాలయాలు వుండేవి. మన్రోకు సహాయంగా మేజర్ జనరల్ డుగాల్డ్ క్యాంబెల్ నాయకత్వంలో ప్రధాన కేంద్రాలలో సైనిక దళాలుండేవి. అనంతపురం డివిజన్ మాత్రం మన్రో ఆధీనంలో వుండేది.

సిద్ధవటంలో వున్న కడప జిల్లా కార్యాలయం 1812 లో కడపకు మార్చబడింది. 1828లో కంబం, దూపాడు, కోయిల కుంట్ల ప్రాంతాలను కడప జిల్లా నుండి విడదీసి కర్నూలు ఏర్పాటు చేశారు. 1911లో మదనపల్లి, వాయల్పాడు ప్రాంతాలను కడప జిల్లా నుండి విడదీసి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు.


సర్ థామస్ మన్రో ఈస్టిండియా కంపెనీ వారి మద్రాసు సైన్యంలో ఒక సైనికుడు. కుటుంబ పరిస్థితుల వల్ల ఉన్నత విద్య పూర్తి చేయలేక, కంపెనీ కొలువులో చేరాడు. జీతం తక్కువైనా సర్దుకొనేవాడు. ఎర్స్ కిన్ అనే మిత్రునికి వ్రాసిన జాబులో యిలా అన్నాడు.

"భారతదేశానికి వచ్చేదాక నాకు ఆకలి దప్పులు, అలసట, బీదరికం అంటే ఏమిటో తెలియదు. ఇక్కడ మొదటి రెండూ నాకు అప్పుడప్పుడు అనుభవంలోకి వస్తుండగా, మూడవది మాత్రం నన్ను నిత్యం వెంటాడుతూ వుండేది".

మొదటి మూడు సంవత్సరాల కాలంలో రాత్రిపూట తన పుస్తకాలను తలగడగానూ, నాలుగు కర్రలపై పరచిన కాన్వాస్ గుడ్డ పరుపుగానూ, వేసుకొనే కోటు దుప్పటిగానూ ఉపయోగించినట్లు, మిత్రునికి 23-7-1789లో వ్రాసిన జాబులో పేర్కొన్నాడు. పదేళ్ళ పాటు సైనికుడుగా మంచి పేరు సంపాదించాడు. రెవిన్యూ విధానాన్ని రూపొందించటంలో శిక్షణ పొందాడు. 18వ శతాబ్ది చివర ల్యాండ్ సెటిల్‌మెంట్ నిర్వహణకు దక్షిణ కన్నడం ప్రాంతానికి పంపబడినాడు.

మన్రో నిజాయితీపరుడు, ప్రజల నుండి, రైతుల నుండి ఎటువంటి కానుకలు స్వీకరించేవాడు కాదు. మన్రోకు స్వాగతమివ్వటానికి ఒక గ్రామాధికారి తన గ్రామంలో పెద్ద పందిరి వేయించాడు. అందుకు కూలీలకు పైసా ఇవ్వలేదని తెలుసుకున్న మన్రో, పందిరి వద్దకైనా వెళ్ళక, చెట్టునీడన చిన్న డేరాలో మకాం వేశాడు. రైతుల నుండి పాలు, పళ్ళు కూడా ఉచితంగా తీసుకొనేవాడు కాదు, తన క్రింది అధికారులను కూడా అలాగే వుండనిచ్చేవాడు.

**రాయలసీమ తరతరాలుగా అనావృష్టికి గురియైన ప్రాంతం. ప్రకృతి వైపరీత్యానికి తోడుగా, పిండారీల దోపిడులు, పాళెగాండ్ర దురాగతాలు సీమ ప్రజలను నానా యాతనలకు గుర్తుచేసేవి. అశాంతితో పరితపిస్తున్న ప్రజానీకాన్ని ఆదుకొని, సీమలో శాంతిభద్రతలను నెలకొల్పిన మహనీయుడు మన్రో.**




రైతుల నుండి ఎక్కువ శిస్తులు వసూలు చేయటం న్యాయం కాదన్నాడు. భూసంబంధమైన చట్టాల ముందు, బీదలు, ధనికులు అన్న తేడా వుండరాదన్నాడు. ఎవరైనా సరే తనకున్న భూమినంతటినీ తనకున్న వనరులతో సాగు చేసుకోవచ్చు అన్నాడు. అంతవరకు గ్రామ ప్రాంతాలలో భూముల మీద వున్న అగ్రవర్ణాల వారి పెత్తనంపై చావు దెబ్బతీశాడు. భూమి ప్రభుత్వ ఆస్తి, నిర్ణీత శిస్తులపై రైతులకు కౌలుకు యివ్వాలని ఆదేశించాడు. రాయలసీమ ప్రాంతంలో తానున్న ఏడేళ్ళ కాలంలో మన్రో 2,06,819 పట్టాలను అందజేశాడు. రైతులకు భూమిపై సర్వహక్కులు వుంటాయని ప్రకటించాడు. ఇందువల్ల భూమిసాగు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వాదాయం పెరిగింది.

ఉదారమైన భూమిశిస్తును ప్రకటించడం మన్రో గొప్పదనానికి నిదర్శనం. రైతు తన ఫలసాయం నుండి 2/3 వంతు మిగుల్చుకొన్నపుడే భూమి విలువైన ఆస్తి కాగలదన్నాడు మన్రో. 1807లో అన్నిరకాల భూముల మీద 25 శాతం పన్ను తగ్గించాడు. రైతులు తవ్వుకొన్న బావులు, చెరువుల మీద అదనంగా 8 1/3 శాతం పన్ను తగ్గింపునకు సిఫారసు చేశాడు. ఈ విధానాన్ని మద్రాస్ గవర్నర్‌గా చేరిన తర్వాత అమలుచేశాడు.

1807 మన్రో కలెక్టర్ పదవికి రాజీనామా చేసి లండన్ చేరాడు. మద్రాసు ప్రభుత్వం రైత్వారీ విధానాన్ని రద్దు చేసి గ్రామీణ శిస్తు విధానాన్ని అమలుపరచింది. శిస్తు ఒక సంవత్సరం నుండి మూడేళ్ళపాటు వసూలు చేసే హక్కు గ్రామపెద్దకు లభించింది. మరల అగ్రవర్ణాల ఆధిపత్యం మొదలైంది. 1920లో మద్రాసు గవర్నర్‌గా వచ్చిన మన్రో పాత విధానాన్ని అమలుచేశాడు.

ఆ కాలంలో రాయలసీమలో 80 మంది పాలెగాళ్ళుండే వారు. వీరిలో

**మన్రో నిజాయితీపరుడు, ప్రజల నుండి, రైతుల నుండి ఎటువంటి కానుకలు స్వీకరించేవాడు కాదు. మన్రోకు స్వాగతమివ్వటానికి ఒక గ్రామాధికారి తన గ్రామంలో పెద్ద పందిరి వేయించాడు. అందుకు కూలీలకు పైసా ఇవ్వలేదని తెలుసుకున్న మన్రో, పందిరి వద్దకైనా వెళ్ళక, చెట్టునీడన చిన్న దేరాలో మకాం వేశాడు. రైతుల నుండి పాలు, పళ్ళు కూడా ఉచితంగా తీసుకొనేవాడు కాదు, తన క్రింది అధికారులను కూడా అలాగే వుండనిచ్చేవాడు.**

కడప జిల్లాలోని వేముల, చిట్వేలి, పోరుమామిళ్ల, నరసాపురం, అప్పిరెడ్డిపల్లె, ఉప్పులూరు, కమలాపురం పాలెగాళ్ళు ముఖ్యులు. వీరు నిరంకుశులు. గ్రామాలను దోచుకొనేవారు. బందిపోట్లుగా వారి అనుచరులుండేవారు. హైదరాలి, నిజాం, గోల్కొండ నవాబులు కూడా వారిని ఆరికట్టలేకపోయారు. మన్రో తీవ్ర చర్యలతో వీరి ఆట కట్టించాడు. పాలెగాళ్ళను, కావలి వాళ్ళను కఠినంగా శిక్షించాడు.

అరాచకంగా వున్న రాయలసీమ జిల్లాల్లో జిల్లా కోర్టులు, పోలీసు యంత్రాంగాలు ఏర్పాటు చేశాడు. మన్రో కఠినచర్యల వల్ల సుస్థిరమైన పాలన ఏర్పడింది. పాలనాపరమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు.

1813లో ఛార్టర్ చట్టానికి సంబంధించిన పార్లమెంటు కమిటీ ముందు సాక్ష్యమిస్తూ, భారతదేశ సంస్కృతిని అనుసరించటం వల్ల ఇంగ్లండు లాభపడుతుందన్నాడు. భారతీయులు తయారుచేసే వస్తువుల నాణ్యత, యూరప్‌తో సమానమైనదన్నాడు. భారతదేశ ప్రజల పట్ల, మేధావుల పట్ల, చేతి వృత్తుల వారిపట్ల ఆయనకు ఎంతో గౌరవముండేది.

భారతీయులు తెలుగు, ఇంగ్లీష్ భాషలు నేర్చుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందటానికి వీలుగా జిల్లా తాలుకా స్థాయిలో పాఠశాలలు నెలకొల్పారు. 1805 నాటికే మన్రో తెలుగు వ్రాయడం, చదవడం నేర్చుకొన్నాడు. రాయలసీమ రైతులతో ఆయన తెలుగులోనే మాట్లాడేవారు. తన క్రింది అధికారులు కూడా విధిగా తెలుగులోనే ప్రజలతో వ్యవహరించాలని ఆదేశించాడు. సి.పి. బ్రౌన్ ఆయన మాటలనెంతగానో గౌరవించేవాడు.

భూస్వాములు రైతులకు అన్యాయం చేస్తున్నట్లు వార్త వచ్చిన వెంటనే వారి వద్దకు వెళ్లి వారి కష్ట సుఖాలను విచారించేవాడు. మైళ్ళ తరబడి కాలినడకన గ్రామాలను చూచేవాడు. పూడిపోయిన చెరువులు కనబడిన వెంటనే పూడిక తీయించే ఏర్పాటు చేసేవారు.

మన్రో భారతీయులను పెద్ద పదవులలో నియమించాడు. ధర్మవరం ప్రాంతం వాడైన నారాయణప్పను 800 రూపాయల వేతనంపై మద్రాసు రెవిన్యూ బోర్డు దివానుగా నియమించాడు. మైసూరు దివాన్ పూర్ణయ్య వద్ద శిక్షణ పొందిన బచ్చేరావును 700 రూపాయల జీతంపై హుజూరు శిరస్తదారుగా నియమించాడు. బచ్చేరావు కార్యదక్షతను గుర్తించి కడప తాలూకాలోని పుట్లంపల్లె, పులివెందుల తాలుకాలోని ఇడుపులపాయ గ్రామాలను జాగీరుగా యిచ్చాడు.

గండి క్షేత్రంలో ఆలయం దర్శించాడు. కొండలోయ మధ్య అతనికి బంగారు తోరణం కన్పించిందట. అది పరమభక్తులకే కనిపిస్తుందని నమ్మకం. చూచినవారు ఆరుమాసాలకు మించి బ్రతకరన్న నమ్మకం వుండేది. ఏడెట్లున్నా సర్ థామస్ మన్రో, ఆరునెలల్లోనే పత్తికొండలో కలరా సోకి 7-7-1827న మరణించాడు. ఆయన శరీరాన్ని గుత్తి పట్టణంలో ఖననం చేశారు. ఆయన పేర గుత్తిలో సత్రం ఉంది.


రాయలసీమ రైతుల పాలిట పెన్నిధిగా ప్రశంసింపబడిన మన్రో శిలా విగ్రహాన్ని పత్తికొండ తాలుకా కార్యాలయం ఎదుట స్థాపించారు.

తాడిపత్రిలోని చింతల రామస్వామి ఆలయ ఆస్థాన మంటపాన్ని, కళ్యాణ మంటపాన్ని మరమ్మతు చేయించాడు. ఆలయంలో సక్రమంగా పూజలు జరిపే ఏర్పాటు చేశాడు. రాయదుర్గంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించాడు. ఆలయానికి మాన్యాలిచ్చాడు.

1807లో బళ్ళారి - మైసూరు సరిహద్దు తగాదా వచ్చింది. సరిహద్దు గ్రామాల ప్రజలు పరస్పరం కొట్టుకున్నారు. వారిలో దెబ్బతిన్న వాడొకడు, 'అనంతపురం వెళ్ళి అయ్యకు చెబుతాను' అన్నాడు. ఆ అయ్య సర్ థామస్ మన్రోయే. ప్రజలు ఆయనను 'మండ్రోలప్ప' 'మండ్రోలయ్య'ని పిలిచేవారు. మాండవ్య ఋషి అంశం కలవాడంటారు.

ప్రజల మన్ననలందుకుని, రైతు జనబాంధవుడిగా నివాళులందుకొన్న సర్ థామస్ మన్రో చిరస్మరణీయుడు.

**- డా।। జానమద్ది హనుమచ్ఛాస్త్రి**



# హెచ్.ఐ.వి./ ఎయిడ్స్‌పై చర్చిద్దాం విషయాలు తెలుసుకుందాం.



రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధికి తద్వారా రాష్ట్రాభివృద్ధికి పొంచి ఉన్న పెనుసవాళ్ళలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఒకటి. కష్టించి పనిచేసే వయసులోని యువతను కాటేస్తున్న ఎయిడ్స్ వ్యాధి రాష్ట్ర ఉత్పాదకతకే గొడ్డలి పెట్టు వంటిది. ప్రగతి రథాన్ని వెనుకకు మళ్ళించే వినాశకారి ఎయిడ్స్. ప్రజల సగటు ఆయుః ప్రమాణాన్ని పెంచడానికి ప్రభుత్వం చేస్తున్న కృషినంతటినీ బూడిదలో పోసిన పన్నీరు చందంగా చేయగల ప్రమాదకారి ఎయిడ్స్. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారి హెచ్.ఐ.వి/ఎయిడ్స్ సోకిన వ్యక్తిని 1986లో గుర్తించారు. ఇప్పుడు ఈ సంఖ్య సుమారు 5.1 లక్షలకు చేరుకుంది. హెచ్.ఐ.వి వ్యాప్తి 90% పైగా సురక్షితం కాని లైంగిక సంబంధాల వలన సంక్రమిస్తుంది. మన రాష్ట్రంలో 2003 అంచనాల ప్రకారం దాదాపు 1.50% గర్భిణీ స్త్రీలలో ఈ వ్యాధి ఉన్నట్లు తెలుస్తోంది. సాధారణ జనాభాలో 15-49 వయస్సు వారు 90% మంది ఉన్నారు. 50% మంది 15-29 సం॥ల వయస్సు వారిగా గుర్తించడం జరిగింది. కుటుంబాన్ని పోషించే వ్యక్తి ఎయిడ్స్ వ్యాధితో మరణిస్తే ఆ కుటుంబ సభ్యులు అనాథలవుతారు. దానితోబాటు ఆ వ్యక్తివల్ల రావాల్సిన ఉత్పాదకత తగ్గి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రభావం చూపిస్తుంది. తద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తగ్గుముఖం పట్టగలదు. ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడం ప్రజలు, ప్రభుత్వం సమిష్టి బాధ్యత. అందుకే నిశ్శబ్దాన్ని ఛేదించి ఎయిడ్స్ గురించి చర్చిద్దాం.

- హెచ్.ఐ.వి. వైరస్‌ను నిర్మూలించే మందు ప్రస్తుతం లేదు - నివారణ ఒక్కటే మార్గం.
- వ్యాధి వృద్ధిని తగ్గించడానికి ఇప్పుడు కొన్ని మందులు ఉన్నా, వాటి వల్ల పూర్తిగా వ్యాధి నయం కాదు.ఈ మందులు ఖరీదైనవి, అంతేకాక, జీవితాంతం వాడవలసి ఉంటుంది.
- హెచ్.ఐ.వి/ఎయిడ్స్ కేవలం సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా, హెచ్.ఐ.వి. కలుషిత రక్తాన్ని శరీరంలోకి ఎక్కించుకోవటం ద్వారా మాత్రమే వ్యాపిస్తుంది. సురక్షిత రక్తమార్పిడి విధానాలను మరియు పరికరాలను వాడడం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను నిరోధించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో 181 ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంకులు ఉన్నాయి. ఈ బ్లడ్ బ్యాంకులలో సేకరించిన ప్రతి యూనిట్ రక్తాన్ని పరీక్షించి హెచ్.ఐ.వి., మలేరియా, హైపటైటిస్-బి, హైపటైటిస్-సి, వి.డి.ఆర్.యల్. (సిఫిలిస్) పరీక్షలు జరిపి ఏ వ్యాధి ఉన్నా, ఆ రక్తాన్ని రక్తమార్పిడికి ఉపయోగించరు. రోగరహితమైన రక్తాన్ని మాత్రమే ఉపయోగిస్తారు. అందువల్ల ప్రజలు ఈ విషయం గమనించి గుర్తింపు పొందిన బ్లడ్ బ్యాంకులలోనే రక్తాన్ని తీసుకోవాలి. అంతేకాక స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ఆరోగ్యవంతమైన ప్రజలు ముందుకు రావాలి.
- సురక్షిత సంభోగాన్ని పాటించడం వ్యక్తిగత బాధ్యత.

### సురక్షిత సంభోగానికి మార్గాలు :

- ఒకే వ్యక్తితో లైంగిక సంబంధం కలిగి ఉండడం (ఆ భాగస్వామి కూడా మీతోనే లైంగిక సంబంధం కలిగి ఉండాలి) లేదా
- సంభోగ సమయంలో కండోమ్ (నిరోధ్) ఉపయోగించడం.

నిర్ణయం మీదే - ఎందుకంటే జీవితం మీది.

- హెచ్.ఐ.వి ఎవరికైనా సోకవచ్చు. హెచ్.ఐ.వి.కి ధనిక, బీద, కుల,

మత, వయోభేదం లేదు. జాగ్రత్త పడకపోతే, ఎవరికైనా సోకవచ్చు.

- హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తులు రక్తమార్పిడి ద్వారా కానీ, సంభోగం ద్వారా కానీ మరొకరికి ఈ వైరస్ వ్యాపింపజేయగలరు.కానీ వ్యాధి లక్షణాలు సుమారు 5-10 సంవత్సరాలు వరకు కనిపించకపోవచ్చు.
- ప్రస్తుతం వ్యాధి సోకినవారు అదే సంఖ్యలో లేక ఇంకా ఎక్కువ సంఖ్యలో వ్యాధిని వ్యాపింపజేయగలరు.మన రాష్ట్రంలో NACO జరిపిన సర్వే ఆధారంగా, సగటున 13% మంది యువజనులు వివాహేతర లైంగిక సంబంధాలను కలిగి వున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. వివాహేతర లైంగిక సంబంధాలు స్త్రీలలో 7% ఉండగా పురుషులలో 19% ఉన్నట్లు తెలిసింది.
- వ్యాధిని నిరోధించే శక్తి ఏ ఒక్కరికి లేదన్న విషయం గుర్తుంచుకోవాలి. ఈ వ్యాధి ఇతరులకు సోకిందా లేదా అన్న విషయం, వారిని చూచి తెలుసుకోలేము. అందుకే మనం విచక్షణతో మెలగాలి.
- ఒకవేళ ఎవరైనా హెచ్.ఐ.వి.ఉన్నది లేనిది తెలుసుకోవాలనుకుంటే, దగ్గరలోని స్వచ్ఛంద సలహా, రక్త పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్ష ఉచితంగా చేయించుకొని ఎయిడ్స్ విషయమై అనుమానం నివృత్తి చేసుకోవచ్చు. మన రాష్ట్రంలో 97 స్వచ్ఛంద సలహా, పరీక్షా కేంద్రాలు ప్రతి జిల్లా ఆసుపత్రిలోను, ఏరియా ఆసుపత్రిలోనూ, మెడికల్ కాలేజి (జనరల్) ఆసుపత్రులలోను ఏర్పాటు చేయబడ్డాయి.
- లైంగిక వ్యాధులతో బాధపడే వ్యక్తులు సురక్షితం కాని సంభోగంలో పాల్గొంటే వారికి హెచ్.ఐ.వి పోకే ప్రమాదం, వ్యాపింపజేసే అవకాశం 4-10 రెట్లు ఎక్కువ ఉంటుంది. ఒకవేళ ఎవరికైనా సుఖవ్యాధి ఉన్నట్లయితే, వెంటనే అర్హత గల డాక్టరును సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి.స్వంత వైద్యం కానీ, నకిలీ డాక్టర్లను ఆశ్రయించడం కానీ మంచిదికాదు. మన రాష్ట్రంలో 85 సుఖవ్యాధుల చికిత్సా కేంద్రాలు ప్రతి జిల్లా ఆసుపత్రిలోను, ఏరియా ఆసుపత్రిలోనూ, మెడికల్ కాలేజి (జనరల్) ఆసుపత్రులలోను అందుబాటులో వున్నాయి.
- గర్భిణీ స్త్రీకి హెచ్.ఐ.వి. సోకి ఉన్నట్లయితే, పుట్టబోయే బిడ్డకు కూడా ఈ వ్యాధి సోకే అవకాశం ఉంది.అయితే ప్రస్తుతం దీనిని మందుల ద్వారా చాలావరకు నివారించవచ్చు. ప్రభుత్వం 14 వైద్య కళాశాలల ప్రసూతి ఆసుపత్రులలో, 23 జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులలో 37 PPTCT కేంద్రాలను ఏర్పాటు చేసి, ఈ చికిత్సా సదుపాయాన్ని ఉచితంగా అందజేస్తోంది.
- హెచ్.ఐ.వి. సోకినవారి పట్ల దయతో, సానుభూతితో వ్యవహరించండి.వారిని చిన్నచూపు చూడకండి. హెచ్.ఐ.వి ని ద్వేషించండి, కాని హెచ్.ఐ.వి సోకినవారిని కాదు.
- ఈ నాలుగు పద్ధతులు పాటించడం ద్వారా సమిష్టిగా హెచ్.ఐ.వి/ ఎయిడ్స్‌ను ఎదుర్కొనవచ్చు.
  - ఎయిడ్స్ గురించి తెలుసుకోవడం.
  - సురక్షిత సంభోగాన్ని పాటించడం.
  - మీకు తెలిసిన విషయాలు మీ కుటుంబ సభ్యులతో, చుట్టుప్రక్కల వారితో, స్నేహితులతో కలిసి చర్చించడం.
  - ఎయిడ్స్ సోకిన వారి పట్ల దయతో వ్యవహరించడం.

ఈ సులువైన చర్యలు పాటించినప్పుడు మన రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాప్తిని మనం అరికట్టగలం.

14. ఎయిడ్స్‌ని అదుపులో పెట్టడానికి మీరు పై సమాచారాన్ని మీ స్నేహితులకు తెలియజేయండి. అది మీరు మీ స్నేహితుల పట్ల, దేశం పట్ల చేయవలసిన సేవ. మనసు విప్పి మాట్లాడి వారి జీవితాలను కాపాడగలరు. ఇలాంటి చర్యలకు ఎలాంటి ఖర్చు ఉండదు.

## హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాప్తి తీవ్రత

- ప్రపంచవ్యాప్తంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సోకిన వారిలో దక్షిణాఫ్రికా మొదటి స్థానంకాగా, భారతదేశానిది రెండవ స్థానం.
- ప్రతి రోజూ దాదాపు ప్రపంచవ్యాప్తంగా 14 వేల మందికి క్రొత్తగా హెచ్.ఐ.వి. సోకుతోంది. అంటే ప్రతి 6 సెకన్లకు ఒకరికి క్రొత్తగా హెచ్.ఐ.వి సోకుతోంది. వీరిలో 15-29 సం॥ల మధ్య వయస్సువారు 50 శాతం ఉన్నారు. 15-49 సం॥ల మధ్య వయస్సువారు 90 శాతం ఉన్నారు.
- ఇదే పరిస్థితి భాతదేశంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను ఉన్నది.
- విశ్వవాప్తంగా ఉన్న హెచ్.ఐ.వి రోగులలో 50 శాతం మంది స్త్రీలున్నారు.
- దక్షిణాఫ్రికాలో అధిక సంఖ్యలో మరణాలు ఈ వ్యాధి వలనే సంభవిస్తున్నాయి.

### హెచ్.ఐ.వి./ భారతదేశ పరిస్థితి

- ప్రపంచవ్యాప్తంగా గల 4 కోట్ల 20 లక్షల మంది హెచ్.ఐ.వి. సోకిన వారిలో కేవలం భారతదేశంలోనే 9వ వంతు మంది అంటే 2003 సంవత్సరం నాటికి సుమారు 51 లక్షల మంది హెచ్.ఐ.వి. సోకినవారు ఉన్నారు.
- దేశవ్యాప్తంగా 6 రాష్ట్రాలలో (మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, మణిపూర్, నాగాలాండ్, తమిళనాడు, కర్ణాటక) ఒక శాతం కన్నా ఎక్కువగా గర్భిణీ స్త్రీలకు హెచ్.ఐ.వి. సోకినట్లు నివేదికలు తెలియ జేస్తున్నాయి.
- సురక్షితం కాని లైంగిక సంబంధాల వలన 90 శాతం హెచ్.ఐ.వి. ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుంది.

- హెచ్.ఐ.వి. సోకినవారిలో 90 శాతం మందికి హెచ్.ఐ.వి. సోకినట్లే తెలియదు. కాని వారి ప్రమాదకర ప్రవర్తనల వలన ఇతరులకు వ్యాపిస్తున్నది.

## హెచ్.ఐ.వి. వ్యాప్తిలో మన రాష్ట్ర ప్రగతి

న్యూ ఢిల్లీలోని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, భారత ప్రభుత్వం ఆదేశాలకనుగుణంగా, ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో హెచ్.ఐ.వి. వ్యాప్తి తీవ్రతను అంచనా వేయటానికి మూడు నెలల కాలవ్యవధిలో "సెంటినల్ సర్వేలెన్స్" సర్వే ద్వారా గర్భిణీ స్త్రీలలో మరియు సుఖవ్యాధులున్న వారిలో హెచ్.ఐ.వి. పరీక్ష నిర్వహిస్తుంది.

సెంటినల్ సర్వేలెన్స్ 2003 నివేదిక ఆధారంగా జిల్లాల వారీగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలలో హెచ్.ఐ.వి. వ్యాప్తి 1శాతం కన్నా ఎక్కువగా 18 జిల్లాల్లో ఉన్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి.కేవలం 5 జిల్లాలలో మాత్రం హెచ్.ఐ.వి. వ్యాప్తి ఒక శాతం కన్నా తక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది.

ఇది చాలా ప్రమాదకర పరిస్థితిగా ప్రతి ఒక్కరు గుర్తించవలసిన అవసరం ఉంది. హెచ్.ఐ.వి. వ్యాప్తి కేవలం ఎక్కువ ప్రమాదం గల సమూహాలలో మాత్రమే పరిమితం కాక సామాన్య ప్రజానీకానికి కూడా అన్ని ప్రాంతాలలో వ్యాపించింది.

## జిల్లాలవారీగా గర్భిణీ స్త్రీలలో హెచ్.ఐ.వి. వ్యాప్తి

(సెంటినల్ సర్వేలెన్స్ (ఆగస్ట్-అక్టోబర్) 2003 నివేదిక ఆధారంగా)

| వ.సం. | జిల్లా | హెచ్.ఐ.వి పాజిటివ్ శాతం |
|---|---|---|
| 1. | గుంటూరు | 3.75% |
| 2. | ప్రకాశం | 3.00% |
| 3. | తూర్పుగోదావరి | 2.50% |
| 4. | కడప | 2.50% |
| 5. | నెల్లూరు | 2.50% |
| 6. | పశ్చిమగోదావరి | 2.00% |
| 7. | కరీంనగర్ | 2.00% |
| 8. | కృష్ణా | 1.75% |
| 9. | వరంగల్ | 1.50% |
| 10. | నల్గొండ | 1.50% |
| 11. | ఖమ్మం | 1.50% |
| 12. | నిజామాబాద్ | 1.25% |
| 13. | అనంతపూర్ | 1.25% |
| 14. | విజయనగరం | 1.25% |
| 15. | చిత్తూరు | 1.00% |
| 16. | హైదరాబాద్ | 1.00% |
| 17. | శ్రీకాకుళం | 1.00% |
| 18. | విశాఖపట్నం | 1.00% |
| 19. | ఆదిలాబాద్ | 0.75% |
| 20. | మెదక్ | 0.50% |
| 21. | రంగారెడ్డి | 0.50% |
| 22. | కర్నూలు | 0.50% |
| 23. | మహబూబ్‌నగర్ | 0.25% |

## సుఖవ్యాధులున్న వారిలో / హెచ్.ఐ.వి. వ్యాప్తి

(సెంటినల్ సర్వేలెన్స్ (ఆగస్ట్-అక్టోబర్) 2003 నివేదిక ఆధారంగా)

| వ.సం. | సర్వే నిర్వహించిన కేంద్రాలు | జిల్లా | హెచ్.ఐ.వి పాజిటివ్ శాతం |
|---|---|---|---|
| 1. | తిరుపతి | చిత్తూరు | 38.00 |
| 2. | హైదరాబాదు | హైదరాబాదు | 36.00 |
| 3. | విశాఖపట్నం | విశాఖ | 29.00 |
| 4. | విజయవాడ | కృష్ణా | 28.00 |
| 5. | రాజమండ్రి | తూర్పుగోదావరి | 24.80 |
| 6. | వరంగల్ | వరంగల్ | 19.60 |
| 7. | కర్నూలు | కర్నూలు | 17.60 |
| 8. | ఒంగోలు | ప్రకాశం | 17.20 |
| 9. | ఖమ్మం | ఖమ్మం | 10.00 |
| 10. | రామగుండం | కరీంనగర్ | 4.80 |
| 11. | సంగారెడ్డి | మెదక్ | 2.00 |

- ఆంధ్రప్రదేశ్‌లో మొదటి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ కేసును హైదరాబాదులో 1986లో కనుగొన్నారు.
- 2003 సంవత్సరాంతానికి దేశంలో హెచ్.ఐ.వి. సోకిన వారిలో 9వ వంతు అంటే సుమారుగా 5 లక్షలమంది ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారు. హెచ్.ఐ.వి. సోకినవారి సంఖ్య ప్రకారం మహారాష్ట్ర తరువాత అంధ్రప్రదేశ్‌ది రెండవ స్థానం.
- హెచ్.ఐ.వి. సోకినవారిలో సుమారు 50శాతం మంది 15-29 సం॥ల మధ్య వయస్సు గల యువత ఉన్నారు. 15-49 సం॥ల వయస్సువారు 92 శాతం మంది ఉన్నారు.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఐదుగురు పురుషులలో ఒకరికి వివాహేతర లైంగిక సంబంధాలున్నట్లు తెలుస్తుంది.
- వివాహేతర లైంగిక సంబంధాలలో కండోమ్ వాడకం కేవలం 25 శాతం మాత్రమే ఉన్నది.

కౌన్సిలింగ్ సెంటర్లలో (ఏప్రిల్ 2002- మార్చి 2003 నివేదిక ఆధారంగా)

**నమోదైన హెచ్.ఐ.వి. పాజిటివ్ వ్యక్తులకు హెచ్.ఐ.వి. సోకిన మార్గాలు**

- సురక్షితం కాని లైంగిక సంబంధాల ద్వారా 90%
- కలుషితమైన రక్తం, రక్త సంబంధ పరికరాలు 1%
- కలుషితమైన సూదులు, సిరంజిలు 1%
- హెచ్.ఐ.వి. సోకిన తల్లిదండ్రుల ద్వారా 3%
- హెచ్.ఐ.వి. సోకిన నిర్దిష్టంగా చెప్పని మార్గాల ద్వారా 5%

కౌన్సిలింగ్ సెంటర్ల నివేదిక (ఏప్రిల్ 2002-మార్చి 2003) ఆధారంగా


**హెచ్.ఐ.వి. సోకినవారి వయస్సుల వివరాలు**

| | | |
|---|---|---|
| ■ 14 సం॥లోపు | - | 3.66% |
| ■ 15-29 సం॥ | - | 44.89% |
| ■ 30-39 సం॥ | - | 35.23% |
| ■ 40-49 సం॥ | - | 12.43% |
| ■ 50 సం॥ పైన | - | 3.77% |

# హెచ్.ఐ.వి./ఎయిడ్స్ ప్రాథమిక సమాచారం

## హెచ్.ఐ.వి. అంటే ఏమిటి ?

- హెచ్.ఐ.వి. అనేది ఒక రకమైన సూక్ష్మజీవి.
- ప్రపంచంలో మొట్ట మొదటిసారిగా 1981లో అమెరికాలో కొంతమంది "స్వలింగ సంపర్కం" గలవారిలో "ఎయిడ్స్" వ్యాధిని కనిపెట్టారు.
- 1983లో ఎయిడ్స్ వ్యాధికారకమమైన వైరస్‌ను కనుగొని, దానికి హెచ్.ఐ.వి. వైరస్ అని నామకరణ చేశారు.
- భారతదేశంలో 1986లో చెన్నైలో మొట్ట మొదటి హెచ్.ఐ.వి. సోకిన వ్యక్తిని కనుగొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 1986లోనే మొట్టమొదటి హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సోకిన వ్యక్తిని కనుగొన్నారు.



- ఈ క్రిమి సోకినవారి శరీరంలో సహజసిద్ధంగా ఉండే జబ్బులను తటుకునే శక్తి నశిస్తుంది. తద్వారా ఆ వ్యక్తి అనేక అవకాశవాద వ్యాధుల (Opportunistic infections) బారిన పడతాడు. ఈ దశనే ఎయిడ్స్ అంటారు.
- కేవలం రక్త పరీక్ష ద్వారా మాత్రమే హెచ్.ఐ.వి. సోకిన వారిని గుర్తించగలం.
- రక్త పరీక్షలో హెచ్.ఐ.వి. యాంటీబాడీస్‌ను గుర్తుపట్టడం ద్వారా సదరు వ్యక్తికి హెచ్.ఐ.వి. ఉన్నదా లేదా గుర్తించగలము.
- హెచ్.ఐ.వి. సోకిన వెంటనే ఈ హెచ్.ఐ.వి. యాంటీ బాడీస్ అభివృద్ధి చెందవు. కొంత విరామం తరువాత మాత్రమే అవి కనబడతాయి. యాంటీ బాడీస్ కనబడని ఈ విరామ సమయాన్ని **"విండో పీరియడ్"** అంటారు.
- **"విండో పీరియడ్"** దశ సుమారు 3 వారాల నుంచి 6 నెలల వరకు ఉంటుంది.
- విండో పీరియడ్ కాలంలో (3 వారాల నుండి 6 నెలల వరకు) రక్త పరీక్ష చేసిననూ హెచ్.ఐ.వి. ఉన్నట్లు తెలియదు. కనుక ఒకసారి హెచ్.ఐ.వి. నెగెటివ్ అని రక్త పరీక్ష రిపోర్టు వచ్చిననూ, అది నిర్ధారించుకోవడానికి 6 నెలల తరువాత కూడా రక్త పరీక్ష చేయించుకోవాలి.
- హెచ్.ఐ.వి. వైరస్ శరీరంలో ఉంటే అన్ని ద్రవాలలో ఉంటుంది. కాని రక్తం, వీర్యం, యోని స్రావాలు, మరియు తల్లి పాలలో అధికంగా అంటే ఇతరులకు వ్యాధి సోకించగలిగే సంఖ్యలో ఉంటుంది.
- ఒక వ్యక్తి శరీరంలోకి ఈ క్రిమి ప్రవేశించిన తరువాత చాలా సం॥ల వరకు వ్యాధి లక్షణాలు ఏవీ పైకి కనబడవు. హెచ్.ఐ.వి. స్థితి నుండి ఎయిడ్స్ దశకు చేరటానికి 8 నుండి 10 సం॥లు పట్టవచ్చు. ఈ సమయం ఆయా వ్యక్తుల శరీర తత్వాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది.

## ఎయిడ్స్ అంటే ఏమిటి ?

- శరీరంలో జబ్బులను తట్టుకొనే శక్తి పూర్తిగా క్షీణించడం వలన, శరీరం పలు రకాల అవకాశవాద వ్యాధులకు గురి అయ్యే దశను "ఎయిడ్స్" అంటారు.
- ఎయిడ్స్ దశలోని రోగులకు వచ్చే అవకాశవాద జబ్బు - (Opportunistic infections) చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు, ఆహార వ్యవస్థకు వచ్చే వ్యాధులు, నాడీ మండలానికి వచ్చే వ్యాధులు) చికిత్సకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.
- ఇంతేకాకుండా వైరస్ తీవ్రతను, పెరుగుదలను తగ్గించే Anti Retro

Viral (ARV) మందులు కూడా ఉన్నాయి. ఈ మందులను జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ఎయిడ్స్ దశలో ఉన్న రోగులకు ఉచితంగా ఏప్రిల్ 1, 2004 నుంచి ఉస్మానియా జనరల్ ఆసుపత్రి O.P. No. 213A, హైదరాబాదులో పంపిణీ చేస్తున్నారు. త్వరలో ఈ సదుపాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు నగరాలకు కూడా విస్తరించడం జరుగుతుంది.

## హెచ్.ఐ.వి. సోకే మార్గాలు

- సురక్షితం కాని లైంగిక సంబంధాలు - అవి స్త్రీ-పురుష లేదా స్వలింగ సంపర్క సంబంధాలు, వివాహానికి ముందు మరియు వివాహేతర లైంగిక సంబంధాలు-ఏవైనా అయి వుండవచ్చు.
- హెచ్.ఐ.వి. కలుషిత రక్తం లేదా రక్త సంబంధ ఉత్పత్తులు హెచ్.ఐ.వి. సోకని వారి శరీరంలోకి ఎక్కించడం వలన
- హెచ్.ఐ.వి. సోకిన వారికి వాడిన సూదులు, సిరంజిలు శుభ్రపరచకుండా ఆరోగ్యకరమైన వారికి వాడిన యెడల
- హెచ్.ఐ.వి. సోకిన గర్భిణీ స్త్రీ నుండి పుట్టబోయే బిడ్డకు - గర్భిణీ సమయంలో లేదా ప్రసవ సమయంలో లేదా ప్రసవానంతరం తల్లి పాల ద్వారా హెచ్.ఐ.వి. సంక్రమిస్తుంది.

## హెచ్.ఐ.వి. సోకని మార్గాలు

- చేయి చేయి కలపటం వలన
- ముద్దు పెట్టుకోవడం వలన
- ఉమ్మడి మరుగుదొడ్లు వాడటం వలన
- భోజనానికి ఉపయోగించే పాత్రల ద్వారా, వారితో కలిసి భుజించుట వలన
- దోమలు, ఇతర కీటకాలు కుట్టడం వలన
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పరిచర్య చేయుట వలన

ఇవన్నీ కేవలం సమాజంలో ఉన్న అపోహలు మాత్రమే. హెచ్.ఐ.వి/ ఎయిడ్స్‌ను గూర్చి వాస్తవాలను గ్రహించి అపోహల నుండి అందరూ బయట పడాలి.

## ఎయిడ్స్ దశలో కనిపించే లక్షణాలు

ఎటువంటి కారణం లేకుండా నెల రోజుల కన్నా ఎక్కువగా ఉండే దీర్ఘకాల జ్వరం, ఎటువంటి కారణం లేకుండా ఒక నెలలో 10 శాతం బరువు కోల్పోవడం, ఎటువంటి కారణం లేకుండా నెల రోజుల కన్నా ఎక్కువగా విరోచనాలు అవడం, తరచుగా చర్మవ్యాధులకు గురి అవడం, నెల రోజులకు పైగా దగ్గు వస్తుండటం.

## హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ నివారణ పద్ధతులు

### A B C తో ఎయిడ్స్ నివారణ

**A -** (A - Abstinence)

- వివాహేతర లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలి.
- వివాహేతర సంబంధం
- వివాహపూర్వ సంబంధం
- స్వలింగ సంపర్కం

**B -** (B - Be faithf ul to life p artner)

నమ్మకమైన దాంపత్య జీవితాన్ని పాటిస్తూ, జీవిత భాగస్వామితో మాత్రమే లైంగిక సంబంధం పరిమితం చేసుకోవాలి.


### A B - పాటించని ఎడల

**C -** (C - Consistent & Correct use of Condom)

సరియైన పద్ధతిలో ఎల్లప్పుడూ కండోమ్ వాడాలి.

❖ గమనించండి: కండోమ్ వాడకం నూటికి నూరుపాళ్ళు సరక్షితం కాదు

2. డిస్పోజబుల్ సిరంజిలు, సూదులు వాడటం శ్రేయస్కరం. అది పాటించని యెడల గాజు సిరంజిలను కనుక వినియోగిస్తున్నట్లయితే వాటిని వాడే ముందు ప్రతిసారీ శుబ్రశపరిచి మరిగే నీటిలో 30 ని॥లు ఉంచి శుద్ధి చేసిన తరువాత మాత్రమే వాటిని వాడాలి.
3. క్షౌరశాలలో ప్రతి వినియోగదారుడికీ క్రొత్త బ్లేడు వాడాలి.
4. హెచ్.ఐ.వి. సోకిన తల్లిదండ్రుల నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. సోకకుండా చికిత్సా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేసిన Prevention of Parents to Child Transmission Centres (PPTCT)కేంద్రాలను సంప్రదించి, డాక్టరు సలహా ప్రకారం హెచ్.ఐ.వి. పరీక్ష చేయించుకొని, హెచ్.ఐ.వి. ఉన్నట్లైతే, నివారణకు చర్య తీసుకోవలెను.



5. రక్త మార్పిడి అవసరమైతే రక్తాన్ని గుర్తింపు పొందిన రక్త నిధి (Blood Banks) కేంద్రాల నుండి హెచ్.ఐ.వి. లేదని ధృవీకరించిన రక్తాన్ని మాత్రమే స్వీకరించాలి.

### హెచ్.ఐ.వి. సోకిన వారి పట్ల ఆదరణ

**హెచ్.ఐ.వి./ఎయిడ్స్ సోకినవారి పట్ల దయతో, సానుభూతితో వ్యవహరించి వారిపై ప్రేమానురాగాలను చూపి, వారి మనోధైర్యాన్ని పెంచాలి.**

- హెచ్.ఐ.వి. సోకిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి అపోహలను, భయాలను తొలగించి హెచ్.ఐ.వి. సోకిన వారితో ఆత్మీయంగా ఉండేలా చూడాలి.
- వారిపట్ల చులకన భావనను తొలగించి మనలో ఒకరిగానే ఆదరించి, బ్రతికినంతకాలం సంతోషంగా జీవించేలా తోడ్పడాలి.
- హెచ్.ఐ.వి. సోకిన వారిని, వారి కుటుంబాలను సమాజం నుండి వెలివేయకుండా సామాజిక మార్పు తీసుకురావాలి.
- ఎయిడ్స్ దశలో ఉన్న రోగులకు అవకాశవాద వ్యాధులు సోకినప్పుడు, చికిత్స కొరకై వారిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన **"ఆదరణ, సంరక్షణ"** కేంద్రాలలో చేర్పించాలి.

# జననేంద్రియ వ్యాధులు, లైంగిక వ్యాధులు

### జననేంద్రియ వ్యాధులు

జననేంద్రియ వ్యాధులంటే బాహ్య, అంతర జననాంగాలకు వచ్చే వ్యాధులు.

**జననేంద్రియ వ్యాధులు రావడానికి గల కారణాలు:**

- వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం వలన
- ప్రసవ సమయంలోను, ఇతర సమయాలలోను జననేంద్రియాలను పరీక్ష చేసేటపుడు శుభ్రపరచని పరికరాలు వాడటం వలన
- సురక్షితం కాని సంభోగం వలన (సురక్షితం కాని సంభోగం వలన వచ్చే జననేంద్రియ వ్యాధులను లైంగిక వ్యాధులు అంటారు).

### లైంగిక వ్యాధులు

సురక్షితం కాని లైంగిక సంపర్కం ద్వారా సంక్రమించే వ్యాధులను లైంగిక వ్యాధులు అంటారు ఉదా: సిఫిలిస్, గనేరియా, మొదలైనవి.

### లైంగిక వ్యాధుల నివారణ

- జననేంద్రియ, లైంగిక వ్యాధుల లక్షణాలను గమనించిన వెంటనే

## జననేంద్రియ, లైంగిక వ్యాధుల లక్షణాలు

| వ్యాధుల లక్షణాలు | మగ | ఆడ |
|---|---|---|
| జననాంగాలపై కురుపులు, పొక్కులు, దురద, వాపు | ✓ | ✓ |
| మూత్రం పోయునప్పుడు నొప్పి, మంట, చీముపడటం | ✓ | ✓ |
| మలద్వారం వద్ద పుండ్లు, దురద, స్రావాలు | ✓ | ✓ |
| సంపర్కంలో నొప్పి, దురద, మంట | ✓ | ✓ |
| గజ్జలలో బిళ్ళలు | ✓ | ✓ |
| బీజము వాపు | ✓ | |
| నోటిలో పుండ్లు | ✓ | ✓ |
| పొత్తి కడుపులో నొప్పి | | ✓ |
| వాసనతో కూడిన తెల్లబట్ట అవటం | | ✓ |
| క్రమబద్ధం లేని నెలసరి స్రావం | | ✓ |




నిర్లక్ష్యం చేయకుండా డాక్టరును సంప్రదించి పూర్తి చికిత్సను పొందాలి.

- జననేంద్రియ, లైంగిక వ్యాధుల పూర్తి నివారణకు డాక్టరు నిర్దేశించిన మందులను క్రమం తప్పకుండా, పూర్తిగా వాడాలి. మందులను వాడడం మధ్యలోనే ఆపివేస్తే వ్యాధి పూర్తిగా నయంకాదు.
- లైంగిక భాగస్వామికి కూడా అదే సమయంలో వైద్యం అత్యవసరం, లేనిచో వారితో సంభోగం వలన చికిత్స తీసుకున్నా కూడా వ్యాధి మరల వస్తుంది.
- జననేంద్రియ, లైంగిక వ్యాధుల వైద్యం సమయంలో సంభోగంలో పాల్గొనదలచినచో, నిరోధ్ తప్పనిసరిగా సంభోగంలో పాల్గొనే ప్రతిసారీ క్రమపద్ధతిలో వాడాలి.

**హెచ్.ఐ.వి. నివారణ మార్గాలే**

**లైంగిక వ్యాధుల నివారణకు వర్తిస్తాయి**

- **లైంగిక వ్యాధులున్నవారు సురక్షితం కాని సంభోగంలో పాల్గొంటే వారికి హెచ్.ఐ.వి. సోకే ప్రమాదం, వ్యాపింపజేసే ప్రమాదం 4-10 రెట్లు ఎక్కువ.**
- **లైంగిక వ్యాధుల నివారణకు స్వంత వైద్యం, నాటు వైద్యం మంచిది కాదు**

## లైంగిక వ్యాధులకు సరైన చికిత్స తీసుకోకపోతే కలిగే దుష్పరిణామాలు:

- తరచూ గర్భం పోవటం
- గర్భసంచి, ఆ చుట్టుప్రక్కల వాపు కలిగి ఉండటం
- పిల్లలు పుట్టకపోవటం, పుట్టబోయే బిడ్డలో లోపాలు ఉండటం
- లైంగిక వ్యాధి గలవారు సురక్షితం కాని సంభోగంలో పాల్గొంటే హెచ్.ఐ.వి. సోకే ప్రమాదం, వ్యాపింపజేసే ప్రమాదం 4 నుండి 10 రెట్లు ఎక్కువ. హెచ్.ఐ.వి. ఇన్ఫెక్షన్ క్రమేణా ఎయిడ్స్‌కు దారితీస్తుంది.

# కండోమ్ ప్రాముఖ్యత


## కండోమ్ అంటే ఏమిటి ?


- కండోమ్ అనేది రబ్బరుతో తయారు చేయబడిన పలుచని తొడుగు. దీనిని పురుషాంగానికి తొడిగి సంభోగంలో పాల్గొనాలి. కండోమ్‌ను నిరంతరం సరియైన పద్ధతిలో సెక్స్‌లో ప్రతిసారి ఉపయోగించాలి. వాడిన కండోమ్‌ను మరలా తిరిగి వాడకూడదు.
- 'కండోమ్'ను కొనేటప్పుడే ప్యాకెట్ సరిగా, అంటే చిరిగిపోకుండా, నలిగిపోకుండా ఉన్నదో లేదో చూసుకోవాలి. వాడుక తేదీ ముగిసిన కండోమ్‌లను కొనకూడదు. ఎందుకంటే వీటిని వాడినా సరియైన ప్రయోజనం ఉండదు. వాడుక తేది ఎక్కువ కాలం ఉన్న కండోమ్‌లను మాత్రమే తీసుకోవాలి.
- **'కండోమ్' వాడుట వలన సంతానాన్ని, లైంగిక వ్యాధులను హెచ్.ఐ.వి./ ఎయిడ్స్‌ను చాలావరకు నిరోధించవచ్చు.**

కండోమ్స్ కొరకు : జిల్లా లెప్రసి & ఎయిడ్స్ నియంత్రణ నోడల్ అధికారిని సంప్రదించాలి

## కండోమ్ ఉపయోగాలు

- పెళ్ళి అయిన వెంటనే పిల్లలు వద్దనుకున్నప్పుడు
- బిడ్డకు బిడ్డకు ఎడం కావాలనుకున్నప్పుడు
- స్త్రీ పురుషులలో లైంగిక వ్యాధులు/జననేంద్రియ వ్యాధులు, హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ ఒకరి నుండి మరొకరికి సోకకుండా ఉపయోగపడుతుంది.






❖ 'కండోమ్' వాడుట వలన సంతానాన్ని, లైంగిక వ్యాధులను హెచ్.ఐ.వి./ ఎయిడ్స్‌ను చాలావరకు నిరోధించవచ్చు.

# హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ నివారణకు అందుబాటులో ఉన్న సేవలు

## స్వచ్ఛందంగా వచ్చిన వారికి గోప్యంగా సలహాలిచ్చి, హెచ్.ఐ.వి. పరీక్ష చేసే కేంద్రాలు

- ఈ కేంద్రాలలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్‌ను గూర్చి పూర్తి సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుంది.
- హెచ్.ఐ.వి./ ఎయిడ్స్‌పై ఉండే సందేహాలను, అపోహలను నివృత్తి చేయడం జరుగుతుంది.
- మొత్తం 97 స్వచ్ఛంద సలహా, పరీక్షా కేంద్రాలు (VCCTCs) అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయి.
- అనుమానం ఉన్నవారు హెచ్.ఐ.వి. పరీక్షా సదుపాయాన్ని ఉచితంగా పొందవచ్చు.

## లైంగిక వ్యాధుల చికిత్స & నివారణా కేంద్రాలు

- జననేంద్రియ, లైంగిక వ్యాధులున్న వారికి ఉచిత చికిత్సను, మందులను అందజేయడం జరుగుతుంది.
- రాష్ట్రంలో మొత్తం 85 లైంగిక వ్యాధుల నివారణా కేంద్రాలను అన్ని బోధన, జిల్లా, ఏరియా ఆసుపత్రులలోను ఏర్పాటు చేయడమైనది.

❖ **హెచ్.ఐ.వి.పరీక్షా సమాచారం చాలా రహస్యంగా ఉంచబడుతుంది. ఎవరైతే పరీక్ష చేయించుకుంటారో, వారికి మాత్రమే తెలుపబడుతుంది.**

## తల్లిదండ్రుల నుండి బిడ్డకు హెచ్.ఐ.వి. సోకకుండా నివారణా కేంద్రాలు

- హెచ్.ఐ.వి. సోకిన గర్భవతియైన స్త్రీకి పుట్టబోయే బిడ్డకు హెచ్.ఐ.వి. సోకే అవకాశాలు తగ్గించడానికి ఇప్పుడు మందులు అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం 37 PPTCT కేంద్రాలను - 14 వైద్య కళాశాల ప్రసూతి ఆసుపత్రులలోను, 23 జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రులలోను - ఏర్పాటు చేయడమైనది.
- గర్భిణీ స్త్రీలందరికీ కౌన్సిలింగ్‌ను, హెచ్.ఐ.వి. పరీక్షా సదుపాయాలను ఉచితంగా అందజేయడం జరుగుతుంది.
- హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణి స్త్రీకి అవసరమైన సలహాలను ఇచ్చి, ఆసుపత్రిలోనే ప్రసవం జరిగే విధంగా జాగ్రత్తపడి, ప్రసవ సమయంలో తల్లికి, పుట్టిన బిడ్డకు 72 గంటలలో 'నెవిరపిన్' అనే మందును ఉచితంగా ఇస్తారు. ఈ మందు తల్లి నుండి బిడ్డకు హెచ్.ఐ.వి. సోకే అవకాశాన్ని చాలావరకు తగ్గిస్తుంది.

## రక్త నిధులు

- ప్రభుత్వ గుర్తింపు పొందిన మొత్తం 181 'రక్త నిధులు' అన్ని వైద్య కళాశాల ఆసుపత్రులలో, జిల్లా ఆసుపత్రులలో, కొన్ని ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి.
- స్వచ్ఛంద రక్తదాన శిబిరాల ద్వారా, స్వచ్ఛంద రక్తదాతల ద్వారా రక్తాన్ని సేకరించి హెచ్.ఐ.వి.తో పాటు మిగతా పరీక్షలు కూడా నిర్వహించి స్వచ్ఛమైన రక్తాన్ని మాత్రమే నిల్వ ఉంచి, అవసరమైన వారికి అందజేయబడుతుంది.
- స్వచ్ఛంద రక్తదానాన్ని పెంపొందించుటకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి, ఎన్.ఎస్.ఎస్., పోలీసు బలగాలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు పూర్తి సహకారాన్ని అందిస్తున్నాయి.
- రక్తదానం చేయువారికి ప్రభుత్వం 25,000/-రూ॥లు ప్రమాద బీమా సౌకర్యం ఒక సంవత్సరం పాటు కల్పిస్తుంది. అంతేకాకుండా ప్రమాదం వలన చికిత్స పొందవలసి వస్తే, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రులలో 5,000/-రూ॥లు వరకు ఉచిత బీమా సౌకర్యం లభిస్తుంది.

❖ **45 కిలోలు అంతకు మించిన బరువు కలిగి 18-60 సం॥ల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులైన ఏ వ్యక్తులైనా, మూడు నెలల కొకసారి రక్తదానం చేయవచ్చు. ఎటువంటి హాని జరగదు.**

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఆదరణ, సంరక్షణ కేంద్రాలు

- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు కౌన్సిలింగ్ ద్వారా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించటం జరుగుతుంది.
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వచ్చే అవకాశవాద జబ్బులు, అంటే - క్షయ, న్యూమోనియా, వాంతులు, విరోచనాలు, చర్మవాధులు మొ॥నవి) ఉచితంగా చికిత్స చేయబడుతుంది.
- వారి మానసిక ఉల్లాసానికి తోడ్పడే కార్యక్రమాలు నిర్వహించి, వారి జీవిత కాలాన్ని పెంపొందించుకోవటానికి తోడ్పడటం జరుగుతుంది.
- రాష్ట్రంలో మొత్తం 15 'ఆదరణ మరియు సంరక్షణ కేంద్రాలు' స్వచ్ఛంద సంస్థల, ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందుతున్నాయి.

**హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడానికి అందరమూ కలిసికట్టుగా కృషి చేసి అంధ్రప్రదేశ్‌ను ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా చేద్దాం.**

# జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నోడల్ అధికారులు

| S.No. | Office Address | STD Code | Phone Numbers |
|---|---|---|---|
| 1. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి క్యాంపస్, బలగ, శ్రీకాకుళం. | 958942 | 279300 |
| 2. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>నటరాజ్ కాలనీ, ఇ.నెం. 22-11-1,<br>విజయనగరం. | 958922 | (O) 222707, (R) 230315<br>(Cell) 9849902279<br>(Cell) 9440192706 |
| 3. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>రీజినల్ కంటి ఆసుపత్రి ప్రక్కన,<br>బుల్లయ్య కళాశాల ఎదురుగా, విశాఖపట్నం. | 95891 | 2553114<br>(Cell) 9440415388<br>(Cell) 9849902295 |
| 4. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>ఫీవర్ ఆసుపత్రి క్యాంపస్,<br>నల్లకుంట, హైదరాబాద్ | 040 | (O)27608697<br>(R)23262469<br>(Cell) 9849902442 |
| 5. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>పైండ వెంకటరత్నం నివాసం,<br>డోర్ నెం: 27-సి-7-2, ఏలూరు<br>పశ్చిమగోదావరి జిల్లా. | 958812 | (O)252541<br>(R)231245<br>(Cell) 9849902316 |
| 6. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>ఊర్వశి థియేటర్ ఎదురుగా,<br>గాంధీనగర్, విజయవాడ, కృష్ణాజిల్లా | 95866 | (O)2572378<br>(R)2545353<br>(Cell) 9849902330 |
| 7. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>డోర్ నెం: 54-1-4(1), క్లాఫ్ పేట<br>5వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. | 958592 | (O)233192, (R)235071<br>(Cell) 9849902351<br>(Cell) 9848764952 |
| 8. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం,<br>బి.వి.నగర్, నెల్లూరు | 95861 | (O)2325802, (R)2344725<br>(Cell) 9440206777 |
| 9. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>7/500, ఎస్.జి.ఓ. కాలనీ, కడప | 958562 | (O)245252, (R)249690<br>(Cell) 9440534457 |
| 10. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>డోర్ నెం: 10-41, కృష్ణా నగర్, కర్నూలు | 958518 | (O)229240, (R)278725<br>(Cell) 9440291621 |
| 11. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>డోర్ నెం: 1/214, 3వ రోడ్, | 958554 | (O)221825, (R)233034<br>(Cell) 9849902399 |

| S.No. | Office Address | STD Code | Phone Numbers |
|---|---|---|---|
| 12. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>ఇంటి నెం: 2-106, యం.ఆర్. పల్లి, తిరుపతి<br>5వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. | 95877 | (O)2286539, (R)2240086<br>(Cell) 9849135548<br>(Cell) 9849902375 |
| 13. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>న్యూ రూరల్ పోలీస్ స్టేషన్, కాశ్మీరిగడ్డ, కరీంనగర్. | 95878 | (O)2240192<br>(Cell) 9849902494 |
| 14. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>కేరాఫ్ డా॥ ఉమాకాంత్, వెటర్నరీ<br>సూపర్‌వైజర్, కైలాసనగర్, ఆదిలాబాద్. | 958732 | (O)226964<br>(Cell) 9849902483 |
| 15. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>డి.ఐ.జి. కార్యాలయం ఎదురుగా,<br>సుబేదారి, హన్మకొండ, వరంగల్ జిల్లా. | 95870 | (O)2546419<br>(Cell) 9849851104 |
| 16. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>రాజేంద్రనగర్, అవంతి లాడ్జి దగ్గర, మహబూబ్‌నగర్. | 958542 | (O)242314<br>(Cell) 9440221855 |
| 17. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>మంజీర పైప్ లైన్ రోడ్, సంగారెడ్డి, మెదక్ జిల్లా | 958455 | (O)276241<br>(Cell) 9849902466 |
| 18. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>యం.ఆర్.ఓ. ఆఫీస్ దగ్గర, నల్గొండ<br>5వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా. | 958682 | (O)244719 |
| 19. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం,<br>యూనియన్ బ్యాంక్ ప్రక్కన,<br>పట్టాభిపురం మెయిన్ రోడ్, గుంటూరు | 95863 | (O)2323213, (R)2240707<br>(Cell) 9849902339 |
| 20. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>ఉస్మానియా జనరల్ ఆసుపత్రి వెనుక,<br>బేగంబజార్, హైదరాబాదు. | 040 | (O)24735160<br>27715021 |
| 21. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>జమ్మి బండ రోడ్, శ్రీనివాసరావు క్లినిక్, ఖమ్మం | 958742 | (O)223341<br>(Cell) 9849903778 |
| 22. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>డోర్ నెం: 64/3/7/3, ప్రతాప్ నగర్,<br>కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా. | 95884 | (O)2376384, (R)2378453<br>(Cell) 9849902303 |
| 23. | జిల్లా లెప్రసీ & ఎయిడ్స్ నియంత్రణ<br>నోడల్ అధికారి కార్యాలయం<br>ఇ.నెం. 6-2-200/80, సుభాష్‌నగర్, నిజామాబాదు. | 958462 | (O)230045, (R)237115<br>(Cell) 9849902471 |

# హెచ్.ఐ.వి. / ఎయిడ్స్ నివారణకు అందుబాటులో ఉన్న సేవలు

| Dist. | Name of the Hospital | Blood Bank | VCTC | STD Clinic | PPTCT |
|---|---|---|---|---|---|
| **1. ఆదిలాబాదు జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, ఆదిలాబాదు | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, భైంసా | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, మంచిర్యాల | | ✓ | ✓ | |
| **2. అనంతపూర్ జిల్లా** | ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపూర్ | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, కదిరి | | ✓ | ✓ | |
| | జిల్లా ప్రధాన ఆసుపత్రి, హిందూపూర్ | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, గుంతకల్ | | ✓ | ✓ | |
| **3. చిత్తూరు జిల్లా** | యస్.వి. వైద్య కళాశాల, తిరుపతి | ✓ | ✓ | ✓ | |
| | ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి | ✓ | | | ✓ |
| | జిల్లా ఆసుపత్రి, చిత్తూరు | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, కుప్పం | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, మదనపల్లి | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, శ్రీకాళహస్తి | | ✓ | ✓ | |
| **4. కడప జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, కడప | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, పులివెందుల | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, ప్రొద్దుటూరు | ✓ | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, రాజంపేట | | ✓ | | |
| **5. తూర్పుగోదావరి జిల్లా** | రంగరాయ వైద్య కళాశాల, జి.జి.హెచ్. క్యాంపస్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా | ✓ | ✓ | ✓ | ✓ |
| | జిల్లా ప్రధాన ఆసుపత్రి, రాజమండ్రి | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, అమలాపురం | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, రామచంద్రాపురం | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, తుని | | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పెద్దాపురం | | ✓ | | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, రాజోలు | | ✓ | | |
| **6. గుంటూరు జిల్లా** | గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు | ✓ | ✓ | ✓ | ✓ |
| | జిల్లా ప్రధాన ఆసుపత్రి, తెనాలి | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, బాపట్ల | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, నరసరావుపేట | | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, చిలకలూరిపేట | | ✓ | | |
| **7. హైదారాబాద్ జిల్లా** | గాంధీ వైద్య కళాశాల, ముషీరాబాద్ | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఉస్మానియా వైద్య కళాశాల, కోఠి | ✓ | ✓ | ✓ | |
| | ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, నారాయణగూడ | ✓ | ✓ | | |
| | నిలోఫర్ ప్రసూతి ఆసుపత్రి, రెడ్‌హిల్స్ | ✓ | | | ✓ |
| | ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, నయాపూల్ | ✓ | | | ✓ |

| Dist. | Name of the Hospital | Blood Bank | VCTC | STD Clinic | PPTCT |
|---|---|---|---|---|---|
| | ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, సుల్తాన్‌బజార్, కోఠి | ✓ | | | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, వనస్థలిపురం | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, నాంపల్లి | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, మలక్‌పేట | | ✓ | ✓ | |
| | జిల్లా ప్రధాన ఆసుపత్రి, కింగ్ కోఠి | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, గోల్కొండ | | ✓ | ✓ | |
| **8. కరీంనగర్ జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, కరీంనగర్ | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, జగిత్యాల | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, సిరిసిల్ల | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, రామగుండం | | ✓ | ✓ | |
| **9. ఖమ్మం జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, ఖమ్మం | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, కొత్తగూడెం | ✓ | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, భద్రాచలం | ✓ | ✓ | ✓ | |
| **10. పశ్చిమగోదావరిజిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, ఏలూరు | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, తణుకు | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, తాడేపల్లిగూడెం | | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాలకొల్లు | | ✓ | | |
| **11. కృష్ణా జిల్లా** | సిద్ధార్థ వైద్య కళాశాల, విజయవాడ | ✓ | ✓ | ✓ | ✓ |
| | జిల్లా ప్రధాన ఆసుపత్రి, మచిలీపట్నం | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, నూజివీడు | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, గుడివాడ | ✓ | ✓ | ✓ | |
| **12. కర్నూలు జిల్లా** | కర్నూలు వైద్య కళాశాల, కర్నూలు | ✓ | ✓ | ✓ | ✓ |
| | జిల్లా ప్రధాన ఆసుపత్రి, నంద్యాల | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, ఆదోని | | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, డోన్ | | ✓ | | |
| **13. మహబూబ్‌నగర్ జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, మహబూబ్‌నగర్ | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, గద్వాల | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, నారాయణపేట | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, నాగర్ కర్నూలు | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, వనపర్తి | | ✓ | ✓ | |
| **14. మెదక్ జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, సంగారెడ్డి | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, మెదక్ | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, సిద్ధిపేట | | ✓ | ✓ | |
| **15. నల్గొండ జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, నల్గొండ | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, సూర్యాపేట | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, నాగార్జునసాగర్ | | ✓ | | |
| | ఏరియా ఆసుపత్రి, మిర్యాలగూడ | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, భువనగిరి | | ✓ | ✓ | |
| | కమల నెహ్రూ ఆసుపత్రి, నాగార్జునసాగర్ | | | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నకిరేకల్ | | ✓ | | |

| Dist. | Name of the Hospital | Blood Bank | VCTC | STD Clinic | PPTCT |
|---|---|---|---|---|---|
| **16. నెల్లూరు జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, నెల్లూరు | ✓ | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, గూడూరు | ✓ | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, కావలి | | ✓ | ✓ | |
| | ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, నెల్లూరు | | | | ✓ |
| **17. నిజామాబాద్ జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, నిజామాబాద్ | ✓ | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, కామారెడ్డి | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, బాన్సువాడ | | ✓ | ✓ | |
| **18. ప్రకాశం జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, ఒంగోలు | ✓ | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, చీరాల | ✓ | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, మార్కాపురం | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, కందుకూరు | | ✓ | ✓ | |
| **19. రంగారెడ్డి జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, తాండూరు | | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, కొండాపూర్ | | ✓ | ✓ | |
| **20. శ్రీకాకుళం జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, శ్రీకాకుళం | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, టెక్కాలి | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, పాలకొండ | | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పలాస | | ✓ | ✓ | |
| | ఇండియన్‌నేవల్ హాస్పిటల్ సర్వీసెస్, కళ్యాణి | | ✓ | | |
| **21. విశాఖపట్నం జిల్లా** | ఆంధ్రా వైద్య కళాశాల, వైజాగ్ | | ✓ | | |
| | ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి, వైజాగ్ | ✓ | | | ✓ |
| | కింగ్ జార్జ్ ఆసుపత్రి, వైజాగ్ | ✓ | | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, నర్సీపట్నం | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, అనకాపల్లి | | ✓ | ✓ | ✓ |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అరకు | | ✓ | | |
| **22. విజయనగరం జిల్లా** | జిల్లా ప్రధాన ఆసుపత్రి, విజయనగరం | ✓ | ✓ | ✓ | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, పార్వతీపురం | | ✓ | ✓ | |
| | కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సాలూరు | | ✓ | | |
| **23. వరంగల్ జిల్లా** | కాకతీయ వైద్య కళాశాల, యం.జి.యం. ఆసుపత్రి, వరంగల్ | ✓ | ✓ | ✓ | |
| | ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హన్మకొండ | | | | ✓ |
| | సి.కె.యం. ప్రసూతి ఆసుపత్రి | | | | ✓ |
| | ఏరియా ఆసుపత్రి, మహబూబ్‌బాదు | | ✓ | ✓ | |
| | ఏరియా ఆసుపత్రి, జనగాం | | ✓ | ✓ | ✓ |

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు

**1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ, ఉత్తర్వు నెం : 228**

**తేది: 21-05-2002,** సాధారణ పరిపాలనా శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం, రాష్ట్రంలో నిర్వహించు అన్ని బహిరంగ సమావేశాలలో 5-10 నిమిషాల పాటు హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను గూర్చి మొదటి ప్రధానాంశంగా తప్పనిసరిగా చర్చించాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వును జారీ చేసినది.

**2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ, ఉత్తర్వు నెం : 174**

**తేది: 22-05-2002,** వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకారం, అన్ని ప్రభుత్వ శాఖలు హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై సమగ్ర శిక్షణను ఆయా శాఖల సిబ్బందికి నిర్వహించాలని మరియు ఆయా శాఖల వారీగా నిర్వహించే శిక్షణా కార్యక్రమ ప్రణాళికలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను కూడా చేర్చాలని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వును జారీ చేసింది. ❖

## హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణకు మనమేం చేయాలి

- వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను పూర్తిగా తెలుసుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని పెంపొందించుకోవాలి.
- హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై నున్న అనుమానాలను, అపోహలను, భయాందోళనలను దూరం చేసుకొని వాస్తవాలను గ్రహించాలి.
- కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇరుగుపొరుగు వారితో సమయనుకూలంగా జననేంద్రియ వ్యాధులు, లైంగిక వ్యాధులు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను గూర్చి చర్చించాలి.
- సమాజంలో నిర్వహించు ప్రతి సభలో, సమావేశంలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను గూర్చి చర్చించేలా ప్రోత్సహించాలి.
- హెచ్.ఐ.వి/ఎయిడ్స్ నివారణా పద్ధతులను క్రమ పద్ధతిలో ప్రతి ఒక్కరూ పాటించేలా చేసి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ లేని సమాజాన్ని స్థాపించటానికి కృషి చేయాలి.
- హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌ను నివారించడం కేవలం మన నడవడి మీద ఆధారపడి ఉంటుందన్న నిజాన్ని అందరికీ తెలియజేయాలి.
- ప్రభుత్వం, స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ అవగాహనా, నివారణా కార్యక్రమాలకు పూర్తి సహకారం, చేయూత నందించాలి.
- అనుమానం ఉన్నవారికి వ్యాధి నిర్ధారణ, చికిత్స వసతులు ఎక్కడ ఉన్నాయో తెలియపరచాలి.
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను చులకన భావంతో చూడక వారిని మనలో ఒకరిగానే ఆదరించి వారికి ప్రేమానురాగాలను అందించాలి.
- ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యుల ఆత్మహత్యలకు దోహదపడే పరిస్థితుల పరిణామాలకు స్పందించి, వాని నిర్మూలనకై తోడ్పడాలి.



# సామాజిక తనిఖీ ప్రక్రియతో నిశ్శబ్ద విప్లవం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత రెండేళ్ళ కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్.ఆర్.ఇ.జి.పి) అమలులో చేపట్టిన సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) ప్రక్రియ గణనీయమైన ఫలితాలనిచ్చింది. ప్రభుత్వం అమలుపరుస్తున్న సమాచార హక్కు ఇందుకు ప్రధాన ప్రాతిపదికగా నిలుస్తూ, అనతి కాలంలో నిశ్శబ్ధ విప్లవానికి పునాదిగా నిల్చింది.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

ప్రభుత్వమే నేరుగా ఈ 'తనిఖీ' ని నిర్వహించకున్నా, సవివర విషయ సహకారంతో 'సామాజిక తనిఖీ' ని చేపట్టేందుకు అండగా సహకరించింది. రాష్ట్రంలోని అన్ని పంచాయితీల్లో మొదటి విడత తనిఖీ పూర్తి కాగా, రెండవ విడత కొనసాగుతూ వుంది. ప్రభుత్వమే బాధ్యతాయుతంగా వ్యవహరించడంతో ఈ ప్రక్రియలో మహత్తర ప్రభావాన్ని కలిగించింది. ప్రభుత్వం పారదర్శకత్వంతో వ్యవహరించి, ఓ అద్భుత కల్పనగా కాక, ప్రజా విశ్వాసాన్నే సాధించుకుంది.

### ఉదాహరణగా

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి చెందిన కొల్లంపల్లి



గ్రామంలో ఈ సామాజిక తనిఖీని పరిశీలిద్దాం. నేటికీ ప్రక్రియ చరమాంకంలో వుంది. ఈ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన మొత్తం రికార్డులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్నుంచి సేకరించి, గ్రామ సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. రికార్డుల్లోని నమోదులను ఇంటింటి సమాచార సేకరణతో సరిచూడటం, సంబంధిత సాంకేతిక సిబ్బందితో చర్చించి ధృవీకరించడం జరిగింది. దుర్వినియోగం జరిగిందని రుజువైన పక్షంలో సంబంధిత సిబ్బంది నుంచి తిరిగి రాబట్టే విధంగా ధృవీకరణలను తీసుకోవడం గమనార్హం! ఈ మొత్తం ప్రక్రియను తదుపరి మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభలో గ్రామప్రజల ముందుంచడం మదావహం!

## 'ధృవీకరణ' విధివిధానం

2006-07 సంవత్సరం నుంచి ఉపాధి హామీ పథక అమలు ప్రక్రియపై సామాజిక తనిఖీని చేపట్టడం జరిగింది. ఈ కొల్లంపల్లి గ్రామంలో సుమారు కోటి రూపాయల విలువ మేరకు ఉపాధి హామీ పథకం అమలుపర్చడం జరిగింది. ఈ పథకంలో భాగంగా గ్రామ పరిధిలోని చెరువుల్లో పూడికలను తీయడం, కొత్తగా చెరువులను నిర్మించడం, సాగు కాల్వలను ఏర్పర్చడం, ఉద్యానవన సాగును చేపట్టడం, దళిత వర్గాలకు చెందిన చిన్నకారు-సన్నకారు రైతాంగానికి, ఇతర బడుగు రైతాంగానికీ చెందిన కమతాలను సాగుకనువుగా అభివృద్ధి పర్చడం, వ్యవసాయ బావులను నిర్మించడం వంటి పలు పనులను నిర్వహించారు. ఇక ఈ సామాజిక తనిఖీని చేపట్టేందుకై, పరిసర గ్రామాల్లోని వ్యవసాయ కార్మిక కుటుంబాలకు చెందిన చదువుకుంటున్న యువతను, ఓ ఆరుగుర్ని ఎంపిక చేశారు. ముందుగా ఈ తనిఖీ బృందానికి జిల్లా రిసోర్స్ పర్సన్స్ (డి.ఆర్.పీస్) ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహణపై శిక్షణను ఇవ్వడం జరిగింది. నేటి ఈ తనిఖీ బృందం ఆరుగురిలో నలుగురు యువతులు, ఇద్దరు యువకులు వున్నారు.

ఈ సామాజిక తనిఖీ నిర్వహణలో, ఆ గ్రామానికి చెందిన సర్పంచే నిధుల దుర్వినియోగంలో మండల పరిషత్ అభివృద్ధి అధికార్లతో కుమ్మక్కయిన వాస్తవం వెలుగు చూసినపుడు గ్రామ సర్పంచ్ ఉక్కిరిబిక్కిరవడం జరిగింది. దీంతో సర్పంచ్ అనుచరులు ఈ సామాజిక తనిఖీ ప్రక్రియను ప్రశ్నిస్తూ అవరోధం కల్పించాలనుకున్నా, ప్రభుత్వ అండదండలతో అంతా సజావుగా నిర్వహించగలగడం ఓ మైలురాయి.

సుమారు వంద మంది గ్రామప్రజల సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ఈ పథకంలో పనిచేసిన పేదలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. అధికార్ల రికార్డుల్లో తప్పుడు పేర్లు, తప్పుడు మొత్తాలు వెల్లడైన సందర్భాల్లో సమిష్టిగా నిలబడి అధికార్లను నిలదీయడం జరిగింది. నాటి సభలో జిల్లాపరిషత్ అధ్యక్షులతో పాటుగా, జిల్లా అధికారులూ పాల్గొనడం జరిగింది. ఈనాటి సామాజిక తనిఖీలో దుర్వినియోగమైన సుమారు 20 వేల రూపాయల మొత్తాన్ని



అప్పటికప్పుడు క్షేత్ర సిబ్బంది నుంచి రాబట్టడం జరిగింది. ఇంకా వెల్లడైన దుర్వినియోగ మొత్తాల తిరిగి చెల్లింపులకై గడువు తేదీలను నిర్ణయించి, గ్రామసభలో వెల్లడి చేయడమూ జరిగింది. గ్రామ సర్పంచ్ నిధుల దుర్వినియోగానికి పాల్పడినందుకు, విస్తృత చర్చ జరిపి, దుర్వినియోగ మొత్తాన్ని రాబట్టడమే కాకుండా, ఆయనపై 'క్రిమినల్ కేసు' పెట్టాలని జిల్లా పరిషత్ అధ్యక్షుల వారిపై ప్రజలు ఒత్తిడి తీసుకురావడం గమనార్హం! ఒక్క మాటలో చెప్పాలంటే, ఏ విధమైన రాజకీయ ఒత్తిళ్ళకు తావీయని ప్రజా తీర్పు యిది.

మల్లంపల్లి మండలంలో జరిగిన గ్రామసభలో అయితే, సుమారు 20 గ్రామ పంచాయితీలకు చెందిన 1500 మంది ప్రజానీకం స్వచ్ఛందంగా పాల్గొనడం విశేషం. ప్రతీ గ్రామ పంచాయితీకి చెందిన సామాజిక తనిఖీ నివేదికను, సభలో చదివి వినిపించడం జరిగింది. దీంతో ఉపాధి హామీ పథక అమలులో చోటు చేసుకు(న్న)ంటున్న అవకతవకల్నే కాకుండా, చిత్తశుద్ధితో అమలుచేసిన మెరుగైన సేవలనూ వెల్లడి చేసినట్టయింది. చర్చలు స్వచ్ఛందంగా, పారదర్శకంగా, సజీవంగా, ఉత్సాహంగా జరగడం గమనించదగ్గది.

మరో గ్రామంలో ఓ విపత్కర పరిస్థితి ఎదురైయింది. అదేంటంటే... ఈ గ్రామ ఉపాధి హామీ పథకం అమలులో తమకు సగం కనీస వేతనాన్నే చెల్లించారన్న ఆరోపణ వచ్చింది. ఇందుకు ఫీల్డ్ అసిస్టెంటు సైతం అంగీకరిస్తూ, మొత్తం పనిలో సగం మాత్రమే పూర్తయినందున, సగం వేతన మొత్తాన్నే చెల్లించినట్టు అంగీకరించడం జరిగింది. దీంతో పూర్తయిన పనిని, చెల్లించిన వేతన మొత్తాన్ని సరిచూడగా చెల్లింపులు సరిగ్గానే వున్నట్టు నిర్ధారణ జరిగింది. కానీ పథకంలో పాల్గొన్న కార్మికులు తాము రోజంతా పని చేసినందున తమకు మొత్తం దినసరి వేతనం చెల్లించాలని డిమాండు చేశారు. అప్పుడిక ప్రాజెక్టు డైరెక్టరు పనిలో పాల్గొన్న కార్మికుల మాస్టర్ రోల్స్‌ను పరిశీలించి మూడు రోజుల్లో నివేదికను అందివ్వాల్సిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం.పి.డి.ఓ)ని ఆదేశిస్తూ, తదుపరి సమావేశంలో నిర్ణయిస్తామనడంతో, గ్రామసభ ఆమోదించింది.

### సమస్యలు ఎదురైన వైనం

కొన్ని గ్రామాల్లో తాము చేసిన పనికి చెల్లింపులు జరగడంలేదన్న ఆరోపణలు ఎదురైనాయి. దీంతో ప్రాజెక్టు డైరెక్టరు వారు కార్మికుల జాబ్-కార్డ్ ప్రకారం వారి పాస్‌బుక్‌లో చెల్లింపులు జరిగిన వైనాన్ని





పరిశీలించాల్సిందిగా ఆదేశించాల్సించి వచ్చింది. అలా పరిశీలించగా, కార్మికులు చేసిన పనిని నమోదు చేసే జాబ్–కార్డ్ అసమగ్రంగా వున్నట్టు వెల్లడైంది. జాబ్ కార్డుల్లో లోపలి పేజీలు అరకొరగా వున్నట్టు తేలింది. దీంతో కొత్త జాబ్ కార్డులను జారీ చేస్తూ, జరిగిన లోపంలో బాధ్యుల్ని గుర్తించి నివేదికను పంపాల్సిందిగా ప్రాజెక్టు డైరెక్టరు మండలాభివృద్ధి అధికారిని ఆదేశించారు. క్షేత్ర సిబ్బంది ప్రమేయంతో అవకతవకలు చోటు చేసుకుని, దుర్వినియోగమైన సుమారు 50 వేల రూపాయలనూ వారి నుంచి వసూలు చేయడం జరిగింది.

గ్రామస్థాయి సామాజిక తనిఖీ బృందంలో ఎంపికై పాల్గొన్న యువత, ఈ సామాజిక అంశంలో పాలుపంచుకున్నందున పూర్తి స్థాయి స్ఫూర్తిని పొందినట్టు వెల్లడించారు. తామంతా వెనుకబడిన వర్గాలకు చెందిన, వ్యవసాయ కార్మిక కుటుంబాల నుంచి వచ్చిన వారమైనా, సామాజిక బాధ్యతా నిర్వహణతో పథకం లక్ష్యాలతో పూర్తి తృప్తిని వ్యక్తం చేశారు. తక్కువ వేతనాలు అందిన చోట సరైన వేతనాలను ఇప్పించడం లోనూ, దుర్వినియోగ నిధులను తిరిగి రాబట్టడం ద్వారా, ఉత్తేజకర ఉపయోగకర పథకాలను చర్చించడం ద్వారా సామాజిక లక్ష్యాన్ని, తద్వారా స్ఫూర్తిని పొందగలిగామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ సామాజిక తనిఖీ ప్రక్రియలో వీరు చూపిన నిపుణత, స్థైర్యాల ఆధారంగా వీరికి స్వయం ఉపాధి పథకాల్లో, లేదా సర్వశిక్ష అభియాన్ (ఎస్.ఎస్.ఎ) వంటి పథకాల్లో అవకాశం పొందే వీలుందని అధికారులు ప్రకటించారు.

తిమ్మాపూర్ మండలంలో ఈ జాతీయ ఉపాధి హామీ పథకంలో నమోదైన కార్మికుల చెల్లింపులకు స్మార్ట్ (ఎస్.ఎమ్.ఎ.ఆర్.టి) కార్డుల ప్రయోగాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ 'స్మార్ట్ కార్డు' లంటే ప్రస్తుతం బ్యాంకింగ్ సేవల్లో వినియోగిస్తున్న ఎటిఎమ్ కార్డుల వంటివన్న మాట. మండల కేంద్రంలో ఓ ఏజెంటు పనిచేసిన కార్మికుల వేతనాలను వారి, వారి పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. పోస్టాఫీసుల ద్వారా జరుగుతున్న ప్రస్తుత చెల్లింపులను ఈ తరహా బ్యాంకు చెల్లింపులకు తరలిస్తారు. కొల్లంపల్లి గ్రామంలో స్వయం సహాయక బృందానికి చెందిన అధ్యక్షురాలు ప్రయోగాత్మకంగా ఈ బాధ్యతను చేపట్టారు.

## ప్రోత్సాహకరమైన అంశం

గ్రామీణ ప్రజానీకపు జీవన సరళిలో వెలుగు రేఖలు విరజిమ్మేందుకు ఇప్పుడిప్పుడే ప్రయత్నాలు మొదలౌతున్నాయి. తప్పటడుగుల్లో ఉన్నా తప్పక ఓ దిశా నిర్దేశకత్వంతో రూపొందనుందీ ఈ పథకం! ఇందుకు రాజకీయ నాయకులంతా చాలా ఉత్సాహంగా తమ వంతు మద్దతును అందిస్తున్నారు. ప్రజా సమూహంలో తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకునే ఓ వెసులుబాటుగా దీన్ని భావిస్తున్నారు. మొదటి విడత పూర్తి చేసుకుని, రెండో విడత సామాజిక తనిఖీకి వచ్చేసరికి అవినీతి స్థాయి తగ్గి, పనుల్లో నాణ్యత మెరుగైంది. పర్యవేక్షణా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం మొదలైంది. సామాజిక తనిఖీ బృందాన్ని ఇతర కార్యక్రమాలకు ఆహ్వానించడం మొదలైంది. సామాజిక సదవగాహనకు బీజం పడింది అందరిలో.

సమాచార హక్కు ద్వారా పూర్తి స్థాయి సమాచారం పొందగలడంతోనే ఈ ప్రగతి సుసాధ్యమైందన్నది అక్షరసత్యం. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యా లక్ష్య నిర్దేశనం లేకున్నా ఇది సుసాధ్యం అయ్యేది కాదు. అందుకు ఇతర రాష్ట్రాలకూ మన ఈ 'సామాజిక – తనిఖీ' ఆదర్శప్రాయం కాగలదు.

**(మార్చి 1, 2009 నాటి 'ది హిందూ' దినపత్రిక సౌజన్యంతో... )**

**– శ్రీ లలిత్ మాథ్యూర్** వ్యాసానికి స్వేచ్ఛానువాదం



# పంచాయితీ రాజ్ సంస్థల్లో 'నూతన అకౌంటింగ్' విధానం

## ఖాతాల వర్గీకరణ -

(క్లాసిఫికేషన్ ఆఫ్ అకౌంట్స్)

(ఏప్రిల్ సంచిక తరువాయి భాగం...)

### లావాదేవీల వర్గీకరణకు ఆధారం

(బేసిస్ ఆఫ్ క్లాసిఫికేషన్ ఆఫ్ ట్రాన్సషన్స్ ఇన్ ఎకౌంట్స్)

లావాదేవీల ఖాతాల వర్గీకరణకు ఆధారం కార్యచరణే. ఏఏ పనులకు లేదా పథకాల నిర్వహణకు గానూ ఆయా మొత్తాలను వెచ్చించాల్సి వచ్చినదాని నివేదన (రిపోర్ట్) ఈ లావాదేవీల ఖాతాల వర్గీకరణకు ఆధారం. ఈ లావాదేవీలను పథకాలు, ఉప-పథకాలుగానూ లేదా లక్ష్య సాధనా వ్యయాల గానూ వర్గీకరించాల్సి వుంటుంది.

### ఈ ఖాతాల వర్గీకరణ ముఖ్య ఉద్దేశము

1. బడ్జెట్ అంచనాలు - ఖాతాల మధ్య సమపాళ్ళలో వర్గీకరణ,
2. పంచాయతీరాజ్ సంస్థలు చేసిన ఖర్చులకు కార్యక్రమాలు, విధులు, నిర్వహణ వ్యయాలుగా వర్గీకరణ.

కంప్యూటర్ ఆధారిత ఆర్థిక సమాచార నిర్వహణ కనువుగా సంస్థ చేపట్టే విధులు, కార్యక్రమాలు, పథకాలు, ఉపపథకాలు, లక్ష్యాలకు అవసరమయ్యే వ్యయాలకు, సాంకేతిక గణాంకాలను (న్యూమరికల్ కోడ్స్) సూచించడం జరిగింది.

### విధి నిర్వాహక వర్గీకరణ: (ఫంక్షనల్ క్లాసిఫికేషన్)

పంచాయతీరాజ్ ఆర్థిక వ్యవహారాలను మేజర్ హెడ్, మైనర్ హెడ్ల ఆధారంగా పంచాయతీరాజ్ సంస్థల విధులు, కార్యక్రమాలు, కార్యకలాపాలను వర్గీకరణ చేసి నమోదు చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలలో వ్యయాన్ని (7) అంచెలుగా నమోదు చేయబడుతుంది. కానీ పంచాయతీరాజ్ సంస్థలను వాటి విధులను దృష్టిలో ఉంచుకొని వ్యయ విభజన (4) అంచెలకు పరిమితం చేయబడింది.

| | | |
|---|---|---|
| విధి (ఫంక్షన్) | ... | ప్రధాన శీర్షిక (మేజర్ హెడ్) |
| ఉపవిధి (సబ్-ఫంక్షన్) | ... | ఉపప్రధాన శీర్షిక (సబ్-మేజర్ హెడ్) |
| కార్యక్రమం/పథకం/ క్రియాశీలతప్రోగ్రాం స్కీమ్ ఏక్టివిటీ | ... | అల్ప శీర్షిక (మైనర్ హెడ్) |
| వ్యయ లక్ష్యం (ఆబ్జెక్ట్ ఆఫ్ ఎక్స్పెండీచర్) | ... | లక్ష్య శీర్షిక (ఆబ్జెక్ట్ హెడ్) |



### క్రోడీకరణ నమూనా (క్రోడింగ్ పేట్రర్న్)

### ప్రధాన శీర్షిక (మేజర్ హెడ్)

ప్రధాన శీర్షికకు నాలుగంకెల కోడ్ను కేటాయించడమైంది. ఇందులో మొదటి అంకె రాబడి శీర్షిక లేదా వ్యయ శీర్షిక లేదా మూలధన వ్యయమా? లేదా రుణమా అన్న విషయాన్ని తెలియపరుస్తుంది.

మొదటి అంకె 0 గానీ 1 గానీ అయితే ఖాతా శీర్షిక ఆదాయాన్ని లేదా రాబడిని, జమను వ్యక్తం చేస్తుంది. మొదటి అంకె 2 గానీ 3 గానీ అయిన పక్షంలో వ్యయాన్ని సూచిస్తుంది. మొదటి అంకె 4 గానీ 5 గానీ అయితే మూలధన వ్యయాన్ని, 6 గానీ 7 గానీ అయితే రుణ శీర్షికగానూ వ్యక్తమవుతుంది.

ఆదాయ జమ మొదటి అంకెలో రెండు కూడినట్టయితే సంబంధిత 'ఆదాయ వ్యయాన్ని' మరో రెండు మూడో స్థానంలో చేర్చినట్టయితే 'మూలధన వ్యయాన్ని' సూచించగా, మరో రెండును చేరిస్తే, 'రుణ-శీర్షిక' ఖాతాను వ్యక్తం చేస్తుంది.

**ఉదాహరణకు:**

0401 – సేద్య నిర్వహణ ద్వారా జమగూడిన జమను సూచిస్తుంది.

2401 – సేద్య నిర్వహణకై అయిన వ్యయాన్ని సూచిస్తుంది.

4401 – సేద్య నిర్వహణకై అయిన మూలధన వ్యయాన్ని సూచిస్తుంది.

6401 – సేద్య నిర్వహణకై అయిన రుణాన్ని సూచిస్తుంది.


కొన్ని అరుదైన కేసుల్లో ఎక్కడైతే జమ /వ్యయం చెప్పుకోదగ్గవిగా లేనప్పుడు శీర్షికలు ఆ ఖాతాను మేజర్‌హెడ్ స్థానానికి కుదింపబడతాయి. అప్పుడు ప్రధాన శీర్షికల క్రింద ఉప-ప్రధాన శీర్షికలు నమోదవవు.

## ఉప ప్రధాన శీర్షిక (సబ్-మేజర్ హెడ్)

ఉపప్రధాన శీర్షికకు రెండంకెల కోడ్‌ను కేటాయిస్తారు. యిది 01లో ప్రతీ ప్రధాన శీర్షిక నందూ మెదలౌతుంది. ఉపప్రధాన శీర్షిక ఉనికిలో లేని పక్షంలో '00' కోడ్ కేటాయింపబడుతుంది. జనరల్ అను శబ్దావళికి '80' కోడ్‌ను కేటాయించారు. ఇక ముందెప్పుడైనా 'జనరల్' కు యిదే కోడ్ కొనసాగుతూ వుంటుంది.

## అల్ప శీర్షికలకు (మైనర్ హెడ్స్)

అల్పశీర్షికలకు (మైనర్ హెడ్స్) మూడంకెల కోడ్‌ను కేటాయించారు. మేజర్ హెడ్ / సబ్-మేజర్ హెడ్‌ల తరువాత 'మైనర్ హెడ్స్' వుండును '001' నుండి '100' వరకూ, మరికొన్ని కోడ్స్ '750' నుండి '900' వరకూ స్థిరమైన మైనర్ హెడ్స్‌గా కేటాయించారు. ఉదాహరణకు '001' కోడ్‌ను పాలనావ్యవస్థ అదేశాన్ని సూచిస్తుంది. అస్థిరమైన మైనర్ హెడ్స్ కోడ్స్ '101' నుంచి ఆదాయ వ్యయ సిరీస్ గానూ '201' మూలపెట్టుబడి మరియు రుణ విభగాల్లో – ఆదాయ వ్యయ విభాగం మాదిరిగానే





కొనసాగుతుంది. '900' నుంచి మెదలయ్యే కోడ్స్ ఎప్పుడూ ఆదాయ తరలింపు, వ్యయ తరలింపు శీర్షికలుగానే వుంటాయి. యితర వ్యయాలకు గాను '800' కోడ్‌ను గ్రాంట్లు/ఇతర పథకాల కేటాయింపులకు వినియోగిస్తారు. యితర వ్యయాల అల్ప శీర్షికల్లో '600' కోడ్‌ను సైతం వినియోగిస్తారు. ఇప్పటివరకూ స్థిరీకరించిన కోడ్స్ ప్రవేశానికి అవరోధం కలగకూడదనే ఈ విధమైన ఏర్పాటు చేయబడింది. ఈ కారణంగా ప్రధాన శీర్షిక (మేజర్ హెడ్)/ఉప ప్రధాన శీర్షిక (సబ్ మేజర్ హెడ్)లకు సంబంధించి సాధారణ శబ్దావళికి, అల్ప శీర్షికల్లో (మైనర్ హెడ్స్ లో) సాధ్యమైనంత వరకూ ఒకే మూడంకెల వినియోగంలోకి వచ్చేలా చేశారు.

ఏదేని ప్రత్యేక పథక ఆర్థిక సహకార గుర్తింపుకుగానూ ఈ రెండు/ మూడంకెల కోడ్‌ను ఆంగ్ల అక్షరాల తరువాత పేర్కొనేటట్లు చేశారు. 'A' (ఎ) కేంద్ర ప్రభుత్వ సహకారానికి గానూ 'B' (బి)ని రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లకు గానూ 'C' (సి)ని రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ సహకారానికి గానూ, 'D' (డి)ని రాష్ట్ర ప్రణాళికా నిధులు గాను, 'E' (ఇ)ని 11వ ఆర్థిక మండలి నిధులకు గానూ, 'F' (ఎఫ్)ను స్థానిక పార్లమెంటు సభ్యుని అభివృద్ధి నిధులు గానూ 'G' (జి)ని స్థానిక శాసన సభ్యుని అభివృద్ధి పథకాల నిధులు గానూ, 'H' (హెచ్)పంచాయతీ రాజ్ శాఖా పథకాల సహాయ నిధులు గానూ స్థిరీకరించడం జరిగింది. ఉదాహరణకు స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన వంటి కేంద్ర పథకానికి 01 స్థిరీకరణ కోడ్‌ను కేటాయిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహాయ నిధులతో నిర్వహించిన పక్షంలో AOI గానూ,అదే రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తే BOI గానూ పేర్కొనడం జరుగుతుంది. ఇక్కడ ఎ,బిలు ఆర్థిక సహాయ మూలాన్ని సూచిస్తూ వుంటే, 01 పథక స్థాయిని సూచిస్తుందన్న మాట.

లక్ష్య శీర్షికలను (ఆబ్జెక్ట్ హెడ్స్) రాష్ట్ర వ్యాప్తంగా స్థిరీకరించేందుకు స్థిరమైన కోడ్‌ను ఒక్కో శీర్షికకు కేటాయించడం జరిగింది. లక్ష్య శీర్షికల వ్యయాలు కరువు భత్యం, ఇంటి అద్దె అలెవెన్స్ వంటివి వేతనాలకు సంబంధించినవిగా ఈ అకౌంట్సు నుండి మినహాయించడం జరిగింది.

– తఖ్యుద్దీన్




# ఊపందుకుంటున్న గ్రామీణ మార్కెట్లు

మన దేశం భారతదేశం. మనదేశానికి పల్లెసీమలే పట్టుకొమ్మలు. పల్లె ప్రాంత ప్రజల మారుతున్న అభిరుచులు, జీవనవిధానం వల్ల గ్రామీణ ప్రాంతాలలో వినియోగ వస్తువులకు రానురాను డిమాండ్ పెరుగుతోంది. ఫాస్ట్‌గా అమ్ముడుపోయే వినియోగ ఉత్పత్తులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలు గ్రామీణ ప్రాంతాల్లో, చిన్న చిన్న పట్టణాలల్లో ఈ మధ్య కాలంలో బాగా పెరుగుతున్నాయని ఆసోసియేటెడ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (ఆసోచామ్) 'ది రైజ్ ఆప్ రూరల్ ఇండియా' పేరుతో నిర్వహించిన ఒక సర్వేలో తెలిపింది.

వివిధ రకాల ఉత్పత్తులను గ్రామీణులకు అందుబాటులో ఉండే విధంగా అనుకూలమైన ధర, సైజుల్లో ఉంటే వినియోగ వస్తువులకు డిమాండ్ పెరుగుతుందని తమ సర్వేలో తెలిసినట్లు 'ఆసోచామ్' తెలిపింది. బ్రిటానియా, డిసిఎమ్, ఐటిసి వంటి ఎఫ్ఎంసిజి సంస్థలు ఇటీవలి కాలంలో గ్రామప్రాంతాల్లో అమ్మకాలను బాగా పెంచుకుని, ఆదాయాన్ని బాగా పెంచుకోగలిగాయని ఆసోచామ్ తెలిపింది. దేశం అంతా కలిపి ఎఫ్ఎంసిజి మార్కెట్ 2,00,000 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఒక అంచనా.

గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న డిమాండ్, మంచి వృద్ధి రేటులోనున్న వ్యవసాయ రంగం, పెరుగుతున్న ఆదాయం వల్ల గ్రామీణ మార్కెట్‌లలోకి విస్తృతంగా ఎఫ్ఎంసిజి ఉత్పత్తులును ప్రవేశపెట్టడం వల్ల గ్రామపాంతాల్లో డిమాండ్ పెరుగుతోంది.





దేశవ్యాప్తంగా ఎఫ్ఎంసిజి రంగం వృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో 40% వుంటే పట్టణ ప్రాంతాల్లో 25% వుందని 'ఆసోచామ్' తెలిపింది.

సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో ట్రాక్టర్లను వ్యవసాయ రంగంలో, ద్విచక్రవాహనాలను ప్రయాణించటానికి, చిన్న చిన్న వ్యాపారస్తులు వారి వ్యాపార అవసరాలకు వినియోగిస్తుంటారు. అందువల్ల గ్రామ ప్రాంతాల్లో ట్రాక్టర్లకు, ద్విచక్రవాహనాలకు డిమాండ్ వున్నప్పటికీ, 25% మాత్రమే వెళ్ళగలిగాయి. పెట్టుబడి ఎక్కువగా పెట్టాల్సి ఉండటం వల్ల, రోడ్డుసరిగా లేకపోవడం వల్ల, ఫైనాన్స్ సౌకర్యం తక్కువగా ఉండటం వల్ల, సర్వీస్ నెట్‌వర్క్ లేకపోవడం వల్ల ఆటో రంగం గ్రామీణ మార్కెట్లో వృద్ధి కనబరచటంలేదు. కాగా ఆ పరిస్థితులు ఇప్పుడు కొంచెం మారుతున్నాయని 'ఆసోచామ్' తన నివేదికలో తెలిపింది.

వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడి పెరగడంతో పాటు, ప్రభుత్వ సబ్సిడీల వల్ల పొందుతున్న లాభాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి కొన్ని వర్గాలకు పెరుగుతున్నదని 'ఆసోచామ్' తన సర్వేలో తేలినట్లు తెలిపింది.

ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ప్రజల కారు నానో మార్కెట్లోకి వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత చౌక కారుగా రికార్డు నెలకొల్పింది టాటా వారి నానో కారు. లక్ష రూపాయలకే కారు మార్కెట్‌లో లభిస్తుండటంతో ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుంది. భద్రత, సౌఖ్యం విషయంలో రవాణా సాధనంగా ఆటోల కన్నా నానో కారు మెరుగ్గా వుంటుంది. గ్రామీణ మార్కెట్‌లో విస్తృతంగా చొచ్చుకుపోవాలని టాటా మోటార్స్ వ్యాపార వ్యూహంగా వుంది. గ్రామ గ్రామానికి విస్తరించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో నానో కార్ల కొనుగోలుకు ఫైనాన్స్ చేసే ఒప్పందాన్ని కుదుర్చుకుంది.



నానో కార్లకు రుణాలను ఇవ్వడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బ్యాంకులతోపాటు, బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంక్ వంటి బ్యాంకులు టాటా మోటార్స్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. మార్కెట్లోకి వచ్చిన 'నానో' రోడ్లపై తన పనితీరు మెప్పిస్తే గ్రామీణ ప్రాంత మార్కెట్లో నెంబరువన్‌గా వుంటుంది.

ఇప్పటికే మారుతి సుజుకి గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ చేస్తూ తన అమ్మకాల్లో 10% గ్రామ ప్రాంతాల నుండి పొందుతుంది. ఘర్ ఘర్ మే మారుతి అన్న నినాదంతో గ్రామీణ ప్రాంతాలలో తన అమ్మకాలను పెంచుకోవటానికి ప్రయత్నిస్తోంది.

కార్ల విక్రయాల్లో దేశం మొత్తం మీద రెండవ స్థానంలో వున్న హ్యుండయ్ కంపెనీ కూడ గ్రామ ప్రాంతాల్లో మార్కెటింగ్‌పై దృష్టి సారిస్తోంది. తన సాంత్రో కార్ల అమ్మకాలను గ్రామీణ, చిన్న పట్టణ ప్రాంతాల్లో పెంచేందుకు పలు స్కీమ్‌లను ఈ కంపెనీ ప్రవేశపెట్టింది. మన దేశంలో వున్న 22 కోట్ల గ్రామీణ కుటుంబాలలో సగం మందికి కార్ల కొనుగోలు చేసే ఆర్థిక శక్తి ఉందని హ్యుండయ్ మోటార్స్ వారి భావన.

పాసింజర్ కార్ల ఉత్పత్తిలో వున్న మహీంద్రా అండ్ మహీంద్రా ద్విచక్ర వాహన రంగంలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. గ్రామీణ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని వ్యాపార వ్యూహాలను రూపొందిస్తోంది.

ద్విచక్ర వాహన రంగంలో మొదటి స్థానంలో వున్న హీరో హోండా కూడా గ్రామీణ మార్కెట్‌పై పెద్ద ఎత్తున దృష్టి సారిస్తోంది. దేశంలోని లక్ష గ్రామాలలోకి చొచ్చుకుపోయేందుకు గాను వినూత్న కార్యక్రమాలను చేపట్టింది.

**– టి. నర్మద**

Printed & published by Phanikumar, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Printers, 11-4-668, Redhills, Hyderabad, Rangareddi, A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : Phani Kumar**


సామాజిక తనిఖీతో నిశ్శబ్ద విప్లవం
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం


పెరుగుతున్న ఉపాధితో
విస్తరిస్తున్న గ్రామీణ మార్కెట్లు